నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
శనివారం 15 జూలై 2023
1

వాజేడు మండల నూతన తహసీల్దార్‌గా బీఆర్ చంద్రవర్మ



నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండల నూతన తహసీల్దార్‌గా బీఆర్ చంద్రవర్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నిన్నటి వరకు తహసీల్దార్ సర్వర్ పాషా బదిలీపై కన్నాయిగూడెం మండలం వెళ్లారు. ఏటూరునాగారం మండల డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన బీఆర్ చంద్రవర్మ వాజేడుకు బదిలీ పై వచ్చారు. నూతన తహసీల్దార్ చంద్రవర్మను కార్యాలయ సిబ్బంది, వీఆర్ఎలు శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ చేసిన సర్పంచ్ ఊకే మోహన్‌రావు



నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని బంధాల గ్రామపంచాయతీ పరిధి బంధాల 165, బొల్లెపల్లి138, నర్సాపూర్(పిఎల్) అల్లిగూడెం, పోచపూర్ 65 గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉపసర్పంచ్ యాప మోహన్‌రావు ఆధ్వర్యంలో పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఆదివాసి గిరిజన రైతులకు భూమి హక్కు కల్పిస్తూ ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భూములపై హక్కుల కోసం గిరిజనులు చేస్తున్న పోరాటాన్ని సీఎం కేసీఆర్ ప్రభుత్వం గుర్తించి ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆదివాసి బిడ్డలకు ప్రభుత్వం ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు అందించిందని అన్నారు. దశాబ్దాలుగా తెలంగాణలో పోడు భూముల హక్కుల పోరు సమస్య కేసీఆర్‌తో పరిష్కారమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహన్ రావు, కార్యదర్శి అజ్మీర రమేష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'స్టేషన్' బీఆర్ఎస్‌లో అయోమయం

ఆశావహుల ఆరాటం..

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్(ఎస్సీ) ని యోజకవర్గం బీఆర్ఎస్‌లో అయోమయం నెలకొంది. ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మధ్య పార్టీ టికెట్ వ్యవహారం పోటాపోటీగా మా రింది. నాదంటే నాదే పార్టీ టికెట్ అంటూ ఇరువురు నేతల తోపాటు వారి అనుచరులు సైతం ధీమా వ్యక్తం చేస్తుండడం గమనార్హం. ఈ ఇద్దరూ నేతల్లో ఎవరికి పార్టీ టికెట్ ఇచ్చినా మరొకరు సహకరించకపోవచ్చన్న సందేహాలున్నాయి. ఈ క్రమంలో మధ్యేమార్గంగా ప్రత్యామ్నాయ నేత కోసం పార్టీ నాయకత్వం అన్వేషిస్తుందా ? లేక వీరిద్దరి లోనే ఒకరికి పార్టీ టికెట్ ఇస్తుందా ? అన్న విషయంలో పార్టీ శ్రేణుల్లో చర్చ సాగుతుండగా రాష్ట్ర నాయకత్వం ఈ విషయమై దృష్టి సారించినా ఎటూ తేల్చుకోలేని పరిస్థితి ఉన్నట్టు తెలిసింది. అయితే మధ్యేమార్గంగా మూడో నేతగా అవకాశం కల్పించే అవకాశాలు లేకపోలేదని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి





(ఫైల్)

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్‌లో సీనియర్ నేతలు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యల మధ్య పోటీ వ్యక్తిగత విమర్శలు చేసుకునే వరకు వచ్చింది. ఎమ్మెల్యే రాజయ్య 'కడియం'పై చేసిన ఆరో పణలపై 'కడియం' పార్టీ నాయకత్వానికి ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ 'తాటికొండ'ను పిలిపించుకొని మందలించడం చర్చనీ యాంశంగా మారింది. వచ్చే శాసనసభ ఎన్నికల్లో పార్టీ టికెట్ నాదంటే, నాదని ఇరువురు నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వీరి రాజకీయ లబ్ధిలో సగటు కార్యకర్తలు అయోమయానికి గురయ్యారు. పార్టీ రెండు గ్రూపులుగా విడిపోవడం ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయి.

ప్రత్యామ్నాయంపై నజర్..

ఇద్దరు నేతలు వ్యక్తిగత విమర్శలకు దిగుతుండడం వల్ల నియోజకవర్గంలో పార్టీకి నష్టం జరిగే ప్రమాదముందని, ఇది మున్ముందు కొనసాగితే ఎన్నికల్లో నష్టం తప్పదని పార్టీ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ప్రత్యామ్నాయంగా మరో నేతను బరిలోకి దించితే పరిస్థితి ఎంటనే దిశగా పార్టీ వర్గాలు దృష్టి సారించినట్లు సమాచారం. డాక్టర్ పగడిపాటి సుగుణాకర్‌రాజు 'స్టేషన్' బీఆర్ఎస్ టికెట్ ఆశిస్తున్నారు. తెలంగాణ ఉద్యమం నాటి నుండి డాక్టర్స్ జేఏసీలో ఆయన చురుకైన పాత్ర పోషిం చారు. వివాదరహితుడిగా పార్టీలో కొనసాగుతున్నారు. 'పగిడిపాటి' సతీమణి జనగామ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్‌గా వ్యవహరిస్తున్నారు. ఉద్యమం నాటి నుండి పార్టీలో విధేయతతో కొనసాగడం, వచ్చే ఎన్నికల్లో ఒక ఉద్యమకారుడికి పార్టీ టికెట్ ఇవ్వడం కూడా పార్టీకి కలిసొస్తుందన్న విశ్లేషణ సైతం ఉంది. ఏదేమైనా ఈ విషయంలో రాష్ట్ర పార్టీ నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. 'పగిడిపాటి' మాత్రం తనదైన శైలిలో పార్టీ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.



యువత అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

యువత తల్చుకుంటే ఏదైనా సాధించవచ్చునని, అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. శుక్రవారం నెహ్రూ యువ కేంద్రం వరంగల్ ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడా కార్యాలయం సంయుక్తంగా సోషల్ వెల్ఫేర్ జాకారం స్కూల్‌లో జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ యస్ క్రిష్ణ ఆదిత్య హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. యువత ఇలాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని, గెలుపోటములను సహజంగా తీసుకోవాలని అన్నారు. విద్యకే పరిమితం కాకుండా ఆరోగ్యం కోసం క్రీడలు లాంటి అంశాలలో పాల్గొనాలని అన్నారు. యువత అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకొని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ఎస్ శ్రీధర్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశమని అన్నారు. అత్యధిక యువత కలిగిన దేశమని, యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యపడుతుందని అన్నారు. నేటి యువత లక్ష్యాన్ని ఏర్పరచుకొని భవిష్యత్‌లో ఉన్నతంగా ఎదగాలని అన్నారు. నెహ్రూ యువ కేంద్ర ములుగు జిల్లా యువజన అధికారి జిల్లా స్థాయి ఉత్సవ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి పివిఆర్ చారి కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అదికరి చింతల అన్వేష్,జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ కే. వసుధ, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ వై యాదగిరి, ఎస్ వై కే వాలంటీర్‌లు, తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన పోడు సాగుదారులందరికి హక్కు పత్రాలు ఇవ్వాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలం రాయిని గూడెం గ్రామంలో అటవీ హక్కుల చట్టం 2005 ప్రకారం 32 మంది గిరిజనులు అమ్మ చెరువు దగ్గర సాగు చేస్తుంటే వీరందరిపై 2013లో ఫారెస్ట్ అధికారులు కేసు నమోదు చేసినరని అందరూ కాస్తులో ఉన్నారని హక్కుపత్రాలు మాత్రం 12 మందికి రాలేదని, అందరికి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి కోరారు. శుక్రవారం ములుగు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. గ్రామంలో 32మంది గిరిజన రైతుల భూములు సర్వే చేస్తే 20 మందికి హక్కు పత్రాలు వచ్చాయని, ఈ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. తిరిగి సర్వే చేసి అర్హులందరికి హక్కుపత్రాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే ప్రభుత్వం 33 వేల మంది దరఖాస్తు పెట్టుకుంటే 18 465 మందికి హక్కు పత్రాలు ఇచ్చారని, మిగతా 20 వేల మందికి ఇవ్వలేదని అన్నారు. గిరిజనేత రైతులకు, వలస ఆదివాసీలకు హక్కుపత్రాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. సర్వే చేసి అర్హులైన వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి నటరాజ్, సమ్మయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ధరలు తగ్గించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నిత్యవసర సరుకులతో పాటు కూరగాయల ధరలు తగ్గించడంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ మండిపడ్డారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో టమాట విత్ సెల్ఫీ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పెరిగిన టమాటా ధర వల్ల సామాన్య పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ మార్గదర్శకాలు చేసి తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాప్‌లో టమాట కిలో 60 రూపాయలకు అందిస్తుందని అన్నారు. ఆ విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం టమాట ధరలు తగ్గించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ హకీమ్, జిల్లా సహాయ కార్యదర్శి భూక్య నవీన్, జిల్లా బాలికల కో కన్వీనర్ గడ్డం కవిత, జిల్లా కమిటీ సభ్యురాలు ప్రత్యూష, జ్ఞానేశ్వరి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 9,10వ తేదీల్లో కలెక్టరేట్ల ఎదుట మహాపడావ్

కార్మిక సంఘాల జిల్లా సదస్సు తీర్మానం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి





కేంద్ర బీజేపీ ప్రభుత్వం బరితెగించి ప్రజా కార్మిక వ్యతిరేక పరిపాలన సాగిస్తున్నదని, జాతీయ సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తున్నదని, దీనికి వ్యతిరేకంగా ఆగస్టు 9, 10 తేదీల్లో జిల్లా కలెక్టరేట్ల ముందు మహాపడావ్ (మహాధర్నా) చేయాలని కార్మిక సంఘాల జిల్లా సదస్సు తీర్మానించింది. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ సెమినార్ హాల్‌లో సీఐటీయూ, ఏఐటీయూసీ, బీఆర్టీయూ, హెచ్ఎంఎస్, ఐఎన్టీయూసీ, ఐఎఫ్టీయూ సంఘాల జిల్లా సదస్సు టి ఉప్పలయ్య, తోట బిక్షపతి, నాయిని రవి అధ్యక్షతన జరిగింది. ముఖ్య వక్తలుగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు హాజరై మాట్లాడారు. వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100శాతం వాటాలు తెగ నమ్ముతున్నదని అన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ధారాదత్తం చేస్తుందని విమర్శించారు జాతీయ రహదారులు, రైళ్లు విద్యుత్ స్టేషన్లు ట్రాన్స్మిషన్ చమురు, సహజవాయువు పైపులైన్లు బొగ్గు గనులు, టెలికాం, విమానాశ్రయాలు ఓడరేవులు సహా ప్రజా ఆస్తులన్నిటిని కార్పొరేట్లకు అమ్మేస్తుందని మండిపడ్డారు. రాబోయే కాలంలో ప్రజలు ఈ సౌకర్యాల కోసం వేలాది రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తూ పార్లమెంటులో చట్టం చేసిందని, కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానానికి మంగళం పాడిందని, సమ్మె హక్కును కాలరాస్తున్నదని, వృత్తి సంబంధిత రక్షణ ఆరోగ్యం, పిఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలి వేస్తున్నదని ఆరోపించారు. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తున్నదని, కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెరిగి దోపిడీకి హద్దు లేకుండా పోతుందని వాపోయారు. సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఈ లేబర్ కోడులతో అనాథలుగా మారనున్నారని తెలిపారు నాలుగు కార్మిక కోడులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ ద్వారా నిత్యవసర వస్తువులను తక్కువ ధరలకు పంపిణీ చేయాలని కోరారు. అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం లాంటి స్కీం వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీమ్ ప్రవేశపెట్టాలని కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జూలై 21 నుండి ఆగస్టు 8వ తేదీ వరకు గ్రామ, మండల, కార్పొరేషన్, డివిజన్స్ జిల్లా స్థాయిలో కరపత్రాలు, మెక్ ప్రచారాలు ద్వారా ప్రభుత్వ విధానాల్ని ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం చేసే కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో కార్మిక సంఘాల నాయకులు కేశోజు ప్రణయ్, జక్కు రాజుగౌడ్, మెట్టు రవి, మద్దెల ఎల్లేష్, బిక్షపతి, మర్రి శ్రీనివాస్, రాజేష్, కన్నా శంకర్ ఇంజాల మల్లేశం, ఎన్ రజిత, పుల్ల అశోక్, వేల్పుల సారంగపాణి, రామచందర్, దేశిని రవితోపాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

దుప్పిని కాపాడిన ఫారెస్ట్ అధికారులు

ప్రధమ చికిత్స అందించి అడవిలో వదిలివేత

ప్రశంసించిన ఉన్నతాధికారులు

నవతెలంగాణ- తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి అడవుల్లో అడవి జంతువు దుప్పి పై ఊర కుక్కలు దాడిచేశాయి. మండల కేంద్రంలోని మేడారం వెళ్లే దారిలో సారలమ్మ గుడి సమీపంలో ఊర కుక్కలు అడవిలోని దుప్పిను తరుముకుంటూ వేటాడాయి. సారలమ్మ గుడి సమీపంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అడవిశాఖ అధికారులు కుక్కలు తరుముతున్న దుప్పిని చూసి కుక్కల దాడి నుండి కాపాడారు. ఘటన స్థలానికి చేరుకున్న రేంజ్ ఆఫీసర్ షౌకత్ హుస్సేన్, డిఆర్‌ఓలు కృష్ణవేణి, జ్ఞానేశ్వర్, ఎఫ్ ఎస్ ఓ లు వాయి కుమార్, లింగ, బీటా ఆఫీసర్లు సుభాష్ రాజేష్ రమ్య డ్రైవర్ రాజేందర్ ల సహకారం తో, గాయాలైన దుప్పినీ ప్రధమ చికిత్స వైద్యం చేయించారు. దుప్పి ఆరోగ్యంగా ఉండడంతో అడవిలో వదిలేశారు. దుప్పిని కాపాడి అడవిలో వదిలిన ఫారెస్ట్ ఎఫ్ఆర్ఓ చౌకత్ అలీ, ఫారెస్ట్ సిబ్బందిని ఉన్నతాధికారులు, గ్రామస్తులు అభినందించారు. దుప్పి గాయమైన విషయంలో కామారం,తాడ్వాయి యువకులు కూడా సహకరించారు.

గత ప్రెస్ క్లబ్ కమిటీకి మరో 10 రోజుల గడువు

1వ తేదీలోగా లెక్కలు అప్పగించకుంటే ప్రభుత్వ దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ, వివిధ యూనియన్ల నేతలు

నవతెలంగాణ -హన్మకొండ



గత ప్రెస్ క్లబ్ కమిటీ ఖర్చు చేసిన లెక్కలను నూతన కమిటీకి అప్పగించడానికి మరో పది రోజులు గడువు ఇచ్చినట్లు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ వివిధ యూనియన్ల నేతలు తెలిపారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన శుక్రవారం అత్యవసర సమావేశం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు వారి హయంలో నిర్వహించిన లావాదేవీల లెక్కలను సమర్పించేందుకు టియుడబ్ల్యూజే (హెచ్)-143 రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్ చొరవ తీసుకున్నారు. సమావేశానికి వచ్చిన పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ శ్రీధర్‌రెడ్డి, పెరుమాళ్ల వెంకటేశ్వర్లు సరైన ఆధారాలను కమిటీకి సమర్పించలేదు. పైగా పొంతనలేని సమాధానాలు చెప్పా, సమావేశానికి హాజరైన వారిని తప్పుదోవ పట్టించేలా వ్యవహరించిన తుమ్మ శ్రీధర్ రెడ్డిని సమావేశంలో పాల్గొన్న వివిధ యూనియన్ల బాధ్యులు తప్పు పట్టారు. నూతన కార్యవర్గానికి ఆదర్శంగా ఉండాల్సిన వారు ఇలా వ్యవహరించటం సరైన పద్ధతి కాదని వారిని మందలించారు. 10 రోజులలో గత కార్యవర్గం ఖర్చుచేసిన మొత్తాలకు సంబంధించిన లెక్కలకు సంబంధించిన ఆడిట్ రిపోర్టును సమర్పించాలని వారికి గడువిచ్చింది. 591మంది జర్నలిస్టులకు సంబంధించిన నిధుల విషయంలో ఉదాసీనతను క్షమించబోమని హెచ్చరించారు. గత కార్యవర్గం హయాంలో జరిగిన బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించిన, కిరాయి అగ్రిమెంట్లన్నింటిని పునర్ పరిశీలించాలని, ఆదాయ-వ్యయాలకు సంబంధిత వివరాలను ఖర్చుల రశీదులు, బిల్లులు, ఆధారాలతో లెక్కలు అప్పగించాలని, లేదంటే ఆగస్టు 1 వ తేదీన పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాళ్ల వెంకటేశ్వర్లుపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేసి లెక్కలు తేల్చాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, టీయూడబ్ల్యూజే(హెచ్) 143 హన్మకొండ జిల్లా అధ్యక్షులు మసకపురి సుధాకర్, ప్రధాన కార్యదర్శి నాయకపు సుభాష్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, సహాయకార్యదర్శులు, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.



కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం

నవతెలంగాణ-కోల్ బెల్ట్

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం(సీఐటీయూ) ఆధ్వర్యంలో శుక్రవారం జయశంకర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ దివాకర్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య మాట్లాడుతూ సింగరేణిలో సుమారు 25 వేలమంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, సంస్థ ఆర్జిస్తున్న లాభాలలో, అభివద్ధిలో పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికుల శ్రమ ఉన్నదని వ్యాఖ్యానించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు లేకుండా ఒక్కరోజు కూడా ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచడంలో, కోల్ ఇండియా ఒప్పందాలు, కార్మిక చట్టాలు, చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. కోల్ ఇండియాలో ఒక్కో కాంట్రాక్టు కార్మికునికి 1042 రూపాయలు చెల్లిస్తుంటే, సింగరేణి 494 రూపాయలు చెల్లిస్తున్నారని, తద్వారా ఒక్కో కార్మికుడు నెలకి 14,248 రూపాయలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోల్ ఇండియా ప్రమాదంలో మరణించిన ఒక్కో కాంట్రాక్ట్ కార్మికుడికి 15 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లిస్తుంటే సింగరేణిలో ఒక్క రూపాయి కూడా చెల్లించడం లేదని అన్నారు. చట్టబద్ధ సౌకర్యాలైన క్యాంటీన్ సౌకర్యం, సెలవులు తదితరాలు, రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఇచ్చిన జీవో నెంబర్ 60 ని సైతం సింగరేణి యాజమాన్యం అమలు చేయడం లేదని అనానరు. మే 1 న ముఖ్యమంత్రి పారిశుధ్య కార్మికులకు ప్రకటించిన వెయ్యి రూపాయలు కూడా సింగరేణిలో చెల్లించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ డిమాండ్లన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి, రమేష్, శ్రీనివాస్, బెనర్జీ, శ్రీకాంత్, బిక్షపతి, సంపత్, సదానందం, శారద, దీనా, రజిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో పేద విద్యార్థుల దుస్తులపై కమీషన్లు ఏంటీ ?

తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్



ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థుల దుస్తులపై కూడా కమిషన్లు తీసుకోవడం ఏంటనీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం ప్రశ్నించారు.శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాకన్న అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ధర్మభిక్షం పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోవిద్యా శాఖలో జరుగుతున్న అవినీతి అధికారులపై చర్యలు తీసుకొని, దళారీ వ్యవస్థను రూపుమాపాలని, అవినీతి ఆరోపణలు వస్తున్న విచారణ జరపకుండా జిల్లా అధికారులు మౌనంగా ఉండటంలో అనుమానాలు ఉన్నాయని అన్నారు. దుస్తుల విషయంలో సమగ్ర విచారణ జరిపి కమీషన్ల కోసం ఆలస్యం చేస్తున్నారని తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని కొడకండ్ల, బచ్చన్నపేట, రఘునాథ పల్లి, నర్మేట ఈ నాలుగు మండలాల్లో 12,637 మంది విద్యార్థులకు రావాల్సిన ఏకరూప దుస్తులు కమిషన్ల కోసం అధికారులు ఆలస్యం చేయడం సరైంది కాదని అన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోకపోవడం బాధకర మన్నారు. అధికారులకు కమిషన్లపై ఉన్న శ్రద్ధ, విద్యార్థుల అభివద్దిపై, వారి భవిష్యత్ పై చూపడం లేదని వాపోయారు. జిల్లా కార్యాలయాల్లో ఏ సమస్య పై ఫిర్యాదు చేసినా, అటు విచారణ జరపకుండా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తూ ప్రజలు, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. స్వరాష్ట్ర ఏర్పాటు అనంతరం దోపిడీ వ్యవస్థ ఎక్కువగా పెరిగిందని, ప్రజలు గమనిస్తున్నారనిఅన్నారు. ఇప్పటికే ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినపట్టనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ఆధారాలతో పోరాటం చేయడానికి విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వికాస్ జాదవ్, మహేష్ సంతోష్, రవితేజ, మనోహర్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న భూదాన్ భూములను రక్షించాలి

లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో కబ్జాకు గురవుతున్న భూదాన్ ప్రభుత్వ భూములను పరిరక్షించాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడా రమేష్ నాయక్ కోరారు. శుక్రవారం మహబూబాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మహబూబాబాద్‌లో ప్రభుత్వ భూములతోపాటు గిరిజన భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని ఆ భూములను రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మల్యాల రెవెన్యూ శివారులో గల తండా గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 395లో సుమారు 50 ఎకరాల భూములను కొంతమంది కబ్జా చేసుకుని తప్పుడు ధ్రువ పత్రాలు సృష్టించి అధికారులను ప్రలోభపరిచి సర్వే నెంబర్ తో పాటు సంబంధిత కేటగిరి విభాగంలో ధరణి లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఎస్టీ కులంగా తప్పుడు ధవపత్రాలు సృష్టించారని అన్నారు. ఆ భూములను కబ్జా చేసి వెంచర్లు ఏర్పాటు చేసి ప్లాట్లుగా చేసి దర్జాగా అమ్ముకుంటున్నాడని అన్నారు. మహబూబాబాద్ రెవెన్యూ అధికారులు భూ కబ్జాదారులకు అండగా ఉంటున్నారని అన్నారు. గిరిజన భూములను సైతం కబ్జాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ స్పందించి మహబూబాబాద్‌లో ఉన్న భూములపై సమగ్ర విచారణ చేయించి భూ కబ్జాలకు పాల్పడుతున్న వారిపై, వారికి సహకరిస్తున్న సంబంధిత అధికారులపై చట్టం పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మహబూబాబాద్ అమాయక గిరిజన ప్రజల భూములకు రక్షణ కల్పించాలని అన్నారు.



ఇంటింటికి ఆరు రకాల మొక్కలు పంపిణీ

మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలో ప్రతి ఇంటికి ఆరు రకాల మొక్కలు పంపిణీ చేయనున్నట్లు సర్పంచ్ శ్రీపతి బాపు తెలిపారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో శుక్రవారం తొమ్మిదో విడత హరితహారం మొక్కల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది.గ్రామ పంచాయతీ మొక్కల రిజిష్టర్‌లో పేరు నమోదు చేసుకొని గన్నేరు, ఉసిరి,మందార,మునగ,గహ అలంకరణ మొక్కలు అందజేయనున్నట్లు సర్పంచ్ తెలిపారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత ఇంటి యాజమానులదేనని అన్నారు. మొక్కల పెరుగుదల ను ప్రతి నెల పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అన్నారు. వాడ వాడ పంపిణీ చేసే మొక్కల కొరకు ఆధార్ కార్డు,ఫోన్ నెం లాంటి వివరాలను ఇవ్వాల్సి ఉంటుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సమ్మయ్య,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవళిక,ఉపాధి హామీ కూలీలు, మేట్‌లు భానుమతి తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీని బలోపేతం చేయాలి

పార్టీ మంథని ఇన్‌చార్జి మాయ రమేష్, జిల్లా నాయకులు జేరిపోతుల సనత్‌కుమార్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జనసేన పార్టీని బలోపేతం చేయాలని జనసేన పార్టీ మంథని ఇన్‌చార్జి మాయ రమేష్, భూపాలపల్లి జిల్లా నాయకులు జేరిపోతుల సనత్‌కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోనీ జనసేన ముఖ్యనాయకులతో శుక్రవారం సమావేశంలో ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. మండలంలో గ్రామాలలో బూత్ స్థాయిలో పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. జనసేన పార్టీని బలోపేతం కోసం జనసైనికులు వీర మహిళలు, ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాల్వ రాజశేకర్, శేషోజ్వాల రాజేష్, కొక్కు నవీన్, పోలోజ్ అవినాష్, తల్లారి ఉదయ్, నారా రవికాంత్, బుర్రి రాకేష్, రామిశెట్టి రాకేష్, చిర్ర రాకేష్, కల్గూరి విజయ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

ప్రణాళికాబద్ధంగా ఓటరు జాబితా రూపకల్పన

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-భూపాలపల్లి/ములుగు

జిల్లాలో డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపకల్పన ప్రణాళికాబద్ధంగా చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై సమీక్షా సమావేశం 2023 - అవగాహన, ఈవీఎంలు, వీవీప్యాట్‌ల ఉపయోగం కోసం డిజిటల్ ఔట్రీచ్‌పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండవ విడత ఓటర్ జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల ముందు, మనకు వచ్చిన ప్రతి దరఖాస్తు స్క్రూటినీ పూర్తి చేయాలని అన్నారు. ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరణ పూర్తి చేయాలని, ఇంటికి 6 కంటే అధికంగా ఉన్న ఓటర్ల వివరాల ధృవీకరణను పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో ఇంటింటి సర్వే నేపథ్యంలో వచ్చిన దరఖాస్తులు, ఆన్ లైన్ ద్వారా ఫారం 6, ఫారం 7, ఫారం 8 క్రింద వచ్చిన దరఖాస్తులను జూలై 27 నాటికి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల నిర్వహణ కోసం అన్ని మౌళిక వసతులు ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఓటర్ల సంఖ్య ఎక్కువ ఉంటే నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా ఎన్నికల ప్రణాళికను సమర్పించాలని సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బంది, అందుబాటులో ఉన్న సిబ్బంది, వారికి శిక్షణ తదితర అంశాలతో సంపూర్ణ సమాచారంతో ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. జిల్లాలో జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో ఈవిఎం, వివిప్యాట్ వినియోగం పై విస్తృతఅవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జూలై 28 నుంచి స్విప్ కార్యక్రమాలు విస్తృతం చేయాలని అన్నారు. స్విప్ కార్యక్రమాల నిర్వహణపై రాజకీయ పార్టీలకు సమాచారం అందించాలని అన్నారు. ఈవిఎం, వివిప్యాట్ యంత్రాలు ఉండే స్ట్రాంగ్ రూంకు పటిష్ట భద్రత కల్పించాలని, ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... జిల్లాలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను సకాలంలో పరిష్కరించే పకడ్బందీగా ఓటరు డ్రాఫ్ట్ జాపుతా రూపొందిస్తామని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దరఖాస్తు చేసుకునే సమయంలో ఓటర్లు ఫోటో సరిగ్గా అప్‌లోడ్ చేయకపోవడం, తప్పుడు ఫారంలో దరఖాస్తు చేసుకోవడం వంటి వాటి వల్ల అధికంగా దరఖాస్తులు తిరస్కరించాల్సి వస్తుందని అన్నారు. ఓటరు దరఖాస్తులను ఎడిట్ చేసుకునే అవకాశం ఉంటే పరిస్థితి మెరుగవుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

అర్హులందరికి ఓటు హక్కు కల్పించాలి

జిల్లాలో డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపకల్పన పకడ్బందీగా చేయాలని, అర్హులందరికి ఓటు హక్కు కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య పాల్గొన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా పురుషులు, మహిళల ఓటర్ల వివరాలు వయస్సు వారీగా, జనాభా నిష్పత్తి వివరాలు, లింగ నిష్పత్తి నివేదికలు తయారు చేయాలని అన్నారు. ప్రతి మండలం వారీగా సమాచారం సేకరించి నివేదికలు తయారు చేయాలని అన్నారు. ఆర్డీఓ కే. రమాదేవి, ములుగు తహసీల్దార్ ఎం. సత్యనారాయణ స్వామి, ఎలక్షన్ సెల్ సూపర్‌ఇండెంట్ మజహర్ అలీ, డీటీ అనిస్ ఫాతిమా, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, ఆపరేటర్స్ సాయి తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీ సీఈఓ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని మొట్లపల్లి గ్రామాన్ని జెడ్పి సీఈఓ విజయలక్ష్మి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ 2023 సంవత్సరానికి జిల్లాలో మండలంలోని మొట్లపల్లి గ్రామ పంచాయితీ జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొట్లపల్లి గ్రామపంచాయతీని ఆకస్మిక తనఖి చేశారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులను, ఇంకుడు గుంతలు, వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించారు. వ్యక్తిగత శుభ్రత ఉండాలని బస్టాండ్ కూడలి వద్ద ఉన్న దుకానుదారుల యజమానులను చెత్త రోడ్డుపై వేయరాదని, ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ సిబ్బంది వచ్చినప్పుడు వారికి అందజేయాలని పలు సూచనలు చేశారు. పురోగతిలో ఉన్న ఇంటింటికి ఇంకుడు గుంత , మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించారు ఆమె వెంట ఎంపిడిఓ కృష్ణవేణి, సర్పంచ్ నరహరి పద్మ వెంకటరెడ్డి ఎంపిఓ వినోద్ కుమార్,ఎస్బిఎం జిల్లా కో ఆర్డినేటర్ వెంకటేష్, ఏపీఓ తిప్పారపు రాము, టెక్నీకల్ అసిస్టెంట్ మానస, గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత, ఫీల్డ్ అసిస్టెంట్ సదానందం తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : కొరిమి సుగుణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని మధ్యాహ్న భోజన పథక వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రామ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అప్పులు చేసి మరి పేద పిల్లల కడుపులు నింపుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. ఇప్పటికైనా వారి సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.. పెండింగ్ బిల్లులు చెల్లించాలని, కోడిగుడ్లను, వంట గ్యాస్ ను ప్రభుత్వమే ఉచితంగా అందజేయాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి క్యాతారాజ్ సతీష్ , మధ్యాహ్న భోజన జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు రమేష్, వంట కార్మికులు సంపత్, కడారి భవాని, భాగ్య, మరియమ్మ , తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్





రోజురోజుకు ముదురుతున్న మాటల యుద్ధం
విమర్శలకు.. ప్రతి విమర్శలు...
సోషల్ మీడియాలో ఇరు పార్టీల వార్
జిల్లాలో ఒక్కసారిగా వేడెక్కిన రాజకీయం
అమెరికా తానాలో ప్రారంభమైన రగడ


నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రాజకీయం ఒక్క సారిగా వేడెక్కింది. అమెరికాలోని తానాలో ప్రారంభమైన రగడ గత ఐదు రోజులుగా బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటున్నారు. దీంతో ఇటు భూపాలపల్లి నియోజక వర్గంతోపాటు అటు మంథని నియోజకవర్గంలో పొలిటికల్ వార్ మొదలైంది. విలేకరుల సమావేశాలు సోషల్ మీడియా వేదికగా తమ నాయకుడే, తమ పార్టీ గొప్పదని ఒకరిని మించి మరొకరు పోస్టులు పెడుతుండడంతో రాజకీయం రసవత్తరంగా మారింది.

భూపాలపల్లి జిల్లాలోని 11 మండలాల్లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలు బీఆర్ఎస్ నాయకులు దహనం చేయగా పోటీగా కాంగ్రెస్ నాయకులు సబ్ స్టేషన్ ల ఎదుట ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేస్తూ మాటల యుద్ధాలకు దిగడంతో రాజకీయం ముదురుతోంది. భూపాలపల్లి నియోజకవర్గంలో భూపాలపల్లి మండల కేంద్రంతోపాటు, గణపురం, రేగొండ, గోరి కొత్తపల్లి, చిట్యాల టేకుమట్ల, మొగుళ్ళపల్లి, మంథని నియోజకవర్గం లోని కాటారం, మల్హర్‌రావు, మహాదేవపూర్, పలిమల,, మహాముత్తారం మండలాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి ఒకరి తీరుపై ఒకరు నాయకుల తీరును ఎండగట్టారు. తమ నాయకుడిపై ఆరోప ణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. దీంతో మాటల యుద్ధం తో పాటు దిష్టిబొమ్మల దగ్ధం తారాస్థాయికి చేరుకుంది. గత శుక్రవారం చిట్యాల మండలం నైన్‌పాక గ్రామంలో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయగా అదేరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్య నారాయణ రావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఇదిలా ఉంటే గత గురువారం జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి సత్యవతి రాథోడ్ సైతం కాంగ్రెస్ పార్టీతో పాటు రేవంత్ రెడ్డిపై సైతం విమర్శల వర్షం గుప్పించారు. తాజాగా శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఖబడ్దార్ రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ఆరోపణలు మానుకోవాలని ప్రజలు గమనిస్తున్నారని ముఖ్యమంత్రిని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు సైతం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిలను సైతం విమర్శించారు. ఇంతటితో ఆగకుండా సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు తమ పార్టీ గొప్పదని, తమనాయకుడు మచ్చలేని నాయకుడని పోస్టులు చేస్తూ ఒకరి పై ఒ కరు విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకుంటుండంతో అటూ సోషల్ మీడియాలో ఇటు పత్రికల్లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ పొలిటికల్ హీట్ చర్చనీయాంశంగా మారింది. దీంతో జిల్లాలో రాజకీయ పరిణామాలు ఎన్నికలను తలపిస్తున్నాయి.

రేవంత్ రెడ్డి ఖబర్దార్...పిచ్చి కూతలు మానుకో....

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఖబర్దార్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని ఓర్వలేకనే పిచ్చికూతలు కూస్తున్నావ్.. తెలుగుదేశం పార్టీ నుండి చంద్రబాబు నాయుడు పంపించిన కట్టప్పవు నువ్వు కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీని హైజాక్ చేస్తున్నావాని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి రేవంత్ రెడ్డి పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. చంద్రబాబు నాయుడు రిమోట్ కంట్రోల్ తో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నాడని, చంద్రబాబు నాయుడు రేవంత్ రెడ్డి బీటీంగా ఏర్పడి ఆయన కనుసన్నల్లోనే రేవంత్ రెడ్డి ప్రవర్తన ముందుకు సాగుతుందని విమర్శించారు. రాజకీయ అజ్ఞానిలా ప్రవర్తిస్తున్న రేవంత్ రెడ్డి రైతుల సమస్యలపై అవగాహనతో మాట్లాడాలని, మూడు గంటలకు కరెంటు ఇస్తానని చెప్పడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఈ విషయంపై తెలంగాణ ప్రాంత ప్రజలకు క్షమాపణ చెప్పాల్సింది పోయి, సోయి లేకుండా వాడకూడని భాషలో మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. రేవంత్ రెడ్డి చేతిలో పగ్గాలు పెట్టి ఆ పార్టీ మోసపోయిందని, పార్టీని చక్కదిద్దుకోలేని పరిస్థితిని తెచ్చి పెట్టాడని ఎద్దేవా చేశారు. సొంత పార్టీని చక్కదిద్దుకోలేని రేవంత్ రెడ్డి బీఆర్ఎస్‌పై వ్యాఖ్యలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్న రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మండిపడ్డారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదో ఆ పార్టీ నేతలు ఈ ప్రాంత ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. బొత్స సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్లో శాంతిభద్రతల సమస్య ఉందని, అట్లాగే రాజధానిని ఏర్పాటు చేసుకోలేని అసమర్థులని, మీ రాష్ట్రాన్ని చక్కదిద్దుకో అంటూ హితవు పలికారు. కేంద్రం సహకారంతో మీ రాష్ట్రంలో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ ఇంకా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ కాళేశ్వరం ప్రాజెక్ట్ మూడు సంవత్సరాలలో పూర్తి చేయడం జరిగిందన్నారు.ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని చూసి ప్రతిపక్ష పార్టీలకు మతి భ్రమించిపోతుందని, ఏం చేయాలో తెలియక పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ల నేతత్వంలో కొద్ది నెలల్లోనే వందకు పైగా అసెంబ్లీ స్థానాలను బీఆర్ఎస్ పార్టీ గెలుచుకుని, మూడోసారి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మునిసిపల్ చైర్మన్ సెగ్గం వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, ఎంపీపీ మందల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, పిఎ సి ఎస్ చైర్మన్ మేకల సంపత్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, కౌన్సిలర్లు బద్ది సమ్మయ్య, జక్కం రవికుమార్, నూనె రాజు, తదితరులు పాల్గొన్నారు.




ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ పార్టీ

నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

రైతుల కోసం ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ పార్టీయేనని, వచ్చే ఎన్నికల్లో గెలిచి మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ ఇస్తామన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎస్సార్ విలేకరులతో మాట్లాడుతూ.. రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నామని చెప్పి, ప్రైవేటు విద్యుత్ సంస్థల దగ్గర అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేస్తూ కమీషన్లు దండుకుంటున్న సీఎం కేసీఆర్ అని ఎద్దేవా చేశారు. రైతులకు చాలీచాలని ఉచిత విద్యుత్ ఇస్తూ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడుతుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు అబద్ధపు దగుల్బాజీ మాటలు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని, ఖబడ్దార్ బీఆర్ఎస్ నాయకుల్లారా అని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచి బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మా నాయకుడు రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కాదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు బంగాళా ఖాతంలో కలపడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, 16వ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు భట్టు కరుణాకర్, రూరల్ మండల యూత్ అధ్యక్షుడు తోట రంజిత్, ముఖ్య నాయకులు అంబాల శ్రీనివాస్, నగునూరి రజినీకాంత్, పద్వి, చుంచుల మహేష్, ఎస్ పి కె సాగర్ తదితరులు ఉన్నారు.



పఠనోత్సవం విజయవంతం చేయాలి

సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

పాఠశాల విద్యాశాఖ తొలిమెట్టు కార్యక్రమం కొనసాగింపులో భాగంగా ఈ విద్యా సంవత్సరం ప్రవేశపెట్టిన పఠనోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ములుగు మండలంలోని బంజరుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, బరిగలపల్లి, జంగాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు పుస్తక పఠనం అలవాటుగా చేసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు పుస్తక పఠనం కోసం ఒక పీరియడ్ కేటాయించాలని, ప్రతి ఉపాధ్యాయుడు తన సబ్జెక్టుకు సంబంధించిన అంశాన్ని విద్యార్థులతో పది నిమిషాలు బాహ్య పఠనం చేయించాలని అన్నారు. గ్రంథాలయ కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా పుస్తకాలు గ్రంథాలయం నుండి ఎంపిక చేసుకొని చదివేలా ప్రోత్సహించాలని అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మూడవ శనివారం రోజు నిర్వహించనున్న తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశానికి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యార్థుల ప్రగతి, గత విద్యా సంవత్సరం పాఠశాల ప్రగతి పై చర్చించాలని అన్నారు. బడి బయట పిల్లలు ఉండకుండా 100 శాతం విద్యార్థులు పాఠశాలలో ఉండేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల హాజరు ప్రతిరోజు 100 శాతం ఉండేలా తల్లిదండ్రులను కోరాలని అన్నారు.




'హరితహారం'పై ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులతో హరితహారం కార్యక్రమంపై శ్కువారాం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఏ రవీంద్రనాథ్ పాల్గొని మాట్లాడుతూ ఈ సంవత్సరం హరితహారం కింద మండలంలోని 18 గ్రామపంచాయతీలలో లక్ష మొక్కలు నాటేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీకి నిర్దేశించిన లక్ష్యం 15 రోజులలోగా పూర్తి చేయాలని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో గుర్తించిన పని ప్రదేశాల్లో ఉపాధి హామీ కూలీల ద్వారా మొక్కలు నాటించడం ప్రారంభించాలని అన్నారు. వారం రోజుల్లోగా గతేడాది నాటిన మొక్కల్లో చనిపోయినవి ఉంటే రిప్లేస్మెంట్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఇంటింటికీ ఐదు నుండి పది మొక్కలు ఉచితంగా అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీఓ ప్రసాద్, ఉపాధి హామీ ఏపీవో రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-భూపాలపల్లి



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 9వ రోజు జీపీ కార్మికుల సమ్మె కొనసాగిందన్నారు. అక్కడక్కడ వర్షాల కారణంగా ఎక్కడి చెత్త అక్కడే కుళ్ళిపోతుందని అనేక రకాల రోగాలు సంభవించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రజల ఆరోగ్యాలరీత్యా గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కారోబార్లు, బిల్ కలెక్టర్లను కార్యదర్శులుగా నియమించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. 11వ పిఆర్‌సి ప్రకారంగా పెరిగిన జీతాలు ఇవ్వాలన్నారు. కారోబార్లు ,బిల్ కలెక్టర్లు, ఎలక్ట్రిషన్లు, పంప్ ఆపరేటర్లు, ట్రాక్టర్ డ్రైవర్లకు కనీస వేతనం 19, 500 చెల్లించాలన్నారు. సపాయి కార్మికులకు స్వీపర్లకు 16వేల 600 చెల్లించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు హెల్త్ కార్డులు, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, గ్రాడ్యుటి సౌకర్యం కల్పించాలని, సంవత్సరానికి రెండు జతల బట్టలతో పాటు బోనస్ ఇవ్వాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు రూ.25 లక్షల నష్టపరిహారం అందించాలని అన్నారు. లేదంటే సమరశీల పోరాటాలకు సిద్ధమని హెచ్చరించారు.

మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - ములుగు



గ్రామపంచాయతీ కార్మికులకు జీఓ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టిపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి కోరారు. శుక్రవారం జీపీ కార్మికుల నిరవధిక సమ్మె తొమ్మిదో రోజు కొనసాగింది. ఈసందర్భంగా ఆయన పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమ్మె పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఉద్యోగ భద్రత, జీవో 60 ప్రకారం 30 శాతం పిఆర్సి పేంపు అమలు చేయాలని కోరారు. మల్టీపర్పస్ 51 జీవోను సవరించి, కేటగిరీల వారిగా పనులు కొనసాగించాలని అన్నారు. జీపీ కార్మికులకు సీపీఐ(ఎం) అండగా ఉంటుందని అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గం కో ఆర్డినేటర్ జన్ను రవి మాదిగ, ఎంఈఎఫ్ జిల్లా నాయకులు నెమలి నర్సయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి, ఉపాధ్యక్షులు గుగులోత్ రమేష్ మద్దత్తు తెలిపారు. కార్మికులు స్వరూప, అశోక్, భద్రమ్మ సాంబయ్య,సురేందర్,రామకృష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల శాంతియుత ర్యాలీ

నవతెలంగాణ-చిట్యాల



ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం తొమ్మిదో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికులు శాంతియుత ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి సుమారు రెండు కిలోమీటర్లు గ్రామపంచాయతీ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రజలు కూడా మద్దతు తెలిపాలని కోరారు. వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన కార్మికులు మండల జీపీ అధ్యక్షుడు మేదరి రాజేందర్, ప్రధాన కార్యదర్శి జిల్లెల కుమార్, సుమారు 100 మంది పాల్గొన్నారు.



పౌష్టికాహారం తీసుకోవాలి

ఐసీడీఎస్ సూపర్వైజర్ జయప్రద

నవతెలంగాణ-చిట్యాల

అంగన్వాడి కేంద్రాల్లో బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తారని దానిని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ జయప్రద అన్నారు. శుక్రవారం మండలంలోని జూకల్ గ్రామంలో మహిళలకు సీమంతాల కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ ప్రతిరోజు గర్భిణులు, బాలింతలు కేంద్రానికి వచ్చి భోజనం చేయాలని సూచించారు. పొడి ఆహార వస్తువులను అడగరాదని, కుటుంబ సభ్యులను పంపించరాదని స్వయంగా కేంద్రానికి రావాలన్నారు. ప్రతి నెల బాలింతలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జంబుల తిరుపతి అంగన్వాడీ టీచర్స్ రజిత విజయలక్ష్మి కరుణాదేవి, అరుణ సరిత, సీఏ కోమల పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT WARANGAL
E.P.NO. 515 OF 2019
IN
ARB NO. 34 OF 2012

Between:-
Shriram City Union Finance Limited ...DHR
And
Bandi Sudharshan & others ...JDR

NOTICE

Jdr 2) Manda Sudharkar, S/o. Gouraiah, Age : 46 yrs, Occ : Security Guard at S& PC-BHPL in SCC Ltd at Bhupalpally of Jayashankar Bhupalpally(D) E.I.D : 02402208

Whereas DHR Company above E.P. for recovery of Award Amount against you for relief of SALARY ATTACHMENT of you, these to give you notices that you are to appear before this court in person or by a pleader on this 26th day of July 2023 at 10.30 A.M. To show cause why execution should not be granted.

// BY ORDER OF THE COURT //
NALLELLA SURENDER
NALLELLA SUHAS
Dt:13-07-2023 Advocates for Dhr.

చంద్రయాన్-3పై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలోని నాగార్జున స్కూల్ లో శుక్రవారం చంద్రయాన్-3పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇస్రో తయారుచేసిన చంద్రయాన్-3 రాకెట్ మోడల్ పరికరాన్ని ఉపాధ్యాయులు తయారుచేసి దానిపై విద్యార్థులకు నిశదీకరించారు. దేశ శాస్త్రవేత్తలఔన్నత్యాన్ని పిల్లలకు వివరించారు. ప్రతీ ఒక్కరూ బాలమేధావులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గుర్రంఅశోక్, ప్రిన్సిపాల్ వినీష్, ఉపాధ్యాయులు ధనిల్‌రాజ్, అనుప్రియ,ఆషారాణి,సబితా, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడుంబా కేంద్రంపై పోలీసుల దాడి



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

పత్తిపాక తండాలో నాటుసారా తయారీ, విక్రయ కేంద్రంపై ఎస్సై షేక్ జానీపాషా ఆదేశాలతో పోలీసు సిబ్బందితో దాడులు నిర్వ హించారు. ఈ తనిఖీలో తండాకు చెందిన బోడ రాంబాబు, జ్యోతి గు డుంబా తయారీ చేస్తుండగా పోలీసులు సుమారు 40 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని, 15 డ్రమ్ముల బెల్లం పానకం ధ్వంసం చేశారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది రమేష్, అన్వర్, రమేష్ పాల్గొన్నారు.

పరిశ్రమల కార్మికులకు రూ.26 వేలు ఇవ్వాలి

కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ-వరంగల్

పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు రూ. 26వేల వేతనం ఇవ్వాలని ఏనుమాముల పరిశ్రమల క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఏనుమా ముల పరిశ్రమల క్లస్టర్ నాయకులు అక్కినపల్లి యాదగిరి హాజరై మాట్లాడారు. పరి శ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూలు ప్రకారం పరిశ్రమలలో వేతన సవరణలు చేసి కనీస వేతనాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్నిరంగాల కార్మికులు కనీస వేతనాలు లేక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. వరంగల్ జిల్లా పరిశ్రమల్లో పనిచేస్తున్నటువంటి కార్మికులకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నుండి కనీస వేతనాలు అమలుచేయాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్ ఇతర సౌకర్యాలు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే మొత్తం కార్మికవర్గాన్ని ఐక్యం చేసి రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జన్ను ప్రమోద్, సలీం, ఎస్కే.పాషా, కంది రవి, మల్లి కార్జున్, పొల బోయిన శ్రీను, కుమార్, మంజుల, జుబేద, అరుణ, పత్తి శేఖర్, గడ్డం రమేష్, తరాల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

యాదవులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి


జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు శాతబోయిన రమేష్



నవతెలంగాణ-ధర్మసాగర్

తెలంగాణ రాష్ట్రంలోని యాదవులకు గొర్ల పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని తెలంగాణ గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శాతబోయిన రమేష్, కాడ బోయిన లింగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని గొర్ల కాపర్ల కమ్యూనిటీ హాల్లో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు శాతబోయిన రమేష్ అధ్యక్షుడు జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీలో చేయడంలో నిర్లక్ష్యంచేస్తూ, పంపిణీ చేయకుండా గొర్ల కాపరులు మోసం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో రెండో విడత పంపిణీలో జిల్లాలో 7348 మంది లబ్ధిదారులు ఉన్నారని ఇందులో గొర్లకోసం గత ఐదు నెలల క్రితం 1600 మంది నిరుపేదలైన యాదవులు అప్పులు తెచ్చి డిడిలు కట్టారని గుర్తు అప్పటినుండి ఇప్పటివరకు గొర్ల పంపిణీ చేయకుండా కాలం వెళ్లగొచ్చారని మండిపడ్డారు. ఇప్పటికైనా గొర్ల పంపిణీ చేయకుండా ప్రభుత్వం గొర్ల కాపరులు మోసం చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. గ్రామీణ గొర్ల కాపరుల సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి జిల్లా ఎన్నికలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంటే సమ్మయ్య, వేల్పుల రమేష్, మేకల సాంబరాజు, బండారి రాజ్ కుమార్, నారాయణ, పర్వతాలు, చేరాలు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని వినతి



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండలానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించి ప్రజల ప్రాణాలను రక్షించాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ముక్కెర ముఖేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పెంబర్తి భరత్ చంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలానికి అంబులెన్స్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల సభకు హాజరైన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధి గ్రామాలలోని ప్రజలు, రైతులు, కార్మికులు, కర్షకులు, గర్భిణీలు అంబులెన్స్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు కూడా పక్క మండలాల నుండి అంబులెన్స్ వచ్చేవరకు వేచి చూడాల్సి వస్తుందని, ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తే ప్రమాదాల బారిన పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా గండ్ర దంపతులు స్పందించి మండల ప్రజలకు అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో దర్శన్, అరుణ్, రాజేష్, సందీప్, వినయ్ పాల్గొన్నారు.

దేవాలయం భూమికి హద్దులు ఏర్పాటు



నవతెలంగాణ-ఐనవోలు

కక్కిరాలపల్లి గ్రామంలోని మహదేవ్ దేవాలయ వ్యవసాయ భూమి 2-27గుంటలు సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు, వరంగల్‌డివిజన్ ఇన్స్పెక్టర్ సంజీవరెడ్డి, సర్వేయర్ పసునూరి అనిల్, సర్పంచ్ కంజర్ల రమేష్, అరూరి బిక్షపతి, జూనియర్ అసిస్టెంట్ అద్దంకి కిరణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

'దళితబంధు' పేరు పేపర్లకే పరిమితం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం అందిస్తున్న దళిత బంధు పేరు కేవలం పేపర్ల వరకే పరిమితమని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ విమర్శించారు. మండలంలోని చింత నెక్కొండలో బిజెపి మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌ఆశలు, ఆశయాలకు తూట్లుపొడుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న బిఆర్ఎస్ పార్టీ ఎస్సి, ఎస్టీ,కులాల అభివద్ధిని అంకెల్లో చూపిస్తూ ఉండడానికి పెంకుటిల్లును సైతం ఇవ్వటం లేదని, దళిత బంధు పేరు పేపర్లలో మాత్రమే కానీ, పేద ఎస్సీల జీవితాల్లోకి వచ్చి వెలుగులు నింపడం లేదని అబద్దపు హామీలతో బీ ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం ఎస్సీ లను, ఎస్టీలను ఆశల పల్లకిపై ఊరేగిస్తుందే తప్ప దళిత సమాజానికి చేసింది శూన్యం అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి మోర్చా అధికార ప్రతినిధి బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్,గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినోద్,సీనియర్ నాయకులు పిచ్చిరెడ్డి, మండలప్రధానకార్యదర్శి బత్తిని దేవేందర్, దళిత మోర్చా మండల అధ్యక్షులు సుధాకర్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే కేయూకు న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించాం

కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య టీ.రమేష్



నవతెలంగాణ-సుబేదారి

కాకతీయ విశ్వవిద్యాలయం నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ (నాక్) ఏ ప్లస్ గుర్తింపు రావడానికి విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అందరూ ఉద్యోగుల, విద్యార్థుల సమిష్టి కృషి ద్వారానే సాధించామని కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షతన జరిగిన సత్కార కార్యక్రమంలో ఆచార్య రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేయూను అన్నిరంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి శాయశక్తుల కృషి చేస్తున్నానని అయితే ఇది తన ఒక్కరివల్ల సాధ్యం కాదని కిందిస్థాయి స్థాయి నుండి పై స్థాయివరకు ఎవరికివారు బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడు మాత్రమే విజయం సాధించగలుగుతామన్నారు. గత సెప్టెంబర్ నుండి జూలై వరకు నిర్విరామంగా యూనివర్సిటీ అభివృద్ధి కోసం పాటుపడ్డామని ఇందులో పార్ట్ టైం, కాంట్రాక్ట్ తేడా లేకుండా అందరం సమానంగా బాధ్యతగా నిర్వహించాము కాబట్టి నాకు ఏ ప్లస్ గ్రేడ్ సాధించడానికి అవకాశం ఏర్పడిందని ఆయన అన్నారు. నాక్ కోసం ఎస్ఎస్ఆర్‌రిపోర్ట్ సమర్పించడంలో ముఖ్యంగా రాణి రుద్రమదేవి, సమ్మక్క సారలమ్మ పోరాట పటిమ గురించి పవర్ పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ చేయడంలో చూపెట్టిన చొరవ నాక్ పీర్ కమిటీని ఒప్పించగలిగామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు సహాయక రిజిస్టర్ డాక్టర్ నరసింహారావు, డాక్టర్ కర్జాకర్‌రావు, డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ శ్రీధర్ కుమార్ లోడ్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ శేషు ప్రసంగించారు. అనంతరం ప్రిన్సిపల్ కళాశాల అధ్యాపకులు ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ ను ఘనంగా సత్కరించారు.

వేతన సవరణ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి

డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అటుకుల శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్



నవతెలంగాణ-నెక్కొండ

రాష్ట్రంలోని ఉపాధ్యాయ,ఉద్యోగులకు సంబంధించిన మొదటి వేతన సవరణ కమిషన్ గడువు జూన్ 30న ముగిసినందున వెంటనే రెండవ వేతన సవరణ కమిషన్(పీఆర్‌సి)ను ఏర్పాటుచేయాలని డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అటుకుల శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని వివిధ పాఠశాలలను రాష్ట్ర మహాసభల ప్రచార కార్యక్రమం సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి జెడ్పీ హెచ్ఎస్ నెక్కొండలో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ మొదటి వేతన సవరణ కమిషన్ సిఫార్సుల అమలులో జాప్యం కారణంగా ఉపాధ్యాయ, ఉద్యోగులు లక్షలాది రూపాయలు నష్టపోయారని, అట్టి నష్టం పునరావృతం కాకుండా ఈసారి జాప్యం లేకుండా వెంటనే రెండవ వేతన సవరణ కమిషన్ ఏర్పాటుచేసి మధ్యంతర భృతి (ఐఆర్) విడుదలకు చర్యలు చేపట్టాలన్నారు. విద్యారంగంలో వందలాది పర్య వేక్షకపోస్టులు, వేలాది ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని ప్రమోషన్ల ద్వారా నేరుగా నియా మకం చేయకుండా సంవత్సరాల తరబడి తాత్సారం చేయడం కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బలహీన వర్గాల పిల్లలకు విద్య అందకుండా పోతుందన్నారు.వెంటనే ఉపాధ్యాయుల ప్రమోషన్లకు షెడ్యూల్ విడుదల చేసి,ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలన్నారు.రాష్ట్ర కౌన్సిలర్ బి.జాన్ నాయక్ మాట్లాడుతూ అక్టోబర్ మాసంలో మహబూబ్ నగర్ లో నిర్వహించనున్న డిటిఎఫ్ రాష్ట్ర రజతోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ప్రతి పాఠశాలకు అటెండర్ స్కావెంజర్లు నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు,డిటిఎఫ్ మండల అధ్యక్షుడు బి.బాలాజీ,ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్,ఇతర మండల బాధ్యులు స్వామి,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

దసరా నాటికి జిల్లా ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి : పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

వచ్చే దసరపండుగ నాటికి నూతన జిల్లా ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేసుకొని వైద్యసేవలు అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పాకాల రోడ్డులో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఆసుపత్రి భవన సముదాయంలోని వివిధవార్డులు, పరిపాలన విభాగం బ్లాక్‌లను పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులను నిర్మాణ పనుల తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. మరో రెండు నెలల్లో జీప్లస్-2 సీబ్లాక్ నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం టార్గెట్‌గా ఎంచుకొని పనులను నిర్ణీత గడువులోపు పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లా డుతూ నర్సంపేట ప్రజల పట్ల ప్రత్యేకమైన ప్రేమతో సీఎం కేసీఆర్ జిల్లా ఆసుపత్రి, మెడికల్ కళాశాల, రూ.30 కోట్లతోక్రిటికల్ కేర్ యూనిట్, టీహబ్ సెంటర్ ఏర్పాటుచేయడం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. కార్పోరేట్ స్థాయిలో వైద్య సదుపాయాలను కల్పించడానికి అడిగిన వెంటనే మంజూరు చేశారని తెలిపారు. ఇప్పటికే టీహబ్‌ను ప్రారంభించుకున్నామ ని గుర్తు చేశారు. 250 పడకల సామర్థ్యం కలిగిన జిల్లా ఆసుపత్రి నిర్మాణ పనులు పురోగతి దిశలో కొనసాగుతున్నాయన్నారు. జీవో నెం.83 ద్వారా ప్రభుత్వం వైద్య కళాశాల మంజూరు చేసినందున ఇక్కడే మరో 250 పడకలకు విస్తరించనుందని చెప్పారు. ఇప్పటి వరకు రూ.70 కోట్ల నిధులతో ఒక లక్షా 60 వేల ఎస్ఎఫ్‌టీ విస్తీర్ణతో భవన సముదాయం నిర్మాణం సాగుతుందన్నారు. ఆసుపత్రి ఏబీసీ బ్లాక్‌లుగా నిర్మాణం చేస్తున్నామని జీప్లస్-2 సీ బ్లాక్‌ను ప్రారంభించి పాత సీహెచ్‌సీని ఇక్కడికి తరలించి వైద్య సేవలను కొనసాగిస్తామన్నారు. మరో రెండు నెలల్లో ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆసుపత్రిలో అన్నిరకాల సదుపా యాలతో పాటు అటెండెంట్ వేయిటింగ్‌హాల్ షెడ్డు, అంతర్గత రోడ్లు, క్యాంటిన్, నర్సరీ నిర్మాణ పనులకు మరో రూ. 10కోట్లు ప్రభుత్వం మంజూరు కాగా ఈ పనులు కూడ ఏకకాలంలోనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. నర్సంపేటను జిల్లా స్థాయిలో గుర్తింపునిచ్చి విద్య, వైద్యం, సాగు నీటి రంగాల అభివృద్ధికి సహకారం అందించిన సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుకుజీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు చేప్పారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రాయిడి దుష్యంత్ రెడ్డి, కౌన్సిలర్‌లు శీలం రాంబాబు, బానాల ఇందిర, గందె రజితచంద్రమౌళి, గోల్యానాయక్, రామసహాయం శ్రీధర్, కోఆప్షన్ సభ్యులు నాయిని సునిత, వాసం కరుణ, పార్టీ కార్యదర్శి వేణుముద్దుల శ్రీధర్ రెడ్డి, గోనె యువరాజు, నామాల సత్యనారాయణ, బండి రమేష్, పెండ్యాల యాదగిరి, పుట్టపాక కుమారస్వామి, రవి, ఎండీ.ఇర్ఫాన్, పాలడుగుల రమేష్ పాల్గొన్నారు.

ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం : సీపీఐ




నవతెలంగాణ-హనుమకొండ

నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని కాళోజీ సెంటర్ లో ధరల పెరుగుదలపై సిపిఐ ఆధ్వర్యంలో తరాజులో డబ్బులు ఒకవైపు,నిత్యావసర వస్తువులు మరో వైపు పెట్టి తూకంవేసి వినూత్నరీతిలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన ధర్నాలో జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజులలోనే నిత్యాసర వస్తువుల ధరలను నియంత్రిస్తామని చెప్పిన కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్ళు గడిచినా నియంత్రించక పోగా ధరలు అమాంతం పెంచిందన్నారు. నిత్యావసర వస్తువులతో పాటు కూరగాయల రేట్లను తగ్గిస్తామని, బ్లాక్ మార్కెట్‌ను అరికడతామని,ప్రజలకు చేరువలో ధరలను ఉంచుతామని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయని అన్నారు. పేద,సామాన్య ప్రజల కుటుంబ బడ్జెట్ సరిపోవడం లేదని, రెండు పూటలా భోజనం చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమాన్ని విస్మరించాయని, కేవలం ఓట్లరాజకీయాలు నడుపుతున్నాయని అన్నారు. సివిల్‌సప్లై, మార్క్‌ఫెడ్ ద్వారా సబ్సిడీ తో కూరగాయలను,నిత్యావసర వస్తువులను ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు.

గడిచిన రెండు, మూడు నెల లలోనే కూరగాయల ధరలు అమాంతం పెరిగాయని, టమాటా కిలో రూ.200 కు, అల్లం రూ.300లు, కిలో పచ్చిమిర్చి రూ. 180కి చేరుకున్నాయని, పప్పులు, నూనెల ధరలు 60నుండి 70శాతం పెరిగాయని అన్నారు.ఇతర రాష్ట్రాల మాదిరి గా సబ్సిడీతో వీటిని అందించి, ధరాఘాతం నుండి పేదలను ఆదుకోవాలని కోరారు.

కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి మాట్లాడుతూ ఒకవైపు నిత్యావసర వస్తువులు,కూరగాయలతో పాటు మరొక పక్క డీజిల్, పెట్రోల్, గ్యాస్‌ధరలను విపరీతంగా పెంచారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రానున్న ఎన్నికల మీద దృష్టి పెట్టడం తప్ప ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా మరిచిపోవడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో డిహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్కూరు రాములు, మునిగాల బిక్షపతి, కర్రే లక్ష్మణ్,నకీర్త ఓదె లు, కొట్టేపాక రవి,మాలోత్ శంకర్ నాయక్, రాసమల్ల దీన,బొట్టు బిక్షపతి, నిమ్మల మనోహర్, రెంటాల దేవా,లావణ్య, మంజుల వందలాదిమంది పాల్గొన్నారు.

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

తెలంగాణ రాష్ట్రంలో 13 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి ఈరోజు తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలోని యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు ధర్నా చేయడం జరిగింది దీనికి తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 13విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 1356 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులు, పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయడం జరిగింది కానీ యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని నేటి వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవటం బాధాకరమని ఆయనే ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్ డి ప్రసాద్, జేఏసీ కో కన్వీనర్ డాక్టర్ బి అనిల్ కుమార్, డాక్టర్ మధుకర్ రావు, డాక్టర్ వీణ, డాక్టర్ కల్పనా, లక్ష్మీ, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రీధర్ రావు, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ జిత్య, శశిధర్, డాక్టర్ బ్లెస్సీ ప్రియాంక, డాక్టర్ దామెర బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఈనెల 17న ఏకశిలా పార్కు వద్ద నిరసన దీక్ష

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్

నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రాష్ట్రంలో అన్ని యాజమాన్యాల గురుకుల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఈనెల 17న సోమవారం ఉదయం 10 గంటలకు ఏకశిలా పార్కు వద్ద నిరసన దీక్ష చేపట్టనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఏం సదాశివరెడ్డి, తాటికాయల కుమార్ , పెండెం రాజు, బద్దం వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. అన్ని గురుకులాల్లో బదిలీలు, పదోన్నతుల కౌన్సిలింగ్ షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని, పారిటీ స్కేల్స్ అమలు చేయాలని, గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులపై నగదు రహిత వైద్యం, మెడికల్ రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని, కేర్ టేకర్లను ప్రత్యేకంగా నియమించి ఉపాధ్యాయులను నైట్ డ్యూటీ లో నుంచి మినహాయించాలని, బాలురు, బాలికల పాఠశాలల్లోని మహిళా ఉపాధ్యాయులకు కంబైండ్ సీనియార్టీ వర్తింపజేయాలని, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్ పోస్టును గ్రేడ్‌వన్‌గా అప్గ్రేడ్ చేయాలని తదితర 26 రకాల డిమాండ్లపరిష్కారానికి చేపట్టనున్న నిరసన దీక్షకు అన్ని యాజమాన్యాల గురుకుల ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని చేయాలని పిలుపునిచ్చారు.

మార్కెట్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి

మంత్రి నిరంజన్‌కు బొమ్మినేని రవీందర్‌రెడ్డి వినతి



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్‌వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారులు, గుమ స్తాలు, రైతులు ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి కోరారు. తానా సభలు ముగించుకొని అమెరికా నుండి హైదరాబాద్‌కు వచ్చిన మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిలను శుక్రవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో చాంబర్‌ఆఫ్‌కామర్స్‌కు కేటాయించిన 35గుంటల భూమిలో ట్రేడ్ ప్రమోషన్‌సెంటర్ భవన నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని, కొత్త అడ్తి లైసెన్సులు జారీ, మార్కెట్ యార్డులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తగిన మౌలిక సదుపాయాలైన బెడ్స్, ఔషధములు, త్రాగునీటి వసతి, టాయిలెట్స్ సౌకర్యం కల్పించాలని, ఖరీదుదారులకు ఆఫీస్ కార్యకలాపాలు నిర్వహించుటకు మంజూరు చేసిన షట్టర్ల నిర్మాణపుటెండర్లను సత్వరమే ఫైనలైజ్ చేసి నిర్మాణ పనులు తదితర సమస్యలను వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు


ఈనెల 20న ఛలో ఎస్‌పీడీ ఆఫీసు



నవతెలంగాణ-వేలేరు

తెలంగాణ రాష్ట్రసమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు కేజీబీవీ, యూఆర్ ఎస్, సీఆర్పీ తదితర కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలుపరిష్కారానికి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జులై 20న ఛలో ఎస్పీడి ఆఫీసు విజయవంతానికి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు ఆధ్వర్యంలో జిల్లా బాధ్యులు వేలేరు కేజీబీవీ ముందు ఉపాధ్యాయులతో కలిసి శుక్రవారం కరపత్రం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో విద్యాశాఖ విఫలమైనందున ఈనెల 20న చలో ఎస్పీడి ఆఫీసు (స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆఫీసు) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర సమగ్రశిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు కెజిబివి, యూఆర్ఎస్, సిఆర్పి తదితర కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డి.నవీన్ కుమార్, టీఎస్ యుటిఎఫ్ వేలేరు మండల బాధ్యులు గడ్డి శ్రీనివాస్, అశోక్ కుటుంబరావు, రాజు, కేజీబీవీ సిబ్బంది, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి



నవతెలంగాణ-నర్సంపేట

కళాశాల హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైసాగణేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో సంఘీక సంక్షేమ, మహాత్మ జ్యోతిరామ్ పూలే, కస్తూర్బా, సావిత్రిబాయి పూలే, కేజీబీవీ, మైనా ర్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడం వల్ల అద్దెభవనాలలో విద్యార్థులు తీవ్ర ఇక్కట్లకు గురైతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కో గదిలో 25 మందికి పైగా విద్యార్థులు ఉండడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తె లిపారు. నర్సంపేటలోని సాంఘీక సంక్షేమ గురుకులం శిథిలావస్థకు చేరుకుంద న్నారు. వెంటనే ప్రభుత్వం కళాశాల గురుకులాలకు సొంత భవనాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్ మంలో ఎస్ఎఫ్ఐ పట్టణాధ్యక్షులు కొయ్యడి మోహన్, నాయకులు ప్రభు, కిరణ్, సురేష్, రంజిత్, కృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that **Sri.Gone Sathyanarayana S/o Narsaiah,** has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad, for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (3) days from today, failing which the loan amount will be sanctioned to **Sri.Gone Sathyanarayana S/o Narsaiah**, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the Plot No.1 & 29, admeasuring 433-32Sq.Yds or 362- 25Sq.Mtrs, in Sy.No's.122/E2, 125/D2, 123/E3 Part and 211 Part of 'Sukhibhava Adyah Township' situated at Shamirpet Village, Shamirpet Grampanchayat, Jangaon Mandal, Warangal District, Telangana State, and Bounded as follows:

NORTH : 21'Ft Wide Road **SOUTH** : 20'Ft Wide Road **EAST** : 40'Wide Road **WEST** : Plot No.2

**For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO**
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

PUBLIC NOTICE

The general public are hereby informed that **Smt. Battula Swaroopa, W/o B.Shiva Kumar**, has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad, for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to Smt. Battula Swaroopa, W/o B.Shiva Kumar, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the Open Plot No. 11 approved in KUDA Layout vide D.P. No. 11/2019 its Layout Permit No. 000004/LO/Plg/KUDA/2019, Dt: 02-03-2019 to an extent of 316.12 Sq.Yds or equivalent to 264.30 Sq.Mtrs covered by Sy. Nos. 228/B, 228/C, 228/D/1/1, 228/D/2, 228/E/1, 229/B, 229/C/, 229/D, 230/B/1, 230/C/2, 230/D/1/1, 230/E/1, 231/B, 231/C, 231/D/1, 228/C/1, 228/D/1/2, 228/D/3, 228/E/2, 229/A, 229/B/1, 229/C/3, 230/B/1/2, 230/B/2, 230/C, 230/C/4/2, 230/D, 230/D/1/2, 230/E/2, 231/C/1 and 231/D situated at Pamnoor Revenue Village, Ghanpur Station Mandal Jangaon District which is within Gram Panchayat limits of Pamnoor Village, and Bounded as follows:

NORTH : Plot No.32 **SOUTH** : Prop. 100'0 Wide Road **EAST** : Plot No. 12 **WEST** : Prop. 50'0 Wide Road

**For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO**
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

ఎంపీపీ జయశ్రీకి జీపీ కార్మికుల వినతి

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలో గత 9 రోజులుగాసమ్మె చేస్తున్నటువంటి గ్రామ పంచాయతీ సిబ్బంది మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డిని కలిసి వారి యొక్క డిమాండ్‌లకు సంబంధించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ సిబ్బంది యొక్క సమస్యలను తెలంగాణ తొలి మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్‌ఘన్పూర్ తాటికొండ రాజయ్య దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసంఘం అధ్యక్షుడు యాకుబ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన డీఎస్పీ సత్యనారాయణ

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తీర్థాల సత్యనారాయణ మర్యాదపూర్వకంగా ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌ను కలిశారు. 1995 ఎస్ఐగా విధులలో చేరిన తీర్థాల సత్యనారాయణ ములుగు ఘనపూర్, పర్వతగిరి, దుగ్గొండి, కేసముద్రం, నల్లబెల్లి, మహబూబాబాద్ టౌన్,జనగాంలో విధులు నిర్వహించారు. సీఐగా పదోన్నతి పొంది ములుగు, హన్మకొండ, మిల్స్ కాలనీ, చొప్పదండిలో విధులు నిర్వహించారు. ఆ తర్వాత డిఎస్పీగా పదోన్నతి పొంది కరీంనగర్ ట్రాఫిక్ విభాగంలో ఏసిపిగా నిర్వహించారు. ప్రస్తుతం మహబూబాబాద్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. మహబూబాబాద్ టౌన్ ఎస్సైగా బాధ్యతలు నిర్వహించిన తీర్థల సత్యనారాయణకు ఈ ప్రాంతానికి చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు వ్యాపార వర్గాలతో మంచి సంబంధాలు ఉన్నాయి.

బీజేపీ నాయకుడు కిడ్నాప్

నవతెలంగాణ-జనగామ



హైదరాబాద్ బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, రియల్ ఎస్టేట్ వ్యాపారి ముక్కెర తిరుపతిరెడ్డి కిడ్నాంకు గురయ్యాడు. హైదరాబాద్‌లోని అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ కిడ్నాప్ జరిగినట్లు భావిస్తున్నారు. తిరుపతిరెడ్డి భార్య సుజాత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం దుబ్బకుంటపల్లి గ్రామానికి చెందిన ముక్కెర తిరుపతి రెడ్డి ప్రస్తుతం బీజేపీలో యాక్టివ్ రోల్ పోషిస్తున్నాడు. జనగామ టిక్కెట్ రేసులో వున్నాడు. వృత్తి రీత్యా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న తిరుపతిరెడ్డి హైదరాబాద్‌లోని కుషాయిగూడలో కుటుంబంతో స్థిరపడ్డాడు. ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో అల్వాల్ తహసీల్దార్ కార్యాలయం సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు అతన్ని కిడ్నాప్ చేశారని తిరుపతిరెడ్డి భార్య సుజాత పోలీసులకు పిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే కొంతకాలంగా అల్వాల్ పాకాలకుంట పరిధిలో భూ వివాదం కొనసాగుతుంది. 5,929 గజాల స్థలం విషయంలో వివాదం కొనసాగుతుంది. భూ వివాదంలో ప్రత్యర్థులే కిడ్నాప్ చేసి ఉంటారని భార్య సుజాత అనుమానం వ్యక్తం చేస్తుంది. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా కొద్ది రోజుల క్రితం భూ వివాదంలో కిడ్నాప్ గురై హత్యకాబడ్డ రిటైర్డ్ ఎంపీడీఓ రామకృష్ణయ్య ప్రస్తుతం కిడ్నాపైన తిరుపతిరెడ్డి ఈ ఇద్దరూ ఒకే మండలానికి చెందిన వారు కావడంతో ఈ కిడ్నాప్ వ్యవహారం ప్రాధాన్యత సంతరించుకుంది.

కిడ్నాపర్ల చెర నుండి క్షేమంగా బయటపడాలి

ఆలింపూర్ గ్రామ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని ఆలింపూర్ గ్రామ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ కార్యకర్త ముక్కెర తిరుపతి రెడ్డి తన సేవా కార్యక్రమాలతో నియోజిక వర్గంలో మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారు. బచన్నపెట మండల ప్రజలు రిటైర్డ్ ఎంపీడీవో రామకృష్ణయ్య కిడ్నాప్, హత్య విషయం నుండి తేరుకోక ముందే తిరుపతి రెడ్డి కిడ్నాప్ కావడం ఆందోళన కలిగిస్తుంది కిడ్నాపర్ల ఎంతటి వారైనా వారి చెర నుండి క్షేమంగా విడిపించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఉందన్నారు.

17న కార్మిక సంఘాల ఉమ్మడి జిల్లా సదస్సు

నవతెలంగాణ-మహబూబాబాద్



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా అఖిల భారత కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ జయప్రదం కోసం ఈ నెల 17న జిల్లా కేంద్రంలో జగన్నాథం భవనంలో ఉమ్మడి జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శ్రావణ్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శులు బిల్లకంటి సూర్యనారాయణ, హెచ్.లింగన్న, జిల్లా అధ్యక్షులు ఎస్.కె. మదార్ తెలిపారు. సిఐటియు కార్యాలయంలో శుక్రవారం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన సిఐటియు, ఏఐటియుసి, మూడు ఐఎఫ్టియు సంఘాల ఉమ్మడి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా మార్చడం కోసం కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్‌లను తెచ్చిందని విమర్శించారు. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న కార్మికులుకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించడానికి బిజెపి సర్కార్‌కి చేతులు రావడంలేదని విమర్శించారు. అంగన్వాడీ, ఆశా, ఐకేపీ వివోఎ, మధ్యాహ్నం భోజనం వంటి స్కీం వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, రాష్ట్రంలో విడుదల చేసిన ఐదు కనీస వేతనాల జీవోలను అమలు చేయాలని, మిగిలిన షెడ్యూల్ పరిశ్రమల్లో జీవోలు విడుదల చేయాలని తదితర డిమాండ్లతో క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకోవడం కోసం కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా ఆగస్టు నెలలో ఆందోళనలు నిర్వహించనున్నాయని తెలిపారు.అందులో భాగంగానే ఈనెల 17న జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఆయా కార్మిక సంఘాల జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, వెలుగు శ్రావణ్, పర్వత కోటేష్, పి.యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ



గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కోరుతూ గ్రామపంచాయతీ సిబ్బంది శుక్రవారం గిరిజన దర్బార్‌కు హాజరైన ఐటిడిఏ వివో అంకిత్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించాలని కోరారు. జీవో నెంబర్ 51 రద్దుచేసి ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని, 19 వేల రూపాయలను కనీస వేతనంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది రమేష్, సాంబయ్య, శంకర్, యాకయ్య, వెంకన్న, వేణు, సుమన్, రమణయ్య రవి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రానికి చెందిన బోయిని వరంగల్ వీరస్వామి అకాల మరణానికి చింతిస్తూ వారి యొక్క కుటుంబాన్ని శుక్రవారం కల్లుగీత కార్మిక యువజన సంఘం పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి యొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్దమనిషి బోయిని మల్లేశం, పులకరం స్వామి, ఎడ్ల రాజు, ఎడ్ల వసంత్,ఎడ్ల శ్రీను, బోయిని రాజు,ఎడ్ల యాకూబ్, బోయిని శివ క్రిష్ణ, పులకరం యాకయ్య టెంట్, రాగుల యాదగిరి, బోయిని లక్ష్మణ్,బోయిని మైసయ్య, వద్ది సత్యనారాయణ, బోయిని కుమార్, బోయిని సత్యనారాయణ, గంగదేవి అనిల్, ఆకుల నాగరాజు, పులకరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం



లింగాలఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన జనగాం వాని గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో హైదరాబాద్‌లో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. శుక్రవారం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి 2,50,000 రూపాయలు ఎల్ఓసీ కాపీని వారి భర్త జనగాం నరేష్‌కి అందజేశారు.

ఘనంగా చండిక అమ్మవారికి పంచామృత అభిషేకం

నవతెలంగాణ-పాలకుర్తి

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయంభు శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయములో శుక్రవారం ఆలయ అధికారులు శ్రీ చండికాదేవికి శ్రీసూక్త విదానేన పంచామృతా అభిషేకం, పట్టువస్త్రాలు, సుగంధ ద్రవ్యలతో విశేష అలంకరణ,శ్రీ లలితా సహస్రనామ పారాయణం నీరాజన మంత్ర పుష్పములు తీర్థ ప్రసాద వితరణ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మంత్రులతో ఆశీర్వాదం తీసుకున్న సంపత్

నవతెలంగాణ-లింగాలఘనపురం



హైదరాబాద్‌లో మండలంలోని వనపర్తి గ్రామానికి చెందిన సెవెళ్లి సంపత్ జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ని, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దయాకరరావులను కలిసి శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సెవెళ్లి సంపత్ ఆశీర్వాదాలు తీసుకున్నారు.

పెరిగిన ధరలతో నిర్వాహకుల అవస్థలు

నెల నెలా వేతనాలు రాక ఇబ్బందులు - అప్పులు చేసి వండిపెడుతున్న వైనం - పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-నరసింహులపేట



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పోషకాహారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు నెలనెలా బిల్లులు రాకపోకవడంతో అప్పుల్లో కూరుకుపోయి అవస్థలు పడుతున్నారు. సకాలంలో బిల్లులు అందక వారి పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది. మూడునెలలుగాఏజెన్సీలకు బిల్లులు అందడం లేదు. ఏడు నెలల నుండి కోడిగుడ్ల బిల్లులు రావడం లేదు. మరో వైపు నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. మధ్యాహ్న భోజనం నిర్వాహకులు అప్పు చేసి విద్యార్థులకు భోజనం అందిస్తున్నారు. పలు పాఠశాలల్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందడం లేదని విద్యార్థులు వాపోతున్నారు.

అమలవుతున్న తీరు...

మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు 47 ఉన్నాయి. ఈ పాఠశాలల్లో దాదాపు 8 వేల మంది విద్యార్థులు విద్యన భ్యసిస్తున్నారు. వీరందరికి మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులు మధ్యాహ్న భోజనాన్ని వండిపెడుతున్నారు. ఇందుకు ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి స్లాబ్ రేటు ప్రకారం బిల్లులు చెల్లిస్తోంది. 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు ఒక్కోవిద్యార్థికి రూ. 4.97, 6 నుంచి 8వ తరగతి విద్యార్థికి రూ. 7.45, 9 నుంచి 10 తరగతి విద్యా ర్థికి రూ. 9.45 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు ప్రభుత్వం బియ్యం మాత్రమే సరఫరా చేస్తుంది. కూరగాయలు, పప్పులు, వంట నూనె, గ్యాస్‌తో ఇతర వంట సామగ్రి ఏజెన్సీ నిర్వాహకులే సమకూర్చుకోవాలి. వీరికి సకాలంలో బిల్లులు అందకపోవడంతో నానా ఇబ్బం దులు పడుతున్నారు. కిరాణ దుకాణాల్లో అప్పులు పేరుకుపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు.

అందని బిల్లులతో లోపిస్తున్న నాణ్యత...

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీల నిర్వాహకులకు ప్రభుత్వం నెలనెలా బిల్లులు అందించకపోవడంతో అప్పుల్లో కూరుకుపోతున్నారు. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో భోజనం తయారీలో నాణ్యత లోపిస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు బిల్లు లు చెల్లించాలని జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సరుకులు, కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీలు ప్రభుత్వం చెల్లిస్తున్న వాటికి సరిపో వడం లేదని నిర్వాహకులు పేర్కొంటున్నారు. మెనూ ప్రకారం వారంలో మూడు సార్లు కోడిగుడ్లను అందించాలి. ప్రస్తుతం కోడిగుడ్ల ధరలకు రెక్కలు రావడంతో ఏజెన్సీల నిర్వాహకులు సతమతమవుతున్నారు. ప్రభుత్వం ఒక కోడిగుడ్డుకు రూ. 4 చెల్లిస్తుంది. కాగా మార్కెట్‌లో రూ. 6 పలుకుతుంది. అలాగే కూరగాయల ధరలు చుక్కలనంటాయి. పది రోజుల వ్యవధిలో టమాట కిలో రూ. 100కు చేరింది. ఓ వైపు మధ్యాహ్న భోజన బిల్లులు రాకపోవడం, కోడిగుడ్ల బిల్లులు ఏడు నెలల నుండి. సుమారు నాలుగు లక్షల ఎనభై వేల రూపాయలు బకాయి. వంట బిల్లులు మూడు నెలల నుండి సుమారు 24 లక్షల రూపాయలు బకాయి ఉన్నాయి. అదే విధంగా వంట వండేవారికి వేతనాలు అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అప్పు చేసి భోజనం పెడుతున్నాం :
సులోచన, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు

ప్రభుత్వం మధ్యాహ్న భోజనానికి సంబంధించి బిల్లులు అందించకపోవడంతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ప్రభుత్వం కేవలం బియ్యం మాత్రమే సరఫరా చేస్తుంది. మిగితా సరకులు కిరాణా షాపుల్లో కొనుగోలు చేస్తూ అప్పుల పాలువుతున్నాం. ప్రభుత్వం ఒక కోడిగుడ్డుకు రూ. 4 ఇస్తుంది. బయట రూ. 6 ధర ఉంది. కూరగాయలు ధరలు పెరగడంతో మరింత ఇబ్బందులు పడుతున్నాం. అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదు.భోజనం వండే వారికి రూ.వెయ్యి అందడం లేదు. ప్రభుత్వం కోడిగుడ్లు,వంట సరుకులను సరఫరా చేయాలి.

మధ్యాహ్న భోజన బిల్లులు అందిస్తాం :
మండల ఇన్చార్జి ఎంఈఓ రాములు

మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బిల్లుల విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాం. త్వరలోనే బిల్లులు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం చేస్తాం





డాక్టర్ మురళి నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మురళి నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయన సత్య పాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలిపి వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామాలలో ఎన్నో రకాలైన పనులను నిర్వహిస్తుందన్నారు. ఈ మధ్యలో కరోనా వచ్చినప్పుడు వాళ్ళ ప్రాణాలను పక్కనపెట్టి గ్రామాలలోని ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఇండ్ల ముందు శుభ్రం చేసి ప్రతి ఇంటిలో శానిటైజర్ చేసి గ్రామాలను ప్రజలను కాపాడేదాంట్లో గ్రామపంచాయతీ సిబ్బంది ముందు ఉందన్నారు. గొప్పలు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలు ఎందుకు పరిష్కరించడం లేదని వారిని చిన్న చూపు చూస్తే సహించేది లేదన్నారు. వీరు గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేస్తూ ఎలక్ట్రిషన్ వీధి లైట్లు ప్రజలు చీకట్లో ఉండకుండా వారు విధులు నిర్వహిస్తున్నారని దీంతో పాటు వాటర్ మేలు ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రతిరోజు ప్రతి వాడకు సప్లై చేసేదాంట్లో గ్రామపంచాయతీ సిబ్బంది ముందు ఉండి ప్రజలు కాపాడుతుందని, వారిని గుర్తించకపోవడం బాధాకరమన్నారు. తక్షణమే ప్రభుత్వం అధికారులు స్పందించి గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ప్రతి సిబ్బంది సమస్యను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. లేనియెడల ప్రభుత్వంపై తిరగబడక తప్పదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కోసం లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోగుల అశోక్ యాదవ్, నాయకులు ఇట్టే దేవేందర్ రెడ్డి, బండారి మల్లయ్య, భాస్కర్, వీరభద్రం, రాజేష్, శ్రీనివాస్, సుధాకర్, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : మండల కేంద్రంలో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శుక్రవారం నాటికి తొమ్మిది రోజుకు చేరింది. మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు గత తొమ్మిది రోజులుగా మండల కేంద్రంలో సమ్మె చేసుకుంటే కనీసం ప్రభుత్వం పట్టించుకోవడంలేదని కార్మికుల ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో బాధ్యులు బత్తుల వెంకటయ్య, ఎలిసాల సత్యనారాయణ, పాశం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మండలంలోని గ్రాపంచాయతీ ఉద్యోగుల రిలేనిరాహార దీక్షలో తొమ్మిదో రోజు కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపడం జరిగింది. దీనికి సంఘీభావంగా చాగంటి కిషన్, శ్రీధర్ ,జయరాజ్ సంఘీభావం తెలిపారు. దీక్షలో అల్లం సురేష్,దుర్గం ఏసు, మైదం పవన్, సుంచు వెంకన్న, తాళ్ల వెంకన్న, సుంచు శ్రావణ్,లింగాడపు యాకయ్య, పోలేపాక యాకమ్మ,వంతడుపుల లలిత, సింగారపు యాకమ్మ, మండల అధ్యక్షులు జాటోత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

అకాడమీకి సెలక్షన్ అయిన సుమన్‌కు సన్మానం

నవతెలంగాణ-నరసింహులపేట



హైదరాబాదులోని సాయి ఎక్సీలేన్స్ అకాడమీకి సెలక్షన్ అయిన సుమన్ అనే స్టూడెంట్‌కి శాలువాతో సత్కరించి అలాగే కొంత ఆర్థికసాయం చేసిన కబడ్డీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ, మహబూబాబాద్ జిల్లా సెక్రటరీ తోట సురేష్ శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సుమనుకు సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు టేకులు యాదగిరి రెడ్డి, మండల సీనియర్ క్రీడాకారులు మండల నాయకులు కోచ్ భరత్ ప్లేయర్స్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మెరుగు శంకర్ గౌడ్, సత్తిరెడ్డి, కొమ్ములవంచ గ్రామ పార్టీ అధ్యక్షులు పటేల్ రామన్న గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్ మైనార్టీ గురుకుల పాఠశాల సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహబూబాబాద్



డోర్నకల్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుగులో సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబాబాద్‌లో మైనార్టీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రంజిత్ కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. డోర్నకల్‌లో ఉన్న పాఠశాలలో కనీస సౌకర్యాలు లేవని ఆ పాఠశాలను కొరివి మండల కేంద్రానికి తరలించాలని కోరారు. డోర్నకల్‌లో సొంత భవనం లేనందున కురవి మండల కేంద్రంలో భవనాన్ని కిరాయికి తీసుకొని కొన్ని సంవత్సరాలుగా నడిపిస్తున్నారు.ఈ విద్యా సంవత్సరం డోర్నకల్లో పాడుబడ్డ ప్రవేటు స్కూల్‌ను హాస్టల్‌కు కిరాయి తీసుకొని నడిపిస్తున్నారు. అందులో పిల్లలకు నీటి సౌకర్యం లేక మున్సిపాలిటీ ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నారు. ఆనీరు సుమారుగా 400 మంది పిల్లలకు సరిపోక పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అలాగే హాస్టల్ ప్రాంగణంలో పశువులు కట్టివేయడం, గడ్డి వాములు పెట్టారు. ప్రాంగణంలో మొత్తం పచ్చి గడ్డి మొలిచి అందులో పుట్టలు నుండి పాములు,తేళ్లు హాస్టల్లోకి రావడం పిల్లలు భయపడుతున్నారన్నారు. హాస్టల్ కాంపౌండ్ ఎత్తు లేక, హాస్టల్ పక్కనే బెల్టుషాపులు ఉండడం వలన బయటి వ్యక్తులు మందు తాగి గొడలు దూకుతున్నారన్నారు. అలాగే టీచర్లను కూడా తాగుబోతులు ఇబ్బంది పెట్టారని, పిల్లలకు మరుగు దొడ్లు కూడా హాస్టల్‌లో కాకుండా దూరంగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా జాయింట్ సెక్రటరీ సింహాద్రి, జిల్లా కమిటీ సభ్యులు కదరి ప్రవీణ్, పట్టణ నాయకులు రాజేష్, లక్ష్మణ్, నితిన్ పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని చిన్న ఎల్లాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని హాము తండాలో సమీప బంధువులు బానోత్ వర్జన్ నిన్న మృతి చెందగా శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మర్రిమిట్ట గ్రామానికి చెందిన భారాస నాయకులు బెల్లం వీరభద్ర ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, ఎల్లాపురం సర్పంచ్ బాలు, ఎంపిటిసి బోడ కవిత భాస్కర్, సర్పంచుల పూర్వం అధ్యక్షులు ముక్క లక్ష్మణ్ రావు, బిఆర్ఎస్ నాయకులు శోభన్ రెడ్డి, కుమార్ స్వామి, మన్మోహన్ రెడ్డి, యస్పాల్, యాకయ్య, నాగరాజు, భారాస నాయకులు తదితరులు ఉన్నారు.

పాత పెన్షన్ సాధనకై సంకల్పయాత్ర

నవతెలంగాణ-నరసింహులపేట



పెన్షన్ సాధన ఈనెల 16 నుంచి సంకల్ప రథయాత్ర పడుతున్నట్లు చేపట్టిన బస్ యాత్రకు మద్దతుగా మండల కేంద్రములో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పిఆర్ టివిటిఎస్ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ తెలిపారు శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగులకు సిపిఎస్.విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ సీపీఎస్ఇయూ చేపట్టిన బస్సు యాత్రకు పూర్తి మద్దతు తెలుపుతూ అధిక సంఖ్యలో ఉపాధ్యాయ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్ పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ, జెడ్పిఎస్ఎస్ నరసింహులపేట ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండ్రెడ్డి శ్రీనివాస్,నట్టె శేఖర్, శ్రీను, వెంకట్ రెడ్డి, వీటిఏఫ్ వెంకటేశ్వర్లు ఇతర ఉపాధ్యాయ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

కళాశాల వసతి గృహ నూతన నిర్మాణం చేపట్టాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేలోత్ సాయికుమార్

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర వసతిగహం పూర్తిగా శిథిలమైందని దానికోసం నూతన భవనం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేలోతు సాయికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఐటీడీఏ పీఓ అంకిత్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం విద్యా రంగంలో మొట్టమొదటి స్థానంలో ఉందని చెప్తున్న కేసీఆర్‌కు తన మనవడు ఇటీవల చెప్పిన వాక్యలను గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కళాశాల వసతిగృహం శిథిలావస్థకు చేరుకుందని వానొస్తే వలవల... గాలి వస్తే గలగల... అన్నట్టుగా హాస్టల్ భవనం ఉందని విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సుమారు 50 సంవత్సరాలు క్రితం కట్టిన బిల్డింగ్ కూలిపోయే ప్రమాదం ఉందని వెంటనే దాన్ని తొలగించి నూతన భవనం ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా సంక్షేమ హాస్టల్లో సమస్యలు పేరుకుపోయాయని నూతనంగా వచ్చే విద్యార్థులు అవి కష్టంగా మారాయని తక్షణమే సంక్షేమ హాస్టలలో సమస్యలు పరిష్కరించాలని ఐటీడీఏ పీఓను కోరారు. డిప్యూటేషన్ను రద్దుచేసి స్థానికేతర వార్డెన్‌లను తొలగించాలని కోరారు. ఏళ్ల తరబడి ఒకే హాస్టల్లో వార్డెన్లుగా ఉన్నారని వారిని ట్రాన్స్ఫర్ చేసి కొత్త వార్డెన్‌లను నియమించాలని డిమాండ్ చేశారు. గురుకులాలకు సొంత భవనం కేటాయించి గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజేష్, వినయ్ వరుణ్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



మైనార్టీల ఉచిత శిక్షణకు గడువు పొడగింపు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్ మైనార్టీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2024లో నిర్వహించే యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ కం మేయిన్స్ పరీక్ష కొరకు మైనార్టీలకు నిర్వహించే ఉచిత కోచింగ్ కోసం ధరఖాస్తు గడువును ఈ నెల 23 వరకు పొడిగించినట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఇస్మాయిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన డిగ్రీ పూర్తి చేసిన మైనార్టీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఆగస్టు 6న నిర్వహించనున్నట్లు, వివరాలకు జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కీంలో ఒకే విధానం ఉండాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బెస్ట్ అవైలబుల్ స్కీంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకటే విధానం పాటించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసారపు కరుణాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కీంలో జనగామ జిల్లాలో రెండు, మూడు రకాల ప్రకటనలు విడుదల చేసిఇప్పుడు సెప్టెంబర్‌లో జన్మించిన వారికి మాత్రమే అవకాశం ఇవ్వడం వల్ల ఆగస్టు, జూలై నెలల్లో జన్మించిన వారు అర్హత కోల్పోతున్నారన్నారు. 53 సీట్లకుగాను 40 మాత్రమే ధరఖాస్తులు వచ్చినందున కలెక్టర్ మిగిలిన 13 సీట్లను నింపేందుకు ఆగస్టు, జూలై నెలలో పుట్టిన వారికి కూడా అవకాశం కల్పించేందుకు తేదీలను పొడిగించాలని కోరారు.

ఈనెల 18న గ్రంథాలయ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఈనెల 18న నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టి శ్రీలత నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 18వ తేదీన ఉదయం 11:30 గంటలకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సర్వసభ్య సమావేశానికి సంబంధిత కమిటీ సభ్యులు అధికారులు ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనవలసినదిగా తెలియజేశారు.

దళిత జర్నలిస్టులకు 'దళిత బంధు' ఇవ్వాలి

ఎంజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు సోమన్న

నవతెలంగాణ-పెద్దవంగర



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'దళిత బంధు' పథకాన్ని వర్కింగ్ దళిత జర్నలిస్టులు అందరికీ ఇవ్వాలని మాదిగ జర్నలిస్టు ఫోరం పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు ఎడవల్లి సోమన్న, ప్రధాన కార్యదర్శి మాచర్ల పరమేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో శుక్రవారం నియోజకవర్గ మాదిగ జర్నలిస్టుల ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్ష -ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన వారు మాట్లాడుతూ దళితుల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధులో ప్రత్యేక కోటా కేటాయించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం దళిత జర్నలిస్టులందరికీ దళిత బంధు పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ పథకాల అమలులో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఎలాంటి జీతభత్యాలు లేకుండా, ప్రభుత్వం నుండి సరైన ప్రోత్సాహం లేక దళిత జర్నలిస్టు కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, దళిత జర్నలిస్టులకు చేయూతను అందించాలన్నారు. దళిత జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలని, జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎంజేఎఫ్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక...

పాలకుర్తి నియోజకవర్గ మాదిగ జర్నలిస్టు ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎడవల్లి సోమన్న, ఉపాధ్యక్షుడిగా సుంకరి ఓంకార్, ప్రధాన కార్యదర్శిగా మాచర్ల పరమేశ్వర్, సంయుక్త కార్యదర్శిగా భాషిపాక ఎల్లేష్, కోశాధికారిగా చెరిపల్లి అశోక్, సలహాదారులుగా బండిపెల్లి మధు, ఐతే మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా యాసారపు భాస్కర్, గ్యారే సందీప్, తీగల ఉపేందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్‌లో...
స్టేట్ టాపర్లుగా నిలిచిన సెయింట్ పాల్స్ విద్యార్థులు

నవతెలంగాణ-జనగామ



2022 23 విద్యా సంవత్సరానికి గాను ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ సంస్థ వారు జాతీయస్థాయిలో ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్, ఇంటర్నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలు నిర్వహించగా స్థానిక సెయింట్ పాల్స్ హై స్కూల్ విద్యార్థులు స్టేట్ టాపర్లుగా నిలిచారు. అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకు చెందిన విద్యార్థులు జి.వెంకటేష్, ఏం.నవ్య, జి .శశికాంత్‌లు స్టేట్ టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ ఎన్ మరియు జోసెఫ్ విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్, క్యాష్ ప్రైజ్‌లను అందజేశారు. స్టేట్ టాపర్లుగా రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులు మోకు ఉపేందర్ రెడ్డి, జి.శ్రీకాంత్ కుమార్‌లను వెస్ట్ టీచర్లుగా, ఎస్ జోసెఫ్ బెస్ట్ ప్రిన్సిపాల్‌గా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జోసెఫ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అత్యుత్తమ ప్రతిభను ఘనపరిచి ఉన్నత స్థానాలను పొందాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థులు పాల్గొన్నారు. అవార్డును అందజేసి సన్మానించారు.

మన్మధరావు మృత దేహానికి ఘన నివాళి

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రానికి చెందిన వాసిరెడ్డి మన్మధరావు అనారోగ్యంతో శుక్రవారం మరణించడంతో వారి పార్థివ దేహానికి మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ ఘనంగా నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కొల్లా వేంకటేశ్వర్లు, కొల్లా హరినాథ్ బాబు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరచారిని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఉద్యమకారుడు, భారాస నాయకులు మహేశ్వర చారి రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పరామర్శించారు. బిచ్య నాయక్ తండా గ్రామానికి చెందిన భారాస నాయకులు ధారవత్ రవి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, గ్రామానికి చెందిన భారాస నాయకులు భాషా అనారోగ్యంతో బాధపడుతుండగా ఇంటికి వెళ్లి మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ పరామర్శించారు. ఆయన వెంట కేసముద్రం జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మాదారపు సత్యనారాయణ రావు, కేసంద్రం టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు నజీర్ అహ్మద్, నాయకులు బండారు గోపీనాథ్ ,ఉద్యమకారుడు తరాల సంపత్, అల్లి బీరయ్య, ఎసల్ల రాజు, బండారు వెంకన్న నాగిరెడ్డి, పర్కాల వెంకన్న, బండారు రాజకుమార్, పోరెడ్డి రవీందర్ రెడ్డి, పాయిరాల శరత్ యాదవ్, ఎర్రుల స్వామి, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మాణం చేయాలి

ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్

నవతెలంగాణ-నర్సంపేట

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మాణం చేయాల ని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. శుక్రవారం కళాశాలను సందర్శించి మాట్లాడారు. కళాశాలలో 400 మంది విద్యార్థులు చదువుతున్నారని ఉన్న కళాశాల శిథిలావస్థకు చేరుకొందన్నారు. మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయాలు లేకు విద్యార్థులు తీవ్రఇబ్బందుల పాలవు తున్నారన్నారు. కళాశాలకు స్కావెంజర్‌లు లేకపోవ డంవల్ల చెత్తచెదారం పేరుకపోయిప్రాంగణమంతా అపరిశుభ్రంగా నెలకొంద న్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, భూషణ్, రవీందర్, చరణ్, తేజ, వినయ్, రోహిత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంటేనే రోగాలకు దూరం

మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్

నవతెలంగాణ-నర్సంపేట

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగాఉంటే సీజనల్‌వ్యాధులు దరి చేరవని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్ అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే కా ర్యక్రమంలో చైర్‌పర్సన్ రజనీ, వెంకటస్వామి ఇంటి ఆవరణం లోని పూల కుండిలలోని నీటిని, టైర్‌లో నిల్వ ఉన్న నీటీని తొలగించారు. నిరుపయో గమైన వస్తువులలో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు పెరగి డెంగ్యూ, మలే రియా, చికెన్‌గునియా వంటి విషపూరిత జ్వరాలు వచ్చే అవకాశం ఉంద న్నారు. శానిటేషన్ సిబ్బంది నీటి నిల్వ ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేశారు. కార్యక్రమంలో కమిషనర్ నాయిని వెంకటస్వామి, శానిటర్ ఇన్స్‌పెక్టర్ బీ.నాగరాజు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

అంతిమ దశకు ఎస్సీ వర్గీకరణ ఉద్యమం

ఎంఎస్‌పి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంద రాజు

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఎస్సీ వర్గీకరణ అంతిమ దశకు చేరిందని ఇలాంటి తరుణంలో మాదిగలు, మాదిగ ఉప కులాలు ఐక్యమత్యంగా ముందు కెళ్లాలని మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా ఇన్చార్జి మందరాజు అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ 18వ డివిజన్‌లోని ప్రతాప్ నగర్ లో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ కట్లరాజశేఖర్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించగా మంద రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెలలో హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చారని దానిని అమలు చేయించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాబోయే రెండుమూడు నెలల్లో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు ఉన్నందున ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే ఈ మహాసభకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి నర్సంపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇంచార్జీలు కల్లపల్లి ప్రణయ్ దీప్, ఈర్ల కుమార్ ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ జన్ను మధుకర్, మెట్టుపల్లి రాధిక, తడుగుల విజయ్, గోలి సుధాకర్, గజ్జి రాజు, ఇనుముల పూర్ణయ్య, బాబు, రాజు యాదవ్, గోపాల్, మల్లన్న, రాజు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలో బీఆర్ఎస్‌ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలి అని సోషల్ మీడియా మండల కన్వీనర్ బొట్ల మధు అన్నారు. మండలం లోని చెరువు కొమ్ముతండాలో శుక్రవారం మండల సోషల్ మీడియా కన్వీనర్ బొట్లు మధు ఆధ్వర్యంలో సోషల్ మీడియా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు స్థానిక సర్పంచ్ ధరావత్ దేశి రామ్, మండల సోషల్ మీడియా నాయకులు దబ్బెట నరేష్, రాపాక శేఖర్, ఉపసర్పంచ్ బాలాజీ, సీనియర్ నాయకులు సపోవత్ రమేష్ యూత్ నాయకులు భానోత్ శ్రీనివాస్, ధరావత్ శ్రీకాంత్, నరేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి యువకుల సన్మానం

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట ఎస్సైగా విధులు నిర్వర్తించిన ఇమ్మడి వీరభద్రరావు పర్వతగిరి ఎస్సైగా బదిలీపై వెళ్తుండడంతో శుక్రవారం పెద్దకోడేపాక గ్రామానికి చెందిన అబ్బు ప్రకాష్‌రెడ్డి యువసైన్యం యూత్‌సభ్యులు ఎస్సైని శాలువా, ఫోటోతో సత్కరించారు. శాయంపేట ఎస్సైగా తనకంటూ ఒక ఒరవాడిని సష్టించుకుని, ప్రజల మనసుల్లో సుస్థిరమైన స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. పనిచేసే ప్రతిచోట మంచి పేరు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.

విద్యుత్ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం ఏనుగల్లు గ్రామంలోని విద్యుత్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు సదస్సును ఈనెల 15 న నిర్వహించనున్న విద్యుత్ వినియోగదారుల సదస్సును సద్వినియోగం చేసుకోవాలి అని టీఎస్ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ఎన్.వి వేణుగోపాల చారి శుక్రవారం తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్ల మార్చటం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు స్వీకరించబడునన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చైర్‌పర్సన్ ఎన్వి.వేణుగోపాలచారి, కే.తిరుమల్‌రావు టెక్నికల్ పర్సన్, ఆర్.చరణ్‌దాస్, ఎస్.నరేందర్ తెలిపారు.

ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కంఠాత్మకూర్ రైతు వేదికలో సర్పంచ్ రేకులు సతీష్ ఆధ్వర్యంలో ఆయిల్ పాం సాగుపై రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో జ్యోతి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగులుడులతో పాటు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలు ఎకరానికి 57నాటుకోవచ్చన్నారు. మొక్కలు నాటిన 3 ఏళ్ల నుండి కాత ప్రారంభమై 30ఏళ్ల వరకు పంట దిగుబడి వస్తుందన్నారు. ఒక ఎకరానికి ఒక సంవత్సరానికి దాదాపుగా 10 టన్నుల పంట దిగుబడి తద్వారా 80 వేల నుండి లక్ష రూపాయల ఆదాయం పొందుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు బంధు కో-ఆర్డినేటర్ వెంకటరామ్‌రెడ్డి, భాస్కర్, రవీందర్, దశరథ రెడ్డి, రాం చంద్రారెడ్డి, శివ, కౌకొండ, సర్వాపూర్, ధర్మారం, రామకష్ణా పురం, కంఠాత్మకూర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్

నవతెలంగాణ-శాయంపేట



మండల పరిధిలోని గ్రామాల్లోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న విద్యరంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ క్యాంపు కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని శ్రీకాంత్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్నటువంటి కొన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో తాగునీరు, మరుగుదొడ్లు లేవన్నారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వ స్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్,జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనపథకం అమలు చేయాలన్నారు.రెగ్యులర్ ఎంఈఓను నియమించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకా రం కూడా సరిగా భోజనం పెట్టడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజ ర్స్‌ను యథావిధిగా వీధిలోకి తీసుకోవాలనీ,ప్రభుత్వపాఠశాలలో చదివే విద్యా ర్థులకు పూర్తిగా యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు అందలేదన్నారు. విద్యా సంస్థలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జడ్పీ చైర్‌పర్సన్‌ను శ్రీకాంత్ కోరారు. దీనిపై జడ్పీ చైర్ పర్సన్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

గిరిజన వసతి గృహాల ఆహార పదార్థాల పరిశీలన

నవతెలంగాణ-నర్సంపేట



గిరిజనవసతి గృహాలకు సరఫరా చేయనున్న ఆహార పదార్థాల నాణ్యతను అధికారులు పరిశీలించారు. శుక్రవారం పట్టణంలోని జీసీసీ గోదాములో ఆహార పదార్థాలను మహబూబాబాద్, వరంగల్ జిల్లాల ఏటీడీవో ఆర్.భాస్కర్, ఏసీఎంవో బీ.ఈరులాల్, హెచ్‌డబ్ల్యూవో ఏ.కర్ణాకర్, బీ.వీరన్న, బీ.దేవేందర్ బృందం సందర్శించి నాణ్యత ప్రమాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ ఏజన్సీల ద్వారా 47 రకాల నాణ్యమైన ఆహార పదార్థాలను జీసీసీకి దిగుమతి చేసుకొని గురుకులాలకు, హాస్టళ్లకు సరఫరా చేస్తున్నామని మేనేజర్ కే.సమ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా జీసీసీ గోదాము క్లర్కు బీ.బాలరాతి పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటరు జాబితా రూపకల్పన

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



నవతెలంగాణ-వరంగల్

జిల్లాలో డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపకల్పన పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.శుక్రవారం హైద రాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్ని కలపై సమీక్షా సమావేశం 2023 అవగాహన, ఈవీఎంలు, వీవీ ప్యాట్ ల ఉపయోగం కోసం డిజిటల్ బ్రెటీచ్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ రెండవ విడత ఓటర్ జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల ముందు, మనకు వచ్చిన ప్రతి దరఖాస్తు స్క్రూటినీ పూర్తి చేయాలని, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరా లను క్షేత్రస్థాయిలో మరోసారి ధవీకరణ పూర్తి చేయాలని, ఇంటికి 6 కంటే అధికంగా ఉన్న ఓటర్ల వివరాల ధవీకరణను పూర్తి చేయాలని తెలిపారు. ఓటరు జాబితా నుంచి పెద్దఎత్తున ఓటర్ల వివరాలు తొలగించిన నేపథ్యంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని, ఫోటో సిమిలర్ ఎంట్రీ, డబుల్ ఎంట్రీ తొలగించాలన్నారు. జిల్లాలో ఇంటింటి సర్వే నేపథ్యంలో వచ్చిన దరఖాస్తులు, ఆన్‌లైన్ ద్వారా ఫారం 6, ఫారం 7, ఫారం 8 క్రింద వచ్చిన దరఖాస్తులను జూలై 27 నాటికి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద భారత ఎన్నికల సంఘం నిర్దేశాల మేరకు ఎన్నికల నిర్వ హణ కోసం అవసరమైన అన్ని మౌళిక వసతులు ఉండాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపుల ఏర్పాటు, లైటింగ్, త్రాగునీరు, అవసరమైన ఫర్నీచర్, పురుషులకు, స్త్రీలకు ప్రత్యేకంగా టాయిలెట్లు, ఇతర సదుపాయాలు ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. ఓటర్ల సంఖ్య ఎక్కువ ఉంటే నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం రూపొందించిన జిల్లా ఎన్నికల ప్రణాళికను సమర్పించాలని సూ చించారు. జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవ ర్గం వారిగా ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బంది అందుబాటులో ఉన్న సిబ్బంది, వారికి శిక్షణ తదితర అంశాలతో సంపూర్ణ సమాచారంతో ప్రణా ళిక రూపొందించాలని తెలిపారు. జిల్లాలో జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం ఏర్పాటు చేయా లని పేర్కొన్నారు.

ప్రతి నియోజకవర్గ పరిధిలో ఈవిఎం, వివిప్యాట్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశం నుంచి జూలై 28నుంచి స్వీప్ కార్యక్రమాలు విస్తతం చేయాలని, స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై రాజకీయపార్టీలకు సమాచారం అందించాలని అన్నారు. సరిగ్గా పని చేస్తున్న ఈవీఎం, వీవీ ప్యాట్ యంత్రాల వివరాలు రాజకీయ పార్టీలకు ఇవ్వాల ని, ఈవీఎం, వీవీ ప్యాట్ యంత్రాలు ఉండే స్ట్రాంగ్ రూంకు మంచి భద్రత కల్పించాలని, ఫైర్ ప్రమాదం నియంత్రణ కోసం ఫైర్ అలారంలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవ సర మైన బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాల ని అన్నారు. ఈ హైదరాబాద్ కార్యాలయం నుండి వరంగల్ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య వరంగల్ జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హల్ నుండి కమిషనర్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్‌లు అశ్విని తానాజీ వాకాడే, శ్రీ వాత్స తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే ఉపేక్షించం.. క్వారీ పనుల నిలుపుదల

జనావాసాల మధ్య భారీ, అతిభారీ వాహనాల రాకపోకలు నిషిద్ధం : ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ-కాజీపేట



ప్రజల కోసం కలిగిస్తే ఉపేక్షించమని, ప్రజలకు ఇబ్బందిగా మారిన క్వారీ పనులను వెంటనే నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.కాజీపేట బృందావన్ కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ కోరిక మేరకు దాస్యం వినయభాస్కర్ శుక్రవారం కాలనీని సందర్శించారు. అనంతరం గ్రెనేట్ క్వారీ లారీలు క్వారీ లీజులను రద్దు చేయడానికి ప్రభుత్వ అధికారులను క్వారీలలో రాకపోకలు సాగించే భారీ వాహనాల రాకతో రోడ్లు ధ్వంసమవుతుండగా రోడ్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు బృందావన్ కాలనీ సందర్శించడం జరిగింది, గ్రానైట్ క్వారీలలో భారీ వాహనాలు రావడం వలన రోడ్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని, క్వారీ బ్లాస్టింగ్, ట్రాన్స్పోర్ట్ చర్యలను నిలుపుదల చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. కాజీపేటసెయింట్ ఆన్స్ స్కూల్ వద్ద నిర్వహిస్తున్న క్వారీని పరిశీలించి స్థానికుల సమస్యను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ షేక్ బాషా, ఆర్డీవో వాసుచంద్ర, మైనింగ్ ఏడి నర్సి రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బీసీల రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలి



బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ

నవతెలంగాణ-హన్మకొండ

బీసి ముఖ్యమంత్రితో పాటు మిషన్ 60 (బీసీలకు 60 ఎమ్మెల్యే టికెట్లు) డిమాండ్‌తో జూలై 15న ఎల్బీనగర్ లోని కెబిఆర్ కన్వెన్షన్లో నిర్వహించ తలపెట్టిన బీసీల రాజకీయ ప్లీనరిని విజయవంతం చేయాలనీ బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం హన్మకొండ ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ 10 వేలమంది ప్రతినిధులతో నిర్వహించే బీసిల రాజకీయ ప్లీనరి తెలంగాణలో రాజకీయాలను శాసించబోతుందన్నారు. ఈ సమావేశంలో బీసిల రాజకీయ భవిష్యత్ ను నిర్ణయిస్తామన్నారు. ఇప్పటివరకు అన్ని రాజకీయపార్టీలు బీసీలని ముఖ్యమంత్రి చేయటంలో విఫలమయ్యాయన్నారు. పైగా తెలంగాణలోని బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు అగ్రకుల నాయకులకే పార్టీ పగ్గాలు అప్పజెప్పారని అన్నారు. ఇంతకాలం బిజేపి రాష్ట్రఅధ్యక్షుడిగా ఉన్న బీసీ నేత బండి సంజయ్ ని సైతం తప్పించి అగ్రకులాలకే బాధ్యతలు అప్పజెప్పారని ఆరోపించారు. దీన్ని బట్టి చూస్తే తెలంగాణలోని అన్ని రాజకీయపార్టీలకు బీసిల రాజకీయ ప్రయోజనాలు అవసరం లేదన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి కేవలం పిడికెడు శాతం ఉన్న అగ్రకులాలకే పెత్తనం ఇచ్చి 60 శాతం ఉన్న బీసీలను ఓట్లు ఏ విధంగా అడుగుతున్నారని అని ప్రశ్నించారు. ఈ విధంగా అందరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన నేతలు ఉంటే మిగతా ఎస్సీ,ఎస్టీ, బీసీలు మీకు ఓట్లు ఎలా వేయాలో చెప్పాలనీ అన్నారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా సీఎం పీఠమే అజెండేగా బీసీ రాజకీయ ఉద్యమాన్ని మొదలు పెడతామని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ రేపు హైదరాబాద్ ఎల్బీనగర్ కేబీఆర్ కన్వెన్షన్ హాల్లో నేటి ఉదయం 10 గంటలకు కనువినీ ఎరుగని రీతిలో బీసీల రాజకీయ ప్లినరీ ఏర్పాటు చేస్తున్నాము అని అన్నారు. ఈ సభకు వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి అన్ని బీసీ కులాల నాయకులు స్వచ్ఛందగా పెద్ద ఎత్తులో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యకులు ఈవి శ్రీనివాస్ రావు, దాడి మల్లయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి బచ్చు ఆనందం, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, కాసగాని అశోక్ గౌడ్, బీసీ మహిళ నాయకురాలు తమ్మేలా శోభరాణి, సోము లక్ష్మి, మంజుల, సులోచన బీసీ సంక్షేమ సంఘము జిల్లా నాయకులు ఓడేతల రాము, పంజాల మధు, శ్రీపతి గోపి, తాళ్ళపెల్లి రమేష్, రతదితరులు పాల్గొన్నారు.

ఎనిమిదవ రోజుకు చేరిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-నెక్కొండ

మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు భూక్య నరేష్ అధ్వర్యంలో 8వ రోజు సమ్మె లో భాగంగా బిజెపి జిల్లా నాయకులు గట్టిగా అజయ్ కుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గట్టిగా అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి. కరోబార్ బిల్ కలెక్టర్‌ను సహాయ కార్యదర్శిగా నియమించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు, యస్ కే డే ఇన్సూరెన్స్ స్కీమ్ అమలు, అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ పాషా వెంకటేశ్వర్లు కిషోర్ బర్ల రాజు రవి మదర్ సాయిలు వీరస్వామి హైమ్మ దేవేందర్ పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో మండలంలోని గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బంది వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని మండల గ్రామపంచాయతీ కారోబర్ల అధ్యక్షుడు ఎండి యాకుబ్‌పాషా, కార్యదర్శి పడాల రాజు అన్నారు. వీరికి మద్దతుగా ఎంసిపిఐ (యు) మండల కార్యదర్శి దామా సాంబయ్య, కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, చర్ల శివారెడ్డి, వైనాల అశోక్ ఇతర మండల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ సిబ్బంది వెంకటేశ్వర్లు, రవీందర్, రాజ్‌కుమార్, బ్రహ్మచారి, రవి, రాజు, కుమారస్వామి, చక్రపాణి, సాంబయ్య, తదితర గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పర్వతగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదని బిజెపి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీ సిబ్బంది తమ వేతనాలు పెంచాలని,ప్రమాద భీమా అమలు చేయాలని ఈ నెల 6వ తేదీ నుండి తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ,కార్మిక సంఘాల జేఏసీ లు చేపట్టిన నిరసన కార్యక్రమానికి శుక్రవారం ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వస్తే మన నీళ్లు మనవి,మన నిధులు మనవి,మన ఉద్యోగాలు మనవి అని నమ్మిన మన ఆశలను ఆవిరి చేసిన ఈ కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగుల జీవితాలతో చెలగాటం అడుతుందని,విలీన గ్రామాల్లో సిబ్బందిని అవస్థలకు గురి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి మోర్చా అధికార ప్రతినిధి బన్న ప్రభాకర్,జిల్లా ఉపాధ్యక్షులు కుడికల శ్రీధర్,గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినోద్,మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్,సీనియర్ నాయకులు పిచ్చి రెడ్డి మండల ప్రధానకార్యదర్శి బత్తిని దేవేందర్,బోగ సుధాకర్, ప్రభాకర్,దళిత మోర్చా మండల అధ్యక్షులు సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ-హసన్‌పర్తి



గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో గత 9 రోజులుగా చేస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాణాలనుపణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వం కార్మికుల శ్రమను గుర్తించకుండా వెట్టి చాకిరి చేయించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించని యెడల రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఎస్.రజిత, హనుమకొండ జిల్లా ఆటో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ధరావత్ రమేష్ పాల్గొన్నారు.

రాంపూర్‌ను పరిశీలించిన ఎస్‌బీఎం రాష్ట్ర పరిశీలకురాలు

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని రాంపూర్ గ్రామాన్ని స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌లో భాగంగా చేపట్టిన పనులను శుక్రవారం రాష్ట్ర పరిశీలకురాలు శ్రీదేవి పరిశీలించారు. గ్రామంలో చేపట్టిన కమ్యూనిటీ మ్యాజిక్స్ సోక్ పిట్, సైడ్‌కాలువల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలను సందర్శించి జాతీయ స్థాయి కమిటీ పరిశీలనకు సిద్ధంగా ఉండాలని మిగిలిన పూర్తి పనులు చేసి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతపట్ల సురేష్, మండల పరిషత్ అభివద్ధి అధికారి విజయ్ కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ఏపీవో వెంకటనారాయణ, ఈసీ రాజు, టి ఏ నగేష్, పంచాయతీ కార్యదర్శులు రంజిత్, శ్రావణ్, రజిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

జీపీ భవన స్థలాన్ని పరిశీలించిన డీపీఓ

నవతెలంగాణ-దామెర

మండల కేంద్రంలో హనుమకొండ డీపీఓ జగదీశ్వర్ దామెర గ్రామపంచాయతీ భవన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సంతప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఎంపీ ఓ నాగరాజు, సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలి

నవతెలంగాణ-పర్వతగిరి



విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని, అందుకొరకై పఠనోత్సవాన్ని విజయ వంతం చేయాలని ఎంఈవో చదువుల సత్యనారాయణ అన్నా రు. శుక్రవారం మండలంలోని యుపిఎస్ రోళ్లకల్, చెరువుముందుతండా, పిఎస్ వడ్లకొండ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదవడం, రా యడం, వినడం ద్వారా జ్ఞానాన్ని పొందుతారని పేర్కొన్నారు. ప్రతి తరగతి విద్యార్థి వారికి కేటాయించిన గ్రంథాలయ పీరియడ్‌లో వివిధ రకాల పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంచుకునేల ప్రోత్సహం కల్పించాలని సూచించారు. ఈ వారంలో అన్ని ప్రాథమిక పాఠశాలల్లో బేస్‌లైన్ పరీక్ష నిర్వహించి తొలిమెట్టు కార్యక్రమన్ని కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సంపత్ కుమార్, గౌస్ మోహిద్దీన్, శ్రీధర్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రయాన్ ప్రయోగాన్ని వీక్షించిన విద్యార్థులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని ఉప్పరపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్ 3 ప్రయోగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా శుక్రవారం వీక్షించారు. ఈ సందర్భంగా భౌతిక రసాయన శాస్త్రం ఉపాధ్యాయులు పిన్నింటి బాలాజీ రావు,సి ఎచ్ మాధవి, జి.సుందర్ చంద్రయాన్ విశిష్టతల గురించి విద్యార్థులకు వివరించారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలు, వివిధ రకాల ఉపగ్రహాలు, వాటి ఉపయోగాలు, భారతదేశ అంతరిక్ష చరిత్ర గురించి డిజిటల్ మాధ్యమం ద్వారా వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఉమారాణి, ఉపాధ్యాయులు రమణారావు, సంతోష్ కుమార్, రవికుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

మిత్ర పురుగులతో జీవవైవిధ్యం పెంపు

నవతెలంగాణ-శాయంపేట

రైతులు అంతర పంటల సాగుతూ ప్రధాన పంటకు మేలు చేసే మిత్ర పురుగుల సంఖ్యను పెంచుకోవడమే కాకుండా, వాతావరణం నుండి రక్షణ పొంద వచ్చని, మిత్ర పురుగులతో జీవవైవిధ్యం పెంపు చేసుకోవచ్చని ప్రజ్వల్ ప్రాజెక్ట్ ఫీల్డ్ ఫెసిలిటేటర్ కల్పన రైతులకు సూచించారు. మండలంలోని సూరంపేట గ్రామంలో శుక్రవారం నవయుగ సొసైటీ డైరెక్టర్ సూరం మాధవరెడ్డి ఆధ్వర్యంలో బి సి ఐ రైతులతో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రధాన పంట పత్తిలో అంతర పంటగా సాళ్ళ మధ్య దూరాన్ని బట్టి పెసర, బొబ్బర, మినుము వంటి తీగజాతి పంటలను రైతులు సాగు చేసుకోవచ్చని అన్నారు. అనంతరం ప్రాజెక్టు తరపున నవయుగ సొసైటీ డైరెక్టర్ చేతుల మీదుగా బీసీఐ రైతులకు కందులు, పెసర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మన్నెం రామ్ రెడ్డి, గోపు రాజిరెడ్డి, పరిపాటి జితేందర్ రెడ్డి, అటుకుల పెద్ద రవీందర్ రెడ్డి, రూపురెడ్డి నరసింహారెడ్డి, అడుప రవీందర్, ప్రభాకర్, రాజయ్య, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్‌లో లాగ్‌బుక్ లేకుండా నిర్వహణ ఎలా ?

నవతెలంగాణ-నల్లబెల్లి



మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌ను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు శుక్రవారం పరిశీలించి లాగ్ బుక్ నిర్వహణ గురించి సబ్ స్టేషన్ ఆపరేటర్‌ను అడగగా పై ఆఫీసర్లకు ఫోన్ చేయాలని కోరాడని వెంటనే ఏడిఈ, ఈడి లకు ఫోన్ చేయగా మా వద్ద లాగుబుక్కులు లేవనిమాపై ఆఫీసులకు పంపించామని అన్నారని తెలిపారు. కానీ లాక్ బుక్కు సబ్ స్టేషన్‌లోనే ఉంది. దానిని ఇవ్వకుండా లేదని చెప్పడంలో ఉద్దేశం ఏంటని అధికారులను నిలదీయాలని అన్నారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ ప్రభుత్వం సిగ్గుమాలిన పద్ధతులు మానుకోవాలని నిజాన్ని దాచేసి ప్రభుత్వం తన తప్పుల మీద జరిగే చర్చ నుండి పారిపోయే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం నాణ్యమైన కరెంటును రైతులకు అందించాలని, కోతలు విధించకుండా ప్రజలకు కరెంటును సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చర్ల శివారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతు చరణ్ సింగ్, మండల ఉపాధ్యక్షుడు మాలోతు మోహన్, మాజీ సర్పంచ్ ఎరుకల రవీందర్, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ గోపి

నవతెలంగాణ-హసన్‌పర్తి



హసన్‌పర్తి పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా గురువారం రాత్రి బాధ్యతలు స్వీకరించిన గోపి శుక్రవారం వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ రంగనాథ్ మాట్లాడుతూ పోలీసులు సమాజంలో బాధ్యతాయుతంగా వ్యవహరించి విధులు నిర్వర్తించాలన్నారు. నిరుపేదలకు న్యాయం చేయడంలో ఎటువంటి పక్షపాతం చూపకుండా వ్యవహరించాలన్నారు. ప్రజలకు సేవచేయడంలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధ్యతగా పని చేయాలని సూచించారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రభుత్వం సబ్సిడి ప్రోత్సాహంతో రైతులు అయిల్ ఫాం సాగుతో అధిక లాభాలు పొందవచ్చని భీమారం క్లస్టర్ ఏఈఓ క్రాంతికుమార్ అన్నారు. మండలంలోని భీమారం రైతు వేదికలో ఆయిల్‌ఫాం సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ ఒక్క మొక్కకు రూ.213 కాగా ప్రభుత్వం తరుపున రూ.193 సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా మెంబర్ సంగాల విక్టర్‌బాబు, రైతు బంధు సమితి ముచ్చెర్ల గ్రామ కన్వీనర్ కన్నాబోయిన రాజు, పీఏసీఎస్ డైరెక్టర్ బండ సాయిరెడ్డి, దాసరి సత్యనారాయణ, బండ దేవేందర్, అనుమాండ్ల సునీల్, దుర్గం రాజావీర్, ఉషశ్రీ, మోహనరెడ్డి పాల్గొన్నారు.

16న మేవెన్ మెడికల్ సెంటర్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

ఈనెల 16న ఆదివారం మేవెన్ మెడికల్ సెంటర్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ఇంటర్నేషనల్ డాక్టర్ మదన్, డాక్టర్ రవిలులు తెలిపారు. శుక్రవారం హనుమకొండ లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రముఖ ఇంటర్నేషనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ బాలాజీ పటేల్ కోలా, ప్రముఖ సర్జన్ డాక్టర్ సంజీవ్ సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో హన్మకొండలో హెల్త్ ప్లస్ హాస్పిటల్ లో మెగా వైద్య శిభిరం నిర్వహిస్తు నట్లు తెలిపారు. ఈక్యాంపులో 60 సంవత్సరాలు పైన ఉన్నా వారు ఎలాంటి కన్సల్టేషన్ పీజ్ లేకుండా ఉచితంగా డాక్టర్ ని సంప్రదించవచ్చని తెలిపారు. హాస్పిటల్‌లో అడ్మిషన్ కూడా అవసరం లేదని" తెలిపారు.

ఈనెల 16న ఆదివారం మేవెన్ మెడికల్ సెంటర్ అందించే సేవలను అందరూ వినియోగించు కోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 6304208046 సెంటర్ లో సంప్రదించాలని కోరారు.

మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ చే యూపీ ఎస్సీ, సీఎస్ఏటీ 2023 పరీక్ష కోసం 2023-2024 విద్యా సంవత్సరంలో 100 మంది మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్‌ను నిర్వహిస్తోందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మేన శ్రీను తెలిపారు. శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు అన్ని రిజర్వుడ్ కేటగిరీలలో వికలాంగులకు 5శాతం సీట్లు కేటాయించడం జరుగునని తెలిపారు. మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకొనవలెను. ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉం టుందని తెలిపారు. అన్ని జిల్లాలలోని సాధారణ / ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థుల ద్వారా తేది: 26-06-2023 నుండి ఆన్‌లైన్ www.cet.cgg.gov.in/tmreis వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడతాయని ఈనెల 23 దరఖాస్తులు స్వీకరించడం జరుగుతందని మరిన్ని వివరాలకు ఫోన్ నెం. 040-23236112 ను సంప్రదించాలన్నారు.

మా సమస్య పరిష్కరించండి

జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యేకు విన్నవించుకున్న గ్రామస్తులు



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులలో సైడ్ కాలువ నిర్మాణం చేపట్టాక రోడ్డు పనులు చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జరి గిన మండల సర్వ సభ్య సమావేశంలో పాల్గొని వెళ్తున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతిలకు గ్రామస్తులు తమ బాధను విన్నవించుకున్నారు. రోడ్డు విస్తరణ పనులలో ఇల్లు కోల్పోయిన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు ప్రొసిడింగ్ కాపీలు అందజేయాలని కోరారు. సైడ్ కాలువ నిర్మాణం లేకపోవడంతో రోడ్డుపైకి బురద నీరు చేరి దుర్గంధపు వాసన వెద జల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక దశలో గ్రామస్తులు సర్పంచ్ రవిపై ఫైర్ అయ్యారు. దీంతో జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి కలుగజేసుకొని రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నామని, జీపి నిధులతో సైడ్ కాలువ నిర్మాణం కూడా చేపడు తామని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడామని, అతి త్వ రలోనే ప్రొసిడింగ్ కాపీలు అందజేస్తామని, ఒక పని తర్వాత మరొకటి చేసు కుంటూనే వెళుతున్నామని తెలియజేశారు.

వృద్ధులకు సమర్థవంతమైన వైద్యసేవలందించండి



నవతెలంగాణ-మట్టెవాడ

వద్దులను గౌరవిద్దాం అన్న రాష్ట్రపతి పిలుపు మేరకు వయోవృద్ధులను గౌరవిద్దామని వారినీ అనారోగ్య సమస్యలకు మెరుగైన వైద్యం అందించేలా సిబ్బ ంది కృషి చేయాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కాజీపేట వెంక టరమణ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో హనుమ కొండ జిల్లా తరపున విద్యారణ్యపురి, గోపాలపురం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని పట్టణ, గ్రామీణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్స్‌కు తల్లిదండ్రులు వృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమాలు 2011 లోని అధ్యాయం 4 సెక్షన్ 20 పై వైద్య సేవలపై జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి అధ్యక్షతన శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా శ్యాంకుమార్, హెల్ప్ ఏజ్ ఇండియా అధ్య క్షులు, డిఎస్పి రిటైర్డ్ దామెర నర్సయ్యతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ చట్టం అనుసరించి వయోవృద్ధులకు మెరుగైన మర్యాద పూర్వకమైన వైద్యసేవలు భావితరాలకు ఆదర్శంగా ఉండే విధంగా తమ వృత్తి పరమైన సేవలు ఆరోగ్య కేంద్రాలలో అందించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య కేం ద్రాలు వృద్ధులకు వైద్యసేవలు నిమిత్తం వచ్చే వారికి సాధరంగా స్వాగతం తెలియజేస్తూ తల్లిదండ్రులు లాగా సామాజిక బాధ్యతతో తృప్తికరమైన వైద్య సేవలు అందించవలసిన ఆరోగ్య కేంద్రాలలో ప్రతి ఒక్కరూ వృద్ధులకు మర్యాద పూర్వకంగా వైద్య సేవలు అందించుటకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పి.శ్యాంకుమార్ ఎల్‌పీజీ ఇండియా నుండి వృద్ధులకు కల్పించబడిన రక్షణ చట్టం సమర్థవంతంగా అమలుకు రెవెన్యూ డివిజనల్ పరిధిలో ఆర్డీవో ట్రిబ్యునల్ చైర్మ న్‌గా వృద్ధులకు వచ్చిన సామాజిక ఆర్థిక సమస్యలపై వారికి ఫిర్యాదు చేయుట, తక్షణ సహాయం పోలీస్ శాఖలను ఆశ్రయించడం వలన వృద్ధులకు భరోసా కలుగునని తెలియజేస్తూ నివేదించుటకు హెల్ప్‌లైన్ నెంబర్ 14567 ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకొనుటకు అవకాశం ఇవ్వబడినది. ప్రతి ఆరోగ్య కేంద్రంలో వీల్ చైర్లను ఏర్పాటు చేయుట, ప్రాధాన్యత క్రమంలో వైద్యసేవలు అందించుట చట్టంలో పొందుపరచబడిన అంశములు-ఆసీనులైన కార్యదర్శి మాసంస్థ 2018 నుండి వృద్ధులకు సేవలు అందిస్తూ గౌరవ ప్రధానమైన జీవన మునకు ఆరోగకరమైన, మానసికంగా ఆహ్లాదకరమైన జీవనం గడుపుటకు ప్రధానంగా వైద్య ఆరోగ్యశాఖ సేవలను సమర్థవంతంగా వినియోగిం చుకుంటున్నట్లుగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో మచ్చిక నరసింహా రామయ్య, కొండబత్తుల రాజేందర్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు కె.మల్లారెడ్డి, అడెపు రాజేంద్ర ప్రసాద్‌లు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమమే ధ్యేయంగా కృషి

నవతెలంగాణ-పర్వతగిరి

బీసీల సంక్షేమమే ధ్యేయంగా తమవంతుగా కృషి చేస్తానని తెలంగాణ రా ష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ అన్నారు. మం డల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీలు ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తమవంతుగా కృషి చేస్తానన్నారు. ఈక్రమంలో ఆర్థిక, సామాజిక రంగాల్లో గుర్తింపు కోసం, ఉని కిని కాపాడుకో వడానికి బీసీలు ఎల్లప్పుడూ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

సైన్స్ పై నైపుణ్యత సాధించడానికి ఇన్‌స్పైర్ మానక్ నామినేషన్‌ల సంఖ్య పెంచాలి

నవతెలంగాణ-నర్సంపేట

ఇన్పైర్ మానక్ నామినేషన్ లు సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయులు కార్యన్ముకులు కావాలని వరంగల్ డీఈవో వాసంతి అన్నారు. శుక్రవారం పట్టణం లోని విజ్ డమ్ హైస్కూల్ లో జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వ హించిన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో డీఈవో మాట్లాడారు. జిల్లాలోని ప్రైవే ట్ పాఠశాలలు, అన్ని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయు లలో ఇన్పైర్ మానక్ నామినేషన్‌లు పట్ల విద్యా సంవత్సరంలో నిర్వహించను న్న ఇతర సైన్స్ కార్యక్రమాల పట్ల అవగాహన అభిరుచిని పెంచాలన్నారు. ఇన్పై ర్ మానక్ చివరి తేది ఆగస్ట్ 31 అయినప్పటికీ జిల్లా వ్యాప్తంగా నామినేషన్ ప్రక్రి యను వేగవంతం చేయటానికి అంతర్గతంగా ఈ నెల చివరి వరకే పూర్తి చేయ మని ఆదేశాలిచ్చామన్నారు. ఈసారి ప్రైవేట్ పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూ ల్స్, గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ఇ న్పైర్ నామినేషన్లు పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి నామినేషన్ల సంఖ్య ఎక్కువ ఉండేలా కృషి చేయాలన్నారు. జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రతీ విద్యాసంవత్సరంలో పదుల సంఖ్యలో రకరకాల సైన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామన్నారు. అన్ని రకాల విభాగాలో విద్యార్థులు పాల్గొనేలా కషి చేయాలని తద్వారా విద్యార్థుల్లో నైపుణ్య అభివద్ధి కోసం తోడ్పడుతూ ఉపాధ్యాయులు కూడా వత్తిపరంగా పట్టును సాధించాలని సూచించారు. రిసోర్స్ పర్సన్ లు సురేష్ బాబు, కష్ణా రెడ్డి, పరమేశ్వర్, శ్రవణ్ ఉపాధ్యాయులందరికి ఇన్పైర్ మనక్ కోసం నామినేషన్ పద్ధతి ఇతర కార్యక్రమలైన సైన్స్ కాంగ్రెస్, సెమినార్, సైన్స్ డ్రామా, ఇన్నోవేషన్ ఛాలెంజ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో నర్సంపేట ట్రస్మ అధ్యక్షులు రమేష్, విజ్ డమ్ హై స్కూల్ డైరెక్టర్ జావేద్, మండల ఇన్పైర్ ఇంఛార్జి కుమారస్వామి పాల్గొన్నారు.



మండల సభలో వాడి వేడిగా చర్చ

విద్య, వైద్య, విద్యుత్ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

నెలాఖరులోగా పనులు పూర్తి చేస్తే సన్మానం

తక్కువ సమయంలో వచ్చే పంటలను సాగు చేయాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-శాయంపేట

ప్రజా సమస్యలపై చర్చించేందుకు జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయశాఖలపై సుదీర్ఘ చర్చ వాడి వేడిగా కొన సాగింది. విధులు సరిగా నిర్వర్తించని అధికారులపై మండల ప్రాదేశిక సభ్యులు, సర్పంచ్‌లు ఫైర్ అయ్యారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ముందుకుసాగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శు క్రవారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అధ్యక్షతన మండల సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. పిహెచ్‌సి వైద్యాధికారి సాయికృష్ణ విధులకు సరిగా హాజరు కావడం లేదని ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, సర్పంచ్ కందగట్ల రవిలు తెలిపారు. నాలుగుసార్లు ఆస్పత్రికి వచ్చిన డాక్టర్ అందుబాటులో లేరని సభ దృష్టికి తీసుకురావడంతో, కంటి వెలుగు కార్యక్రమానికి, సమావేశాలకు వెళ్లానని డాక్టర్ తెలియజేశారు. ప్రజా ప్రతినిధులకే అందుబాటులో ఉండడం లేదని, ప్రజలకు ఎలా అందుబాటులో ఉంటారని ఎంపీటీసీ ఫైర్ అయ్యారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉన్నాయని, ప్రజలకు అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. గట్లకానిపర్తి ఏఎన్ఎం సునీత విధులకు సరిగా హాజరు కావడం లేదని సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య తెలుపగా స్పందించిన ఎమ్మెల్యే డీఎం హెచ్‌వోతో ఫోన్‌లో మాట్లాడి అక్కడి నుండి బదిలీ చేయాలని ఆదేశించారు. విద్యాశాఖపై చర్చ జరగగా పెద్దకొడపాక పీఎస్ లో బడిబాట కార్యక్రమం నిర్వహించలేదని, దీంతో విద్యార్థుల నమోదు శాతం తగ్గిందని సర్పంచ్ ప్రకాష రెడ్డి తెలిపారు. మండలంలో ఎంత మంది టీచర్లు ఉన్నారు, ఎంతమంది విద్యా ర్థులు ఉన్నారని ప్రశ్నించగా డీటేల్స్ తన వద్ద లేవని ఇన్‌ఛార్జ్ ఎంఈఓ రమాదేవి తెలపగా ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి స్థాయి సమాచారం లేకుండా మండల సభకు ఎలా వస్తున్నారని ప్రశ్నించారు. ఒక్కో విద్యార్థికి ప్రభుత్వం నుండి రూ.పదివేల ఖర్చు చేస్తుందని, ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహించారు. ప్రభుత్వం నిరుపేద విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేస్తుందని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. దీంతో జోక్యం చేసుకున్న జడ్పీ చైర్పర్సన్ జ్యోతి సమా వేశం ఉదయం 10:30కి ఉంటే 11:30కి జనరల్ బాడీ సమావేశానికి ఆల స్యంగా ఎలా వస్తారని ఇన్‌ఛార్జ్ ఎంఈఓను ప్రశ్నించారు. వ్యవసాయ శాఖపై చర్చ లేవనెత్తగా రైతు వేదికలలో రైతులతో సమావేశం నిర్వహించాలని, ఎంపీటీసీ, సర్పంచ్‌లను ఇన్వాల్వ్ చేసుకొని రైతులకు అవగాహన కల్పించాలని, ప్రస్తు తం వరిసాగులో వెదజల్లే విధానంపై అవగాహన కల్పించాలని, పంట క్షేత్రాలలో పంటను కాల్చివేస్తే కేసులు పెట్టాలని ఎమ్మెల్యే తెలిపారు. పంట కాల్చి వేయడం వల్ల పర్యావరణానికి ఉపయోగపడే సూక్ష్మజీవులు చనిపోతాయన్నారు. ఏఈఓలు



గ్రూప్ క్రియేట్ చేసి సమావేశాలు ఏర్పాటు చేయాలని, సమావేశాలను తమకు వాట్సాప్ ద్వారా తెలియజేయాలని సూచించారు. విద్యుత్ శాఖపై చర్చ లేవ నెత్తగా వ్యవసాయ బావుల వద్ద 35 పనులు పెండింగ్ ఉన్నాయని, సిబ్బంది లేక పనులు నెమ్మదిగా సాగుతున్నాయని ఏఈ రాజ్‌కుమార్ తెలిపారు. పశు వైద్య శాలకు కరెంటు కనెక్షన్ ఇవ్వకుండా బిల్లులు వస్తున్నాయని వైద్యాధికారి సునీల్ తెలియజేయడంతో వెంటనే పనులు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. వర్షా కాలంలో రైతులు ఇబ్బందులు లేకుండా చూడాలని, పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే చెప్పడంతో నెలాఖరులోగా పనులు పూర్తి చేస్తామని ఏఈ తెలుపగా, పనులు పూర్తి చేస్తే తానే స్వయంగా సన్మానం చేస్తానని ఎమ్మెల్యే తెలి పారు. అనంతరం వివిధ శాఖలపై సుదీర్ఘ చర్చ కొనసాగింది.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలి : ఎమ్మెల్యే గండ్ర

మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు సమ న్వయం చేసుకొని ముందుకు సాగాలని, పనులను పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. వర్షాకాలం ప్రారంభం అవుతుందని, విద్యుత్తు, వ్యవసాయ శాఖ అనుసంధానం చేసుకొని పనులు చేయాలన్నారు. ఈఏడాది వర్షాలు తక్కువగా ఉన్నాయని, దీర్ఘకాలిక వరి విత్తనాలు పెట్టుకోవద్దని, తక్కువ సమయానికి వచ్చే విత్తనాలను నాటాలని సూచించారు. ప్రతి వర్షపు చుక్కను చెరువులోకి నీరు మళ్లించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. చెరువులలో నీరు ఉంటేనే భూగర్భ జలాలు పెరుగుతాయని, వ్యవసాయం సస్యశ్యామలం అవుతుందన్నారు. విద్యుత్ అధికారులు వ్యవసాయానికి కనెక్షన్ ఇవ్వాలని, పెం డింగ్ పనులు పూర్తి చేయాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూసు కోవాలన్నారు. సీఎం కేసీఆర్ విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని, ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు, ఫర్నిచర్, మ ధ్యాహ్న భోజనం అందిస్తున్నారని, ప్రతి విద్యార్థిపై నెలకు రూ.పదివేల ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులు విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు అనంతరం లబ్దిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కు లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, పర కాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, వి విధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

జీపి కార్మికుల న్యాయమైన డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం పరిష్క రించాలని ఎంసీపీఐయూ మండల నాయకులు జన్ను రమేష్ అన్నారు. మండల కేంద్రంలో (భారత కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ ఐక్య) ఎంసీపీఐయూ ఆధ్వ ర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులకు 9వ రోజు దీక్షకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత వారం రోజుల నుండి గ్రామపంచాయతీ కార్మికులు, నిరసనలు దీక్షలు చేస్తుంటే వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వారి యొక్క సమస్యల పట్ల రాష్ట్ర ప్రభు త్వం మాట్లాడకపోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్ట్ విధానమే ఉండదని చెప్పిన ప్రభుత్వం కార్మికుల కోరిన న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించ లేక పోతున్నారని మండిపడ్డారు చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తున్న కార్మికులు రోడ్డున పడుతున్నారన్నారు. 1వ పీఆర్‌సీలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్ వేతనాలను చెల్లించాలి. ప్రమాదంలో మరణించిన కార్మికుని కుటుంబానికి ప్రభుత్వమే రూ.10 లక్షల పరిహారాన్ని అం దించాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి. వారసత్వ ఉద్యోగాలు కల్పించాలి, ప్రమాద బీమా, పీఎఫ్ గుర్తింపు కా ర్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జీపీ కార్మికులు పాల్గొన్నారు.



ఖానాపురంలో: గ్రామంలో ఎటువంటి అవసరానికైనా గుర్తొచ్చి పని చేయించు కునేది గ్రామ పంచాయతీ సిబ్బందితోనే అని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. ఈ సందర్భంగా వారు పంచా యతీ కార్మికులు చేస్తున్న సమ్మె 9వ రోజుకు చేరడంతో కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ఇచ్చి వారివెంట నిలబడతామని హామీ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ంలో సమ్మె చేసిన వీఆర్ఏలకు గాని, పంచాయతీ కార్యద ర్శులకు గాని తెలంగాణ ప్రభుత్వం ఓరగబెట్టింది ఏమీ లేదన్నారు. పంచాయతీ సిబ్బంది హక్కుల పోరా టానికై చేస్తున్న సమ్మె న్యాయమైన సమయాన్ని ఈ సంద ర్భంగా వారన్నారు. . తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 51 మల్టీపర్పస్ విధా నాన్ని తీసుకువచ్చి పంచాయతీ సిబ్బందిలను ఇబ్బంది చేస్తుందన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం ప్రతి పంచాయతీ కార్మికుడికి రూ.19500 నెలవారీ జీతం ఇవ్వాలన్నారు. అర్హు లైన కారోబార్లను పంచాయతీ అసిస్టెంట్లుగా గుర్తిం చాలన్నారు. బిఆర్ఎస్ ప్రభు త్వం మాటల ప్రభుత్వమని చేతల ప్రభుత్వం కాదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ పంచాయతీ కార్మికులకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, మం గళారపేట ఎంపీటీసీ పూల్ సింగ్, ధర్మారావు ఎంపీ టీసీ విజాకర్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు వల్లే శ్రీను, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మార బోయిన రాములు తదితరులు పాల్గొన్నారు.

స్థలాన్ని పార్కుకు కేటాయించాలి

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి



నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

57వ డివిజన్ గోకుల్‌నగర్ లో స్థానికులు, కాలనీ వాసుల ఆహ్వానం మేరకు అంబేద్కర్‌భవన్ వెనకాల గల ప్రభుత్వ ఖాళీ స్థలంలో రేపు ప్రాంతీయ సహకార కళాశాల నిర్మాణం జరగబోయే స్థలాన్ని శుక్రవారం పరిశీలించినారు. గత కొద్ది రోజుల క్రితం కాలనీవాసులు ఇక్కడ ప్రభుత్వ స్థలం ఉందని, ఆ స్థలాన్ని పార్క్‌కు కేటాయించాలని ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కానీ, ఎమ్మెల్యే ఆస్థలంలో పార్క్‌ను నిర్మాణం చేయకుండా కాలనీ వాసులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ప్రాంతీయ సహకార కళాశాలకు కేటాయించగా స్థాని కులు ఎమ్మెల్యే నిర్ణయాన్ని ఏకపక్షంగా వ్యతిరేకిస్తూ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డిని వారి పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరగా, శుక్రవారం రోజున 2వ డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్, స్థానికులు, బీజేపీ నాయకులు, కాలనీ వాసులతో కలిసి స్థలాన్ని పరిశీలించినారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.57వ డివిజన్‌కు మోడల్ డివిజన్ అవ్వడానికి అన్ని అర్హతలు ఉన్నాయని, నగ రంలో స్మార్ట్ సిటీలో భాగంగా ప్రతీ కాలనీలో పార్క్ తప్పనిసరి అని అన్నారు. స్థానిక ప్రజలు ఆరోగ్యం, ఆహ్లాదం కోసం పార్క్ తప్పనిసరి, అభివృద్ధికి బీజేపీ పార్టీ కానీ, వ్యక్తిగతంగా మేము కానీ వ్యతిరేకం కాదన్నారు. కాని స్థానిక ప్రజాభీ ష్టానికి వ్యతిరేకంగా ఎటువంటి పని చేపట్టినా అది పొడిగెళ్ళదన్నారు. ప్రజా స్వా మ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు కాబట్టి ప్రజాభీష్టం మేరకు ఇక్కడ ఒక మంచి పార్క్‌ను నిర్మాణం చేయాలన్నారు. అలాగే ప్రాంతీయ సహకార కళా శాలను నగరంలో ఇంకో అనువైన ప్రభుత్వ స్థలంలో నిర్మాణం చేపట్టాలన్నారు. తక్షణమే ఈస్థలాన్ని పార్క్‌కు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాలనీవాసులు పెద్దలు బొంగు రాజుయాదవ్, బంక సంపత్‌యాదవ్, దినేష్‌యాదవ్, చేరాలుయాదవ్, చెన్నాల శ్రీధర్‌యాదవ్, జలంధర్‌రెడ్డి, సతీష్ యాదవ్, సందీప్ యాదవ్, స్థానిక బీజేపీ నాయకులు తిరుపతి, సతీష్, దినేష్, అశోక్, చందు, భరత్‌లు పాల్గొన్నారు.

బీజేపీ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి



నవతెలంగాణ-మట్టెవాడ

బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్న కేశవులు, సిఐ టియు జిల్లా అధ్యక్షులు ఎం.సాగర్‌లు అన్నారు. గురువారం ఆల్ ట్రేడియన్ సమావేశం శివనగర్ లోని ఏఐటీయూసీ ఆఫీసులో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆల్‌ట్రేడ్ యూనియన్ నాయకులు సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వా మి, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, బిఆర్‌టి యు జిల్లా అ ధ్యక్షులు భోగి సురేష్ పాల్గొని మాట్లాడుతూ నిరం తరం కార్మికుల హక్కుల కోసం శ్రమను దోచుకునే దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేసే కార్మి క సంఘాలే అని అన్నారు. అభివృద్ధి కుంటుపడి కార్మికుల శ్రమ దోపిడీ బాగా పె రిగిందన్నారు. అందుకోసమే బిజెపి విధానాలకు వ్యతిరేకంగా హక్కులను కాపాడు కోవడం కోసం కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే జులై 19న ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వ ర్యంలో సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈసదస్సుకు అన్ని జిల్లా కార్మిక సంఘాల నాయకులు హాజరవు తూ ఈసదస్సులో బిజెపి కార్మిక వ్యతిరేక విధా నాలు చర్చించి భవిష్యత్తులో పో రాట కార్యాచరణ నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్ టీయు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, ఏఐసిటియు జిల్లా నాయకులు నర్ర ప్రతాప్ , టిఎన్‌టీయుసీ కుసుమ శ్యాంసుందర్, ఐఎన్‌టి యు సి పుల్ల రమేష్, ఐ ఎఫ్‌టీయు పసునేరి రాజు, ఏఐటియుసి జిల్లా నాయకులు ఎండి యాకోబ్, చందు, జన్ను రాజు, జన్ను శంకర్, సిఐటియు నాయకులు ఎండి మహబూబ్‌పాషా, మ హేందర్ బత్తుల, సుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులు ఆర్థికంగా ఎదగాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో జెఆర్‌ఆర్ గార్డెన్స్ లో శుక్రవారం జరిగిన కౌండిన్య గౌడ సంఘం 4వ వార్షికోత్సవ సమావేశంలో వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని, తెలంగాణలో ప్రతి గీత కార్మికునికి ఎక్స్‌గ్రేషియాతో పాటు గౌడన్నల అభివృద్ధికి కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టరన్నారు. నియోజకవర్గంలో గౌడ కులస్థులకు తనవంతు స హాయసహకారాలు గౌడన్నలకు ఎప్పటికి ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌గౌడ్, ఉపాధ్యక్షులు పట్టా పురం ఏకాంతం, పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, గౌడ సంఘం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్

ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట నియోజకవర్గంలోనీ ప్రభుత్వ పాఠశాల, ఇంటర్, డిగ్రీ కళా శాలలో నెలకొన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ కోరారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో శు క్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ వర్ధ న్నపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలను కల్పి ంచాలని అదేవిధంగా మన ఊరు మనబడి పథకం కింద నిధులు కేటాయించి వాటి అభివృద్ధి పనులకు నోచుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలకు మౌళిక సదు పాయాలను, అదేవిధంగా స్కావెంజర్ పోస్టులను నియమించాలని కోరారు. అదే విధంగా జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని. జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక కళాశాలకు లేటుగా హాజరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి తక్షణమే విద్యా ర్థులకు వివిధ గ్రామాల నుండి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెంటర్ కేంద్రానికి దూరంగా ఉండటం వలన విద్యా ర్థులు విద్యకు దూరమవుతున్నారు. కాబట్టి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పట్టణ సెంటర్ కేంద్రంలో నియమించాలని కోరారు. వర్ధన్నపేట నియోజ కవర్గంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్స్‌కు, గురుకుల పాఠ శాలలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. అదేవిధంగా రెగ్యులర్ మండల విద్యాశాఖ అధికారిని నియమించాలని కోరారు. ఈవిధంగా ప్రభుత్వ పాఠ శాలలను, ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలను కాపాడుకోవాలన్నారు. తక్షణమే పైసమస్యలన్నింటిని స్థానిక ఎమ్మెల్యే పరిష్కరించాలని ఎంఎల్ఏను కోరారు. ఈకార్యక్రమంలో అరుణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

31న కలెక్టరేట్‌ల ముట్టడిని జయప్రదం చేయండి

దళిత హక్కుల పోరాట సమితి నేతల పిలుపు



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ శివనగర్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయం తమ్మెర భవనంలో రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం రాష్ట్రంలో దళి తబంధు, సంక్షేమ పథకాల అమలులో జాప్యాన్ని నిరసిస్తూ జులై 31న డీహె చ్‌పీఎస్ రాష్ట్ర పిలుపును జయప్రదం చేయాలని దళిత హక్కుల పోరాట సమి తి(డీహెచ్‌పీఎస్) వరంగల్, హనంకొండ అధ్యక్ష, కార్యదర్శులు ఉమ్మడిగా విలే కరుల సమావేశంలో తెలియజేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వము ఆర్భా టంగా ప్రారంభించిన దళిత బంధు పథకాన్ని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. అర్హులైన వారిని దళిత బంధు లబ్ధిదారులను ఎంపిక చేయకుండా ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు మాత్రమే ఎంపిక చేస్తు న్నారని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి దళిత బంధు పథకంలో అవినీతి, అక్ర మాలు జరిగినాయని వెల్లడించినప్పటికీ కూడా ఏ ఒక్కరిపై చర్య తీసుకోక పోవడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. దళితుల ఆర్థిక, రాజకీయ శక్తిని పెంచటానికి కనీస వేతనాలు, ఉపాధి పథకాలు, భూసం స్కరణలు లాంటి అనేక సంక్షేమ చర్యల్ని, ప్రత్యేక రక్షణ చర్యలు ప్రభుత్వం చేపట్ట వలసిన అవసరం ఉందని, ప్రజాస్వామ్యం నిజమైన ప్రజాస్వామ్యంగా రూపొం దటానికి రాజకీయ, సామాజిక కృషి మరింత అవసరమన్నారు. ఈసమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి. వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఎలేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షలు నిమ్మల మనోహర్, కార్యదర్శి రోంటాల దేవా. హన్మకొండ జిల్లా ఉపా ధ్యక్షులు కొట్టేపాకా రవి, వరంగల్ జిల్లా సహాయ కార్య దర్శి బత్తుల సుప్రియ, ఖిలావరంగల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జన్ను రాజు, రాచర్ల రాజేందర్ మండల సహాయ కార్యదర్శి కలకోట్ల యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాంతకమైన వ్యాధులను అరికట్టవచ్చు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రాణాంతకమైన వ్యాధులను జెనెటిక్ ఇంజనీరింగ్ ద్వారా అరికట్టవచ్చునని ప్రొఫెసర్ వెంకటరాజం అన్నారు. శుక్రవారం పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల లో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి ఆధ్వర్యంలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్ జెనటిక్ ఇంజనీరింగ్ అనే అంశంపై వర్క్‌షాప్ సెమినార్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ వెంకట్ రాజం, (రిటైర్డ్), డిపార్ట్‌మెంట్ ఆఫ్ జెనెటిక్స్, ఢిల్లీ యూనివర్శిటీ రిసోర్స్ పర్సన్‌గా వచ్చి జెనెటిక్ ఇంజనీరింగ్‌లో ఎమర్జింగ్ టెక్నాలజీస్‌అనే అంశంపై ఉపన్యసించారు. అగ్రిబయోటెక్నాలజీ, ఇండ స్ట్రియల్ బయోటెక్నాలజీ, హెల్త్‌కేర్ బయోటెక్నాలజీ వివిధ అంశాలపై జెనెటిక్ ఇంజనీరింగ్ వివరించిందని జన్యుపరంగా మార్పు చెందిన మొక్కల ప్రాముఖ్యత (బీటీకాటన్, గోల్డెన్‌రైస్, జీఎం టొమాటోస్ మొదలైనవి), మానవ ఆరోగ్యంలో జీఎంఓఎస్ జన్యు చికిత్సను ఉపయోగించి జన్యు వ్యాధుల చికిత్సలో సహాయపం డిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జీసుహాసిని, సి ఓ ఈ డాక్టర్ డి రామకష్ణ ఆర్ ఈడీ, ఏసిఓఈ జి.రేణుక, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్ట ర్ డి.పార్వతి, డాక్టర్ బి.కల్పన, డాక్టర్ కె..సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన పరచాలి : జెడ్పీ సీఈవో



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పారిశుధ్యం, సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టాలని జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, ఐకేపీ, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌లో అంటువ్యాధులు, విషజ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ఆశా వర్కర్లు, వైద్యులు, అంగన్‌వాడీ టీచర్లు వారి పరిసర గ్రామాల్లో పర్యటించి కుటుంబాలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలన్నారు.

డెంగ్యూ జ్వరాలు ఎక్కువ ప్రబలే అవకాశం ఉండడంతో నీరు నిల్వ ఉండకుండా చూసే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచుకోవడంతోపాటు చేతులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నుంచి గర్భిణులు, బాలింతలకు యధావిధిగా పౌష్టికాహారం అందించి సూచనలు ఇవ్వాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో మురుగు కాల్వల్లోని చెత్తాచెదారం తొలగించాలని, దోమల నివారణ మందు, ఆయిల్‌బాల్స్ వేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కుమార్, తహశీల్దార్ వీరస్వామి, సీడీపీఓ హేమలత, ఎంఈఓ సురేందర్, పంచాయతీ కార్యదర్శులు, రొయ్యూర్ పీహెచ్‌సీ సూపర్‌వైజర్ కమల, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వరకట్నం వేధింపుల కేసు నమోదు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర పోలీస్ స్టేషన్ లో వరకట్నం వేధింపుల కేసు నమోదైనట్లు ఎస్ఐ సిహెచ్ కరుణాకర్ రావు తెలిపారు. ఎస్ఐ సిహెచ్ కరుణాకర్ రావు కదన ప్రకారం మండలంలోని పసర గ్రామానికి చెందిన ఎల్ల స్వాతి కి వెంకటరెడ్డి తో గత 29 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వివాహ సమయంలో స్వాతి తల్లిదండ్రులు కట్నకానుకలుగా రెండు ఎకరాల పొలము లక్ష రూపాయల నగదు అర తులం బంగారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. స్వాతికి పిల్లలు కలగకపోవడంతో గత కొంతకాలంగా భర్త వెంకట్ రెడ్డి తో పాటు అత్తమామలైన ఎల్ల అంజిరెడ్డి సూరమ్మలు వేధింపులకు గురి చేస్తున్నారని స్వాతి ఫిర్యాదులో పేర్కొన్నారు. పిల్లలు లేకపోవడం మరో వివాహం చేసుకోకుండా ఉండాలంటే అదనపు కట్నం కావాలని భర్త అత్తమామలు వేధింపులకు గురి చేస్తున్నారన్న స్వాతి ఫిర్యాదు మేరకు సెక్షన్ 498 కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

క్రికెట్ బ్యాట్లు పంపిణీ చేసిన సర్పంచ్

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని యువజన సంఘ సభ్యులకు శుక్రవారం సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ ఉప సర్పంచ్ పోతర్ల అశోక్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో యువకులు క్రీడలపట్ల ఆసక్తి పొందించుకోవాలన్నారు ప్రతిఒక్కరు క్రీడలతో గ్రామానికి మంచి పేరు తీసుకురా వాలన్నారు ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి సాయివర్ధన్ హర్షవర్ధన్ ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు బదిలీలు, పదోన్నతులు కల్పించాలి



నవతెలంగాణ-నర్సంపేట

అంగన్‌వాడీలకు బదిలీలు, పదోన్నతులను కల్పించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (బీఆర్‌టీయు) రాష్ట్ర అధ్యక్షురాలు నల్లభారతి కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌ని మినిస్టర్ కార్యాలయంలో మంత్రి సత్యవతిని కలుసుకున్నారు. మంత్రి సత్యవతిని మర్యాదపూర్వకంగా కలుకొని శాలువతో సన్మానించి మొక్క బొకే, వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నల్లా భారతి మాట్లాడుతూ నాన్‌లోకల్‌గా ఉంటూ అంగన్‌వాడీలు అనారోగ్యంతో బాధపడుతున్నారని వీరికి బదిలీలు చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్నఅంగన్‌వాడీ టీచర్ పోస్టుల్లో ఆయాలకు పదోన్నతులు కల్పించాలన్నారు. టీచర్లకు, ఆయాలకు పదవీ విరమణ సదుపాయం, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలు పూర్తి స్థాయిలో నిర్వహించాలన్నారు. గర్భిణీ, బాలింతలకు ఇంటికి రేషన్ ఇచ్చేఅవకాశం ఇవ్వాలన్నారు. ప్రతి 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కూరగాయలు, పోపు సామగ్రి, వంటగ్యాస్ బిల్లులను ఇవ్వాలన్నారు. పెండింగ్‌లోని బిల్లులను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యూనియన్ ఉపాధ్యక్షురాలు బీ.రమాదేవి, కోశాధికారి ఎం.వేదవతి, రాష్ట్ర నాయకులు బీ.శిరీష, పీ.సురేఖ, ఎల్లమ్మ, రేణుక, శారద, అపర్ణ, మంగ, సునిత, ఆరిఫా, పుష్పలీల, భవాని, లావణ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

ఓటరు దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలి

ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



నవతెలంగాణ-సుబేదారి

ఓటరు జాబితాలో నూతనంగా ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటరు జాబితాపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్, 1వ తేది నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న యువత ఆన్లైన్ ద్వారా కానీ ఫారం-6 ద్వారా కానీ దరఖాస్తు చేసుకునేందుకు జూలై 15 వరకు చివరి తేదీగా ప్రకటించడం జరిగిందన్నారు. జూలై 15 నాటికి వచ్చిన అన్ని దరఖాస్తులను బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి పరిశీలించిన అనంతరం అర్హత కలిగిన దరఖాస్తులను జూలై, 27 లోపు పరిష్కరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి అన్ని పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతులు, సరైన వెలుతురు, తాగునీరు, మరుగుదొడ్లు, దివ్యంగులకు ర్యాంప్, విద్యుత్ కనెక్షన్ , ఫర్నిచర్ ఉండేవిధంగా చూసుకొని అవసరమైన వాటికి మరమ్మతులు చేయించాలని సూచించారు. నూతన ఓటర్ల నమోదుపై యువతకు గ్రామ స్థాయిలో, మున్సిపాలిటీలో ప్రచారం చేయాలని చెప్పారు. ఈవీఎం. ఈ విధంగా పనిచేస్తుంది, వాటి పనితనంపై నియోజక వర్గస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ.వి.యం, వివిప్యాట్, కంట్రోల్ యూనిట్ల ప్రదర్శన చేయాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించాలని తెలియజేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ మరణించిన ఓటర్లు, డుప్లికేట్ ఓటర్ల తొలగించిన దరఖాస్తుల పరిశీలన జిల్లా, నియో జకవర్గం వారిగాపూర్తయ్యాయని,. కొత్త ఓటర్ల న మోదు కొరకు బిఎల్ఓల ద్వారా ఇంటింటి సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఒకే ఇంటి నెంబరుపై 6 అంతకన్నా ఎక్కువ ఓట్లు నమోదు అయిన వాటికి బిఎల్ఓ ల ద్వారా ఇంటింటికి తిరిగి సర్వే చేయడం పూర్తి అయిందన్నారు. పొరపాటున డిలీటైన ఓటర్ల నుండి ఫారం-6 తీసుకోవడం జరుగుతుందన్నారు. జూలై 15 వరకు వచ్చే అన్ని దరఖాస్తులను ఇంటింటి సర్వే చేయించి ఈ సమావేశంలో అడనపు కలెక్టర్ సంధ్యా రాణి, డిఆర్వో వాసు చంద్ర , పరకాల ఆర్డీవో రాము తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు సమన్వయంతో పని చేయాలి

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లాలో సీజనల్ వ్యాధులను నియంత్రించడంలో సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని ప్రజలలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు, డీవార్మింగ్ డే, మిషన్ ఇంద్రధనస్సు, ఫైలేరియా మాత్రల పంపిణీ కార్యక్రమాల పైన నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ వైద్యశాఖ, మున్సిపల్, ఐసిడిఎస్, విద్యాశాఖ, డిఆర్‌డిఓ, మెప్మా తదితరులు నిర్వహించాల్సిన బాధ్యతలను వివరించారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఈ నెల 20 న ఏడాది వయసు నుండి 19 ఏళ్ల లోపు పిల్లలందరికి అల్బెండజోల్ మాత్రలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నులి పురుగుల కారణంగా రక్త హీనత, ఎదుగుదల లోపించడం తదితర సమస్యలు ఎదురవుతాయన్నారు. మండ ల, గ్రామస్థాయిలోని సమన్వయ కమిటీల ద్వారా నులిపురుగుల నివారణ లై అవ గాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుకుంటున్న మందిపిల్లలకు మాత్రలు అందజేయాలన్నారు. ప్రజల్లో కార్యక్రమం పట్ల అవగాహన కలి గించాలన్నారు.

మండలస్థాయి, గ్రామస్థాయి అధికారుల సహాయంతో కార్యక్రమా న్ని నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డా క్టర్ బి సాంబశివరావు, జిల్లా పంచాయతీ ఆఫీసర్ జగదీశ్వర్, విద్యాశాఖ అధికారి అ బ్దుల్ హాయ్, మునిసిపల్ చీఫ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.మదన్మోహన్‌రావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ గీతా లక్ష్మి, డిస్టిక్ సర్వేలెన్స్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ, ఎన్‌సిడి అధికారి డాక్టర్ ఉమా శ్రీ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ మధురిమ, మెప్మా డిఎంసి రజితారాణి పాల్గొన్నారు.

ప్రజోపయోగ పనులే చేపట్టాలి : నాయిని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

స్థలంలో డివిజన్ ప్రజలకు ఉపయోగపడే పబ్లిక్ పార్క్, మినీగ్రంధాలయం, జిమ్ ఏర్పాటు చేయాలి శంకుస్థాపనకు పూనుకుంటే డివిజన్ ప్రజలు తిరగబడుతారు. డివిజన్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది హన్మకొండ 57 వ డివిజన్ గోకుల్ నగర్ లోని 184 సర్వే నంబర్ లో ఉన్న పురాతన (తుమ్మలకుంట) చెరువు స్థలంను డీసీసీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు సందర్శించారు. ఈ సంద ర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇట్టి చెరువు శిఖం భూమిలో కొంత మేరకు సివిల్ సప్లై గోడౌన్స్ ఏర్పాటు చేశారు. ఇదే సర్వే నంబర్లో కొంత కుంట చెరువు నీటితో నిండి ఉండేది. ఈ భూమిలో ఆ డివిజన్ కాలనీ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ పార్క్, ఓపెన్ జిమ్, మినీ గ్రంథాలయం కోసం ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ నల్ల స్వరూప రాణి రెడ్డి, చీఫ్ విప్ వినయ్ భాస్కర్, కలెక్టర్‌లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు.

వాస్తవాలను వక్రీకరించడం..ప్రజలను తప్పుదోవ పట్టించమే



నవతెలంగాణ-నర్సంపేట

సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వాస్తవాలను వక్రీకరణ చేయడం వల్ల ప్రజలను తప్పుదోవ పట్టించడమే అవుతుందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేవూరి మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానాలను మరిచి కొత్త హామీలతో మరిపించడంలో సీఎం కేసీఆర్‌కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఇస్తామని, ఎక్కడ స్థలం ఉంటే అక్కడే ఇళ్లు మంజూరు చేస్తామని కేసీఆర్ మరో సారి ప్రజలను మభ్యపెడుతున్నాడని విమర్శించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీరు కేసీఆర్ నోటిలో నుంచే పుట్టినట్లుగా ఉందని ఎద్దేవాజేశారు. మెడికల్ కళాశా తన కృషి వల్లనే వచ్చిందని ప్రతిపక్ష నాయకులు ఎవరు అభినందనించడం లేదని అనడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యా కేంద్రం విరసిల్లిందంటే నాడు తాను రెవెన్యూ డివిజన్ తీసుకరావడం వల్లనే సాధ్యమైందన్నారు. మూలాలను వొదిలిపెట్టి పాలసీ ప్రకారం మంజూరైన మెడికల్ కళాశా తన కృషి వల్లనే వచ్చిందని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా 250 పడకల ఆసుపత్రిని మంజూరు చేయడం వల్లనే మెడికల్ కళాశాల రావడానికి దోహదపడిందని తెలిపారు. దానికి బీజం వేసింది తానేన్నారు. తన హయంలోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం వల్లనే నేడు సాధ్యమైందన్నారు.

మార్కెట్ యార్డు, రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ వంటి మౌళిక సదుపాయాలు ఏర్పాటు అయ్యాయని చెప్పారు. ముందుగా తనను అభినందించినట్లయితే నిన్ను ప్రజలు అభినందిస్తారని ఎమ్మెల్యేను ఉద్దేశించి అన్నారు. జూరాల టూ పాకాల అన్నావు ఏమైందని, మిర్చి పరిశోధన కేంద్రం ఎక్కడ ఏర్పాటు చేశావని ప్రశించారు. సీడబ్ల్యూసీ ఆమోదం లేకుండా ప్రాజెక్టులు చేపట్టకూడదని కనీస అవగాహన లేని ఎమ్మెల్యే అంటూ విమర్శించారు. ధర్మారం నుంచి నర్సంపేట వరకు ఇండస్ట్రీయల్ కారిడార్ చేస్తానని చెప్పి ఎక్కడకు పోయిందన్నారు. కనీసం అందుకు అనుగుణంగా మౌళిక వసతులు కల్పన చేయడంలో విఫలమైయ్యాడన్నారు. కుమ్మరి కుంటను మోడల్ ఏరియాగా చేస్తానని హామీనిచ్చిన నీవు ఒక్క సారి అయినా బూట్లు లేకుండా తిరిగావన్నారు. కాలనీలన్నీ మురికి కుంపగా మారాయని ఆందోళన వ్యక్తంచేశారు. నర్సంపేట బీఆర్ఎస్ నాయకులతో రియల్ ఎస్టేట్ దందాకు అడ్డాగా మారిందన్నారు. గ్రీన్ ల్యాండ్‌లు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు వడ్డేపల్లి నర్సింగరావు, బాల్నే జగన్, రేసు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చిలువేరు రజనీభారతి, గుంటి వీరప్రకాష్, గూడూరు సందీప్, పంజాల రాము తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందించిన అశోక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పలు మతుల కుటుంబాలను శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. మండల కేంద్రంలోని కాగితాల సుదర్శన్, పత్తిరి రాజు, లక్కాకుల సతీష్ , యలమర్తి బాబు మరియు గురుకు స్వరూప అనారోగ్యంతో మరణించగా మతుల కుటుంబాలను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, ములుగు మండల అధ్యక్షులు ఎండి.చాంద్ పాషా, బీసీ సెల్ ములుగు మండల అధ్యక్షులు పొడాల ఓం ప్రకాష్, మండల ఇంఛార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలం పలు గ్రామాల్లో పలు కుటుంబాలను రాష్ట్ర నాయకులు, కాటారం పీఎసీఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పరామర్శించారు. బెగ్లూర్ గ్రామానికి చెందిన ఆకుల సదానందం మాజీ ఎంపీపీ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా శుక్రవారం దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..బెగ్లూర్ గ్రామ వాస్తవ్యులు తుంగ రాజయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. సూరారం గ్రామ వాస్తవ్యులు బాల్నే మల్లయ్య ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నించేది ఎవరు ?

నవతెలంగాణ-గోవిందరావుపేట

నేటి మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించేది ఎవరు? అన్న ప్రశ్న ఇప్పుడు మండల వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలలో వర్ష భావ పరిస్థితులు నిండని లక్నవరం చెరువు, కోటి రూపాయలు మరమ్మత్తులకు వెచ్చించిన ఇంకా మొదలుకాని పనులు అయోమయంలో మండల రైతాంగం రైతాంగ సమస్యలపై మాట్లాడేది ఎవరు.పలు గ్రామాలలో చిన్న వర్షానికి బురదమయం అవుతున్న వీధులు వీధుల నిండా పెరిగిన పిచ్చి మొక్కలు వాటితో ప్రజలుతున్న వ్యాధులు తదితర అంశాలపై గళం విప్పే నాయకుడు ఎవరు? ఎప్పుడు సమావేశాలు జరిగిన దాదాపు సగానికి పైగా శాఖల అధికారులు హాజరు కారు. అలాంటి హాజరుకాని అధికారులపై ఎలాంటి చర్యలు ఉంటాయని అడిగే నాధుడు ఎవరు. అధికారులే కాదు ప్రశ్నించాల్సిన ప్రజాప్రతినిధులు కూడా ఒక్కోసారి సగం మంది కూడా హాజరు కారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సమస్యలను పట్టించుకునేది ఎవరు. దీనికోసం శనివారం జరిగే మండల సర్వసభ్య సమావేశంలో వేచి చూడాల్సిందే మరి. ఇంకా అందని పెన్షన్లు అర్హులై ఉండి కూడా ఆఫీసు చుట్టూ తిరుగుతున్న పేద ప్రజానీకం సమస్యలను పట్టించుకునేది ఎవరు.? పలు గ్రామాల్లో సరిగా అందని మిషన్ భగీరథ నీరు సీజన్ స్టార్ట్ అయింది. వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తల విషయం హెల్త్ క్యాంపు ల నిర్వహణ తదితర అంశాలపై ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు సమస్యలను అధికారుల సమక్షంలో అడిగి పరిష్కారం చూపిస్తారన్న ఆశతో మండల ప్రజానీకం ఎదురుచూస్తున్నారు. నెలలు గడుస్తున్నా ఖాతాల్లో పడని ఉపాధి హామీ పథకం కూలి పైసలు, గొల్ల కురుమలకు ఇంకా అందని గొర్ల పంపిణీ, నాణ్యత లేక గోతుల మయమవుతున్న సిసి రహదారులు, పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు ప్రశ్నించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ లో కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమ కారులను విస్మరించి తెలంగాణ కోసం ఎలాంటి పోరాటం చేయని వారిని అక్కున చేర్చుకోవడం సరికాదన్నారు. ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకై ఈనెల 16న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ, ఆగస్టు 6న హైదరాబాద్‌లోని ఇందిర పార్కు వద్ద ఉద్యమకారుల ఆత్మ గౌరవ సభ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉంటుందని, ఈ కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యమ కారులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆకుల సదానందం సేవలు.. చిరస్మరణీయం

మాజీ ఎంపీపీ దశ దినకర్మ వేడుకల్లో గులాబీ నేతలు

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని బెగ్లూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యులు మాజీ ఎంపీపీ స్వర్గీయ ఆకుల సదానందం దశ దినకర్మ వేడుకలకు గులాబీ నేతలు శుక్రవారం హాజరై వారి చిత్రపటం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ అభివృద్ధికి, బెగ్లూర్ గ్రామానికి వారి కుటుంబం చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆకుల వారిల్లు అంటేనే ప్రజాసేవల నిలయం అని మాట్లాడుకుంటారని బీఆర్ఎస్ మండల నాయకులు పెండ్యాల మనోహర్ అన్నారు. తండ్రి ఆకుల నారాయణ బెగ్లూర్ గ్రామానికి ఏకగ్రీవ సర్పంచ్‌గా రెండు దశాబ్దాల పాటు పనిచేసి, ప్రజల మనిషి అని పిలిపించుకున్నారని, ఆయన బాటలో రాజకీయాల్లోకి వచ్చిన ఆకుల సదానందం ఎంపిటిసిగా సేవలు అందించడమే కాకుండా తెలంగాణకే జలధార కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం సమయంలో ఎంపీపీగా పనిచేశారని మహదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉన్నంత వరకు ఆయన పేరు స్థిర స్థాయిలో గుర్తుంటుందని మండల నాయకులు చల్ల ఓదెలు అన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు తడ్కల రమేష్, జాగృతి మహేష్, మందరగిరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం డైరెక్టర్ కూరతోట రాం చంద్రం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి సోదరి వివాహానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో 1990-91లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తన తోటి స్నేహితుడు జాకిర్‌హుస్సేన్ సోదరి యాకూబీ వివాహం శుక్రవారం మండల కేంద్రంలో జరుగగా మిత్ర బందం వధువు తల్లికి జైనాబీకి రూ.30వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాగా మిత్రుడు జాకిర్‌హుస్సేన్ గత నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా అప్పుడు కూడా వారి కుటుంబానికి తోటి స్నేహితులు కలిసి ఆర్థిక సాయం చేశారు. స్నేహితులకు బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకులమర్రి ప్రదీప్‌రావు, చంద్రశేఖర్, ఆరిఫ్, వలిబాబా, ఇర్సవడ్ల భిక్షపతి, బాలోజీ బ్రహ్మం, జలీల్, లక్ష్మినర్సయ్యలు పాల్గొన్నారు.

'శిశుమందిర్'లో గోరింటాకు ఉత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్

శిశుమందిర్ పాఠశాలలో గోరింటాకు ఉత్సవం శుక్రవారం మహదేవపూర్ శిశుమందిర్ పాఠశాలలో గోరింటాకు ఉత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థుల చేతులకరు గోరింటాకు(మైదాకు) పెట్టడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహణాచార్యులు మాట్లాడుతూ గ్రీష్మఋతువు వెళ్లి వర్ష ఋతువులోకి ప్రవేశిస్తున్న సందర్భంలో శరీరంలోని వేడిని తగ్గించేలా గోరింటాకు ఉపయోగపడుతుందని, మహిళలకు గోరింటాకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.



రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-చిట్యాల

టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి పాల్గొని మాట్లాడారు. ఉచిత కరెంటు ఇస్తామని చెప్పుకునే బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్తులో పలు అవినీతి అక్రమాలకు పాల్పడిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక రేవంత్ రెడ్డి మాటలని వక్రీకరించి అనవసరమైన రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. ప్రజలంతా గమనిస్తున్నారని రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని జోస్యం అని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. అనవసర విషయాలను తీసుకొని రాజకీయ పబ్బం గడుపుతున్న బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ చిలుకల రాజా కొమురు కొమురయ్య సాంబయ్య దొడ్డి కిష్టయ్య సారయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల నిరవధిక సమ్మె

మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ జన్ను రవి

నవతెలంగాణ-ములుగు





పంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారం, పర్మినెంట్ కృష్ణ మాదిగ పోరాటంతోనే సాధ్యమని మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ జన్ను రవి మాదిగ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది చేపట్టిన 9వ రోజు సమ్మెను ఉద్దేశించి శుక్రవారం జన్ను రవి మాదిగ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గ్రామపంచాయతీలతో గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి అనే ప్రధానమైనటువంటి లక్ష్యంతోనే కరోనాను కూడా లెక్కచేయకుండా సేవలందించినటువంటి తాత్కాలిక కాంట్రాక్టు ఉద్యోగులైన పంచాయతీ సిబ్బందిని, పారిశుధ్య కార్మికులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ స్వరాజ్యం అంటే పల్లెలను ఆరోగ్యంగా పరిశుభ్రంగా ఉంచడమే అనే విషయాన్నివిస్మరిస్తూ పంచాయతీ సిబ్బందికి పర్మినెంట్ చేయకుండా కాలయాపన చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెకు సంఘీభావంగా మద్దతు ఇచ్చిన ఎంఈఎఫ్ మహాజన పారిశుధ్య కార్మికుల, ఉద్యోగుల సమాఖ్య కోఆర్డినేటర్ నెమలి నర్సయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ కనకం దాస్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పి)టౌన్ అధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ, మండల నాయకులు రత్నం, మొగిలి మాదిగ, మాదిగ మహిళా సమాఖ్య (ఎంఎంఎస్) జిల్లా కన్వీనర్ బట్టు మమత రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్‌లో:

మండలంలోని గ్రామపంచాయతీ సమ్మె చేస్తున్న కార్మికుల దగ్గరికి వెళ్లి వారికి మద్దతు తెలిపి వారికి ఒకరోజు భోజనాలకు సరిపడ రైస్ బ్యాగ్ నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది. ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలీ మారుతి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల పనులను గుర్తుచేసి వారు చేసే పనులను ఒక్క రోజు కూడా ఎవ్వరు చేయలేరన్నారు మనం ఎంత చేసిన తక్కువేనని, వారు చేసే పనులకు ప్రతి ఒక్కరికి పాదాభివందనాలు అని చెప్పడం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు దీనికి ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ చింతకింది రాజు, ఫోటోగ్రాఫర్ బల్ల సంప, ఉదరి హరీష్, తది ఇతరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులను అడ్డుకున్న గ్రామపంచాయతీ కార్మికులు

కాటారంలో:

కాటారం మండలంలోని అంబేద్కర్ కూడలిలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు గత ఎనిమిది రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తుండగా శనివారం కాటారం ఎంపీఓ ఉపేంద్రయ్య ప్రైవేటు కూలీలతో పనులు చేయిస్తుండగా సిఐటియు నాయకులు అడ్డుకున్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చే వరకు అధికారులు, కార్మికులు సహకరించాలని కోరారు. ఇతర కూలీలతో పనులు చేయించడం సరికాదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్యాల శశికుమార్, సిఐటియుసి మండల కోశాధికారి ఆత్కూరి రవి తదితరులు ఉన్నారు.

ప్రజా ప్రతినిధులకు జీపీ కార్మికుల వినతిపత్రాలు

మహదేవపూర్:

మహదేవపూర్ మండలకేంద్రంలో శుక్రవారంగ్రామపంచాయతీ సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు అందజేశారు. సర్పంచ్ శ్రీపతి బాబు, ఆకుతోటసుధాకర్, మంచినీళ్ల దుర్గయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, కోట రాజబాబు, సీనియర్ నాయకులు వామన్ రావులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఠాకూర్ కేసర్ సింగ్, ఐదు మండలాల ఇన్‌ఛార్జీలు కుమ్మరి రాజబాబు, మండలంలోని అన్ని గ్రామపంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం చేసుకున్న సెంట్రల్ డ్రగ్ కంట్రోలర్ రామ్ కిషన్

నవతెలంగాణ చిట్యాల



మండల లోని బాసింగ్ పల్లి గ్రామానికి చెందిన సెంట్రల్ డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ డాక్టర్ ఏ. రామ్ కిషన్ రేగొండ మండలంలోని లక్ష్మీ నరసింహ స్వామిని శుక్రవారం దర్శనం చేసుకున్నారు. లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం కోసం వారి తమ్ముడు దేవేందర్ నాయక్ తో కలిసి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని బాసిన్ పల్లి గ్రామానికి చెందిన రామ్ కిషన్ సెంట్రల్ డిప్యూటీ కంట్రోలర్ గా పనిచేస్తూ సమయాన్ని కేటాయించుకుని తన సొంత ఊరు దగ్గరలో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

ఆత్మహత్యకు కారణమైన వ్యక్తికి జైలు శిక్ష, జరిమాన

ప్రిన్సిపాల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి బృంగి శ్రీనివాసులు తీర్పు

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆత్మహత్యకు కారణమైన వ్యక్తికి 5 ఏండ్లు జైలు శిక్షతో పాటు రూ.5వేలు జరిమానా విధిస్తూ ప్రిన్సిపాల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జీ బృంగి శ్రీనివాసులు ఉత్తర్వు లు జారీ చేసినట్లు కేయూ పోలీసులు తెలిపారు. జరిమాన చెల్లించని యెడల మరో 5 నెలల పాటు జైలు శిక్షను పొడగిస్తూ ఉత్తర్వులో పేర్కొన్నారు. పోలీసుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే... జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంతంగి స మ్మయ్య కుమారుడు పంతంగి శ్రీకాంత్ ఆలియాస్ కిరణ్ (32) తన భార్య అరు ణతో కలిసి భీమారం ఎస్‌వీఎస్ కళాశాల సమీపంలో ఓ అద్దె ఇంట్లో జీవనం సాగి స్తున్నారు. వీరికి 4 సంవత్సరాల కుమారుడు. ఈ క్రమంలో నెక్కొండ మండలం తోపెనపల్లికి చెందిన అంబటి వీరారెడ్డి కుమారుడు మహెందర్‌రెడ్డి ఎస్‌వీఎస్ కళాశాల సమీపంలోనే శ్రీకాంత్‌అరుణ దంపతులు ఉండే పక్క పోర్షన్‌లోనే అద్దెకు ఉంటున్నాడు. దీంతో మహెందర్‌రెడ్డి తన సెల్ ఫోన్ ద్వారా అరుణకు అసభ్య మెసేజ్‌లు పెడుతూ ఉండడం గమనించి శ్రీకాంత్ కొంత మానసిక ఇబ్బందులకు గురయ్యాడు. దీంతో ఈ విషయంపై శ్రీకాంత్‌కు మహెందర్‌రెడ్డికి మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్థాపం చెందిన శ్రీకాంత్ 3వ తేదీ ఫిబ్రవరి 2017న వీరు అద్దె ఉంటున్న ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయంపై శ్రీకాంత్ తండ్రి సమ్మయ్య కేయూ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై జి.సుబ్బారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ప్రస్తుత కేయూ పోలీసు అధికారులు సతీష్, రాజుకుమార్‌లు కేసు వివరాలను కోర్టులో ప్రవేశపెట్టారు. పీపీ జి.భద్రయ్య, లైజెనింగ్ అధికారి డి.వెంకటేశ్వర్లు, సీడీఓలు కె.రాజేందర్, పి.సంజయ్‌కుమార్‌ల సాక్ష్యాధారాలను పరిశీలించి ప్రిన్సిపాల్ అసిస్టెంట్ సేషన్స్ జడ్జీ బృంగి శ్రీనివాసులు శుక్రవారం మహెందర్‌రెడ్డికి 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ.5వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఒకవేళ జరిమాన చెల్లించని యెడల మరో 5 నెలల పాటు జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



నిరుపేద కుటుంబానికి ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కన్నెపల్లి గ్రామానికి చెందిన పిట్టల చిన్నక్క వీరికి ఇద్దరు కుమారులు నిరుపేద కుటుంబం కావడంతో కూలి పని చేసుకుంటూ భార్య భర్తలు కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. గత సంవత్సరం ప్రమాదవశాత్తు పెద్ద కొడుకు చనిపోవడం జరిగింది. అప్పటినుండి బాధలో ఉన్న అమ్మా నాన్నకు చిన్న కొడుకు శేఖర్ (18) ఇంటర్ చదువుకుంటూ మధ్య మధ్యలో కూలి పనికి వెళ్తా అమ్మానాన్నలకు చేదోడువాదోడుగా సహాయపడేవాడు. ఇటీవల ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ లో చిన్న కొడుకు శేఖర్ కూడా చనిపోవడంతో వారి పరిస్థితి అర్థం చేసుకొని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి గారు వాళ్ల ఇంటికి వెళ్లి పరామర్శించి బాధపడకండి అమ్మ నేను మీ పెద్ద కొడుకుల ఉండి మీకు ఏ ఆపద వచ్చిన నేను మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చి వారికి 3000 వేల రూపాయలు ఇచ్చి రైస్ బాగ్ ఇవ్వడం జరిగింది అలాగే 11వ రోజు కార్యక్రమం కూడా నేనే దగ్గర ఉండి చేపిస్తానని అన్నారు, దీనికి ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోసన్న, సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జ్ చింతకింది రాజు, ఫోటోగ్రాఫర్ బల్ల సంపత్, తది ఇతరులు పాల్గొన్నారు,



మొక్కలు నాటాలి విధిగా సంరక్షించాలి

10వ వార్డు కౌన్సిలర్ బద్ది సమ్మయ్య

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

సమాజంలో ప్రతి ఒక్కరు వాతావరణ పరిరక్షణకు మొక్కలు విరివిగా నాటాలని, అంతే బాధ్యతగా సంరక్షించాలని భూపాలపల్లి మున్సిపాలిటీ పదో వార్డు కౌన్సిలర్ బద్ది సమ్మయ్య అన్నారు. 9వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా వార్డు పరిధిలోని పుల్లురామయ్యపల్లిలో మున్సిపల్ కమిషనర్ అనిల్‌కుమార్‌తో కలిసి ఇల్లిల్లు తిరుగుతూ మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం సమ్మయ్య మాట్లాడుతూ 10వ వార్డులోని ప్రజలంతా ప్రతి ఇంటికి 6 మొక్కలు నాటి వాటిని బాధ్యతతో సంరక్షించాలన్నారు. మొక్కలు మానవ మనుగడకు ఎంతో ఉపయోగపడుతాయని, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి సహజమైన ఆక్సిజన్‌ను మొక్కలు విడుదల చేస్తాయన్నారు. మొక్కలు విరివిగా నాటడం ద్వారా వాతావరణ సమతుల్యం ఏర్పడి వర్షాలు కురిపిస్తాయని, తద్వారా రైతులకు పంటలు పండడానికి పుష్కలమైన సాగునీరు అందుతుందన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ 10వ వార్డు అధ్యక్షుడు అరిగోప్పుల రామారావు, ప్రధాన కార్యదర్శి చింతనిప్పుల వెంకన్న, యూత్ అధ్యక్షుడు నన్నేని విష్ణురావు, పార్టీ సీనియర్ నాయకులు ఆకుల సతీష్, చింతలపల్లి వెంకట్రావు, సిహెచ్. మల్లయ్య, సంపత్‌రావు, వెంకట్రావు, మలహల్‌రావు, మెప్మా డీఎంసీ వేములవాడ రాజేశ్వరి, పంపు ఆపరేటర్ పాముకుంట్ల శ్రీనివాస్, ఆర్పీలు కుమార్, రజిత తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ వైద్యుల వ్యాఖ్యలు సరికాదు

ఆర్ఎంపీ, పీఎంపీల వెల్ఫేర్ అసోసియేషన్

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

ఆర్ఎంపీ, పీఎంపీలకు ట్రేనింగ్ సర్టిఫికెట్లు ఇవ్వాలన్న ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న జూనియర్ డాక్టర్ల వ్యాఖ్యలు సరి కాదని ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆర్ఎంపీ, పిఎంపీలు ఏ రోజు డాక్టర్లుగా చలామణి కాలేదని, పేద ప్రజలకు సేవ చేయడంలో తమ జీవిత కాలాన్ని అంకితం చేసిన వారు ఉన్నారని గుర్తు చేశారు. మారుమూల ప్రాంతాలలో ఆదివాసి తండాలలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఆదాయాన్ని ఆశించకుండా వైద్యం చేసేది గ్రామీణ వైద్యులేనన్నారు. ఏళ్ల తరబడి వైద్యం చేస్తున్నప్పటికీ నిత్యావసరాలకు నోచుకోని గ్రామీణ వైద్యులు ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత చేస్తున్న ఏప్రభుత్వాలు గుర్తించలేదని, మంత్రి హరీష్‌రావు చొరవతో ఈనాడు తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసిఆర్ మానవతా ధృక్పథంతో గుర్తించడం సంతోషకరమని, ఈవిషయాన్ని జూనియర్ డాక్టర్లు జీర్ణించుకోలేకపోవడం బాధాకరమన్నారు. గ్రామీణ వైద్యులు పరిమితికి మించకుండా వైద్యం చేసేందుకు సంఘానికి కట్టుబడి ఉన్నారని గుర్తు చేశారు. సమాజంలో ఒక గుర్తింపు కొరకే తప్ప ఎలాంటి లాభార్జన ధ్యేయం కాదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల పేరిట ప్రైవేట్ క్లినికల్‌ను ఏర్పాటు చేసుకొని ప్రజల వద్ద నగదు వసూలు చేసి వైద్యం అందిస్తున్న డాక్టర్ల సంగతి ఏంటని, ఆర్ఎంపీల ప్రోత్సాహం లేకుండా వైద్య వృత్తిలో రాణించిన డాక్టర్లు ఉన్నారా అని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో సీనియర్ వైద్యులు సాంబయ్య, చైర్మన్ లక్ష్మీనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, అధికార ప్రతినిధి రాజేందర్, చారి, ప్రధాన కార్యదర్శి బాలరాజు, కోశాధికారి రమేష్, ఈసి మెంబర్, మీడియా కన్వీనర్ బోయిని రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

బీవైఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధి రమేష్‌యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

శ్రీకృష్ణుని రూపంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని వ్యతిరేకిచ్చిన యాదవ కుటుంబ సభ్యులను మానసికంగా వేధిస్తున్నారని, ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకులు మేకల మల్లిబాబుయాదవ్ పైన అధికార పార్టీ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని భారత యాదవ సమితి రాష్ట్ర సిద్ధి రమేష్‌యాదవ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రములో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో ఖమ్మం పట్టణంలో శ్రీకృష్ణుని రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని వ్యతిరేకించినందుకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తన అనుచరులతో ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకులైన మేకల మల్లిబాబుయాదవ్‌పైన అధికార దర్పణంతో తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా నాన్‌బెయిల్ కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని ఖండించారు. శ్రీకృష్ణుని రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్ర హాన్ని ప్రతిష్ఠించాలనే పంతంతో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అధికార దుర్వి నియోగానికి పాల్పడుతూ ఓడిపోతామనే భయంతో యాదవ సంఘ జిల్లా నాయ కుల కుటుంబ సభ్యులను మానసికంగా వేధిస్తున్నారన్నారు. ఇలాంటి దుశ్చ ర్యలను మానుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

డయల్ యువర్ డీఎంకు విశేష స్పందన

వరంగల్-2 డిపో మేనేజర్ సురేష్

నవతెలంగాణ-ములుగు

డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని డిపో మేనేజర్ జి.సురేష్ తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో వివిధ ప్రాంతాలు హన్మకొండ, ములుగు జిల్లా ప్రజలు పాల్గొని తమ సలహాలు, సమస్యలు, సూచనలు తెలిపారు. ఈకార్యక్రమంలో వచ్చిన ఫోన్ కాల్స్ వివరాలు హనుమకొండ, పస్రా, ఏటూర్‌నాగారం, రొయ్యూరు, కమలాపూర్, మంగపేట, మల్లూరు, చెరుకూరు, వాజేడు ప్రాంతాల నుండి 14 ఫోన్ కాల్స్ వచ్చాయనీ, సలహాలు, సూచనలు, సమస్యలు పరిష్కారాలు డిపో మేనేజర్ సురేష్ వారి వారి సమస్యలను పరిశీలించి తగిన చర్య తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఎన్ జ్యోత్స్న పాల్గొన్నారు.

'దగాపడ్డ తెలంగాణలో మరో ఉద్యమం'

నవతెలంగాణ-ములుగు

దగాపడ్డ తెలంగాణలో (మార్పు కోసం) మరో ఉద్యమం చేపట్టాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మెరుగు మణికంఠ పిలుపునిచ్చారు. ఏబీవీపీ ములుగు నగర కార్యదర్శి మేడుదుల మమన్‌యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆగస్టు ఒకటిన జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని గోడపత్రికలను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కన్వీనర్ మెరుగు మణికంఠ మాట్లాడుతూ గత 8 ఏళ్ల గా కెసిఆర్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ రూ.5300 కోట్ల స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉంచిందని, ఉద్యోగాలు ఇవ్వకుండా పేపర్ లీకేజీలు చేసి నిరుద్యోగుల జీవితాలను ఆగం చేస్తున్నాడన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా రైతుబంధు ఇస్తున్నానని మోసం చేస్తున్నాడని, పేదపిల్లలు ఉండే వసతి గృహాల్లో వార్డెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు వేయలేని దుర్మార్గపు ఈప్రభుత్వం అని అన్నారు.కావున విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు కదిలి వచ్చి కెసిఆర్ అహంకారాలు పీటలు కదిలే గర్జన చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నగర సహకార్యదర్శులు ఉప్పల శ్రితాన్, చందు, హాస్టల్ కన్వీనర్ పొరిక జశ్వంత్, మాలో చైత్ర, అఖిల్, వరుణ్, సందీప్, పూర్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా సురేష్

నవతెలంగాణ-మహదేవపూర్



ఎమ్మార్పీఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షులుగా బెల్లంపల్లి సురేష్‌ను నియమించారు. శుక్రవారం మహదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మందకృష్ణ ఆదేశాల మేరకు మహదేవపూర్ మండల నూతన కమిటీని నియమించారు. అధ్యక్షులుగా బెల్లపల్లి సురేష్‌మాదిగ, అధికార ప్రతినిధి గా మంథని రవితేజ, ఉపాధ్యక్షుడు అంబాల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా కొయ్యల శ్రీనివాస్, కార్యదర్శిగా సకినారపు రాజు, కోశాధికారిగా చెన్నూరు రమేష్, సంయుక్త కార్యదర్శిగా చెకుర్తి మహేష్‌తో పాటు కార్యవర్గ సభ్యులు బెల్లంపల్లి ప్రవీన్ కుమార్, లింగాలమోహన్, నలబుగా గోపాల్, కొయ్యల సమ్మయ్యలను నియమించారు. ఈసందర్భంగా అధ్యక్షులు బెల్లపల్లి సురేష్ మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎస్సి వర్గీకరణ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు, తనపై పెట్టిన భాధ్యతను వమ్ము చేయకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు, తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు బట్టి విజయ్‌కుమార్, లింగాల సమ్మయ్య, నల్లబుగా ధర్మయ్యలతో పాటు ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ బదిలీ



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా స్థానిక సంస్థల అదనకు కలెక్టర్ అభిలాష అభినవ్ బదిలీ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. గత రెండు సంవత్సరాల క్రితం మహబూబాబాద్‌కు అదనపు కలెక్టర్‌గా వచ్చిన అభిలాష అభినవ్ తనదైన శైలిలో స్థానిక సంస్థల అభివృద్ధికి పాటుపడ్డారు. జిల్లాలో మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలను అభివృద్ధి పరచడంలో నిరంతరం కృషి చేశారు.

బీసీ వృత్తి దారునికి చెక్కు పంపిణీ



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 9వ తేదీన సంక్షేమ సంబరాల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం బీసీ కులవృత్తుల, చేతి వృత్తుల వారికి అందించే 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం క్రింద ప్రకటించారు. మహబూబాబాద్ పట్టణంలోని స్వర్ణకార సంఘం లబ్దిదారుడు మోత్కూరి యువరాజ్ మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లక్ష రూపాయల చెక్కును అందించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ శాసనభ్యులు బానోత్ శంకర్ నాయక్ చెక్కు అందజేసి మాట్లాడారు. త్వరలో చేతివృత్తి దారులందరికీ చెక్కులు పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, కమిషనర్ ప్రసన్న రాణి, వైస్ చైర్మన్ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగస్తులు వారి వారి వివరాలు అందివ్వాలి

తహసీల్దార్ యోగేశ్వర రావు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని వివిధ శాఖలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు వారి వారి 44 రకాల వివరాలను తహసిల్దారు కార్యాలయంలో అందజేయాలని తహసిల్దార్ యోగేశ్వర రావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల గురించి పై ఉన్నంత అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని వివిధ శాఖలో వివిధ నిర్వహిస్తున్న ఉద్యోగస్తులందరూ వారి వారి వివరాల జాబితాను తయారుచేసి ఆదివారంలోపు కార్యాలయంలో అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ నివేదికను పై అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. కావున ఉద్యోగస్తులు సహకరించాలని కోరారు

ప్రజా నాయకుడు మంగళపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూరు



ప్రజాసేవలో నిస్వార్థంగా ప్రజల కోసం పరితపించే ప్రజా నాయకుడు తొర్రూర్ జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అని వీరనరసింహ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి, వర్కింగ్ జర్నలిస్ట్ పస్తం సాంబ అన్నారు. తొర్రూర్ జెడ్పీ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలను డివిజన్ కేంద్రంలోని ఆయన నివాసంలోశుక్రవారం శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పస్తం సాంబ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా ప్రజల కష్టాలను తెలుసుకొని తన వంతు సాయం చేస్తూ ప్రజల కోసమే జీవిస్తున్న ప్రజా నాయకుడు తొర్రూర్ జెడ్పీ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అని తెలిపారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్పూర్తిగా భగవంతుని కోరుతున్నానని తెలిపారు. అనంతరం మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పస్తం సాంబ, కొండ్లే ఉమేష్‌లకు ఆయన కృతజ్ఞతాభివందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు జలగం శేఖర్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రాయశెట్టి వెంకన్న, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తురులో ఘనంగా గుంజేడు ముసలమ్మ జాతర

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని గుర్తురు గ్రామంలో గుంజెడు ముసలమ్మ పండుగ జాతర శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా నైవేద్యంతో కూడిన బోనాలను డప్పు చప్పుళ్ళ నడుమ ఆట పాటలతో నత్యాలు చేస్తూ దేవాలయానికి చేరుకొని మొక్కులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖ స్టేట్ డైరెక్టర్ లింగాల వెంకట నారాయణ గౌడ్, సర్పంచ్ మోత్కూరు రవీంద్ర చారి, ఎంపీటీసీ మెరుగు మాధవి, రైతు కో ఆర్డినేటర్ సింగారం కుమార్, కమిటీ అధ్యక్షుడు గుర్రం ఉప్పలయ్య, ముఖ్య నాయకులు మునుకుంట్ల సోమయ్య, మెరుగు సోములు, గంగినేని యాకయ్య, గుద్దేటి అబ్బయ్య, సోమరపు రాజు, అక్కపెలి పరమేష్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారి నిర్లక్ష్య వైఖరి విడనాడాలి : టీపీటీఎఫ్

నవతెలంగాణ-పాలకుర్తి

ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు జారీ చేయడంలో మండల విద్యాశాఖ అధికారి భగవాన్ నిర్లక్ష్య వైఖరి విడనాడాలని మండల టిపిటిఎఫ్ అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పి.వెంకటనరసయ్య అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో వారు మాట్లాడారు. పాఠశాలలను బలోపేతం చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులను సక్రమంగా అమలు పరుస్తూ, ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించవలసిన మండల విద్యాశాఖ అధికారి భగవాన్ అధికార దుర్వినియోగానికి యదేచ్చగా పాల్పడుతున్నారని,ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశంలో ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో ప్రభుత్వ నిబంధనలను సక్రమంగా అమలు పరచాలని, ఏ కేడర్ ఉపాధ్యాయులను ఆ కేడర్‌లోనే సర్దుబాటు చేయాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి మండలోని ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండాలని సూచించినందులకు అర్థాంతరంగా సమావేశం మధ్యలో వెళ్లిపోవడం ఏమిటని ప్రశ్నించారు. నేను పది మండలాలకు ఎంఈఓను నేను అందుబాటులో ఉండను,నాపై జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసుకోండి అని చెప్పడం బాధాకరం అన్నారు.అర్థాంతరంగా ఆగిపోయిన ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశాన్ని మండల విద్యాశాఖ నోడల్ అధికారి ఎన్.యాకయ్య నిర్వహించి ఉపాధ్యాయుల సర్దుబాటు పూర్తిచేసి పది రోజులు కావస్తున్నప్పటికీ ఉత్తర్వులు జారీ చేయకుండా ఎంఈఓ కాలయాపన చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతుంది. ఇలాంటి పరిస్థితులలో 8 మూతపడిన పాఠశాలల్లో 14 మంది ఉపాధ్యాయులు విద్యార్థులు లేక ఖాళీగా ఉంటున్నారు.మరొకవైపు సింగిల్ టీచర్‌తో కొనసాగుతున్న ఉపాధ్యాయులు పని భారంతో ఇబ్బంది పడుతున్నారు. రెండుసార్లు ఇద్దరు అధికారులు ఉపాధ్యాయ సంఘాల సమావేశం ఏర్పాటు చేసి ఉత్తర్వులు జారీ చేయకపోవడం వ్యక్తుల ప్రయోజనాలను కాపాడడానికా-వ్యవస్థ ప్రయోజనాల కోసమా తెలియడం లేదన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

సీఈఐఆర్ విధానం ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్ లభ్యం

నవతెలంగాణ-గార్ల



మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన భూక్య రజిత అనే బాధితురాలు ఇటీవల సెల్ ఫోన్ పోగొట్టుకోగా భాధితురాలు పిర్యాదు మేరకు పోయిన సెల్ ఫోన్‌ను సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను గుర్తించి శుక్రవారం బాధితురాలు రజితకు ఎస్సై బానోత్ వెంకన్న అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ చోరీ కి గురైన లేదా పోగొట్టుకున్న సెలఫోన్‌ల జాడను తెలుసుకునేందుకై సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సిఈఐఆర్) అనే విధానాన్ని రాష్ట్ర పోలీసు శాఖ కొత్తగా ప్రవేశ పెట్టడం జరిగిందని చెప్పారు. అత్యధికంగా ఉపయోగించే ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లలో సెల్‌ఫోన్ ప్రధానంగా మారిందని, ఈ నేపథ్యంలో సెల్ ఫోన్‌ల చోరీ, మిస్సింగ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. పోగోట్టుకున్న సెల్ ఫోన్‌లను గుర్తించేందుకై ప్రవేశ పెడుతున్న సీఈఐఆర్ గురించి సామాన్య ప్రజలలో, గ్రామాలలో, పట్టణాలలో విస్తత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.సెల్ ఫోన్ పోయిందని ఎవరైనా పోలీస్ స్టేషన్ కు వస్తే సంబంధిత రిసెప్షనిస్ట్ సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిల్ రిజిస్టర్ యాప్‌లో పూర్తి వివరాలు నమోదు చేయడం ద్వారా సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవరైనా చోరి చేసిన వెంటనే సీఈఐఆర్ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేస్తే దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుందని చెప్పారు.

పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకుడు..?

ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసం - ఆరా తీస్తున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

నవతెలంగాణ-పాలకుర్తి

టాస్క్ ఫోర్స్ పోలీసుల అదుపులో బిఆర్ఎస్ నాయకుడు ఉన్నట్లు సమాచారం. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ కొంతమంది యువకుల వద్ద భారీగా డబ్బులు వసూలు చేశాడనే ఆరోపణలతో బిఆర్ఎస్ నాయకున్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు గురువారం అర్ధరాత్రి అదుపులో తీసుకున్నట్లు తెలిసింది. ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ డబ్బులు తీసుకున్న టిఆర్ఎస్ నాయకుడు ఉద్యోగాలు ఇప్పించకపోవడంతో బాధిత యువకులు వరంగల్ సిపిని కలిసి ఇటీవలే ఫిర్యాదు చేశారనే సమాచారం. వరంగల్ సిపి ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ పోలీసు అధికారులు రంగంలోకి దిగి బిఆర్ఎస్ నాయకుడిని అదుపులోకి తీసుకొని వివరాలు సేకరిస్తున్నారని ప్రచారం జరుగుతుంది. టిఆర్ఎస్ నాయకుడి ఇంటిని టాస్క్ ఫోర్స్ పోలీసులు శుక్రవారం సాయంత్రం సోదాలు నిర్వహించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ యువకులను మోసం చేసిన బిఆర్ఎస్ నాయకుడితో ఇంకెంత మంది ఉన్నారనే కోణంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు విచారణ చేపట్టారు. ఈ విషయంపై ఎస్సై తాళ్ల శ్రీకాంత్‌ను వివరణ కోరగా టాస్క్ ఫోర్స్ పోలీసులు విచారణ చేస్తున్నారని తెలిపారు.

బేస్ క్యాంప్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ-కొత్తగూడ

తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని అటవీశాఖలో విధులు నిర్వహిస్తున్న బేస్ క్యాంప్ సిబ్బంది, ప్రొటెక్షన్ వాచర్లు అటవీ శాఖ ఉన్నతాధికారులను కోరుతున్నట్లు బేస్ క్యాంప్ సిబ్బంది శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 14 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న వాచర్లకు ఇచ్చే వేతనం కూడా తక్కువగా ఉందని పేర్కొన్నారు. చాలీచాలని వేతనంతో కుటుంబాలు నెట్టుకొస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

'నేనుసైతం' సీడ్ బాల్స్ రెడీ

నవతెలంగాణ-మహబూబాబాద్

ఈ ఏడాది వర్షాకాలానికి లక్ష విత్తన బంతులు తయారు

అటవీ ప్రాంతంలో వెదజల్లేందుకు సంస్థ సభ్యులు సిద్ధం

గత ఆరేండ్ల నుండి నిరంతరాయంగా కొనసాగుతున్న ప్రక్రియ



వర్షాకాలంలో అటవీ ప్రాంతంలో వెదజల్లేందుకు తయారు చేసే సీడ్ బాల్స్ (విత్తన బంతులు)ను 'నేనుసైతం' స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిఎండి సలీమా సిద్ధం చేశారు. శుక్రవారం మాట్లాడుతూ గత ఆరేళ్ళ నుండి ప్రతి ఏడాది వేసవిలో ఒకలక్ష విత్తన బంతులను తయారు చేయడం, వాటిని వర్షాకాలం ప్రారంభంలో మహబూబాబాద్ పట్టణశివారులోని గుర్రాలగుట్ట, జమాండ్లపల్లి అటవీ ప్రాంతాలలో వెదజల్లడం జరుగుతుందని, ఈ క్రమంలో భాగంగా ఈ ఏడాది వెదజల్లాల్సిన లక్ష నేరేడు పండ్ల విత్తన బంతుల తయారి పూర్తి అయిందని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అడవుల పెంపుతో పాటు వన్యప్రాణులకు శాశ్వతంగా ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో తమ సంస్థ ఆద్వర్యంలో సీడ్ బాల్స్ తయారీ చేసి, అటవీ ప్రాంతంలో వెదజల్లే కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఆరేళ్ళ నుండి ప్రతి ఏడాది నిరంతరాయంగా వేసవిలో లక్ష సీడ్ బాల్స్ తయారు చేసి, వానాకాలం ప్రారంభంలో పట్టణ శివారులోని గుర్రాలగుట్ట, జమాండ్లపల్లి అటవీ ప్రాంతాలలో వెదజల్లుతున్నామని అన్నారు. 2018లో నాటి కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి వెదజల్లిన నేరేడు పండ్ల విత్తన బంతులు ప్రస్తుతం చెట్లుగా మారడం ఆనందాన్నిస్తుందని అన్నారు. క్రమేపి అడవులు అంతరిస్తుండటంతో ఆహారం దొరకక వన్యప్రాణులు మత్యువాత పడుతున్నాయనే వాస్తవాన్ని గ్రహించి, సంస్థ ఆద్వర్యంలో తమవంతు బాధ్యతగా ప్రతి ఏటా వర్షాకాలంలో నేరేడు పండ్ల విత్తన బంతులను అటవీ ప్రాంతంలో వెదజల్లే కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈక్రమంలో భాగంగా అటవీ ప్రాంతంలో ఈ ఏడాది విత్తన బంతులు వెదజల్లే కార్యక్రమాన్ని ఆదివారం నుండి ప్రారంభించనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ నడుంబిగించి అటవీ ప్రాంతంలో పండ్ల మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాలని సలీమ పిలుపు నిచ్చారు.

గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని వెంకట్రాంపురం, బాలాజీపేట, బాల్యాతండా గ్రామ పంచాయతీలలో శుక్రవారం ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి .రవి గడపగడపకు కాంగ్రెస్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమై వారికి ప్రియతమ నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు ప్రకటించిన మేలును గురించిన (డిక్లరేషన్) సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం, ధరణి పోర్టల్ రద్దుచేసి పోడు భూములకు పట్టాల పంపిణీ, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు పావలా వడ్డీ రుణాలు, చేయూత పథకం కింద వద్దులు వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు చేనేత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు, డయాలసిస్ రోగులకు నెలకు 4000 రూపాయల పెన్షన్, తెల్ల కార్డున్న ప్రతి కుటుంబానికి 5 లక్షల వరకు అన్ని జబ్బులకు ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచిత వైద్యం, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇల్లుల మంజూరు, ప్రతి పేద కుటుంబానికి 9 రకాల నిత్యావసర సరుకుల (రేషన్) పంపిణీ, నిరుద్యోగులకు నెలకు 4000 రూపాయల నిరుద్యోగ భతి, ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్మెంట్, తెలంగాణ అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, నెలకు 25 వేల గౌరవ పెన్షన్, 18 సంవత్సరాలు పైబడి చదువుకునే ప్రతి యువతీకి ఎలక్ట్రిక్ స్కూటర్ అందజేత, కేజీ టు పీజీ ఉచిత విద్య తదితర సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని వారు ప్రజలకు వివరించారు. తెలంగాణలో ప్రజా సంక్షేమం బాగుండి, సమ సమాజ స్థాపన జరగాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని, కావున ప్రజలందరూ రానున్న 2023 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాల్సిందిగా వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాంపురం సర్పంచ్ బానోత్ రాము నాయక్, బాల్యతండా సర్పంచ్ బానోతు సుధాకర్, రామ్మోహన్, రామారావు, బండి యాదగిరి, రాములు, బద్రు, వీరన్న రాంబాబు, పంతు, దేవుల, మంగీలాల్, బాలాజీ, శ్రీను, శంకర్, వల్లాల వెంకన్న, విక్రం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ...

మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు తగిర సత్యనారాయణరెడ్డి తండ్రి తగిర అమతరెడ్డి ఇటీవలే మరణించగా వారి చిత్రపటానికి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జి.రవి పూలమాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల కాంగ్రెస్ నాయకులు వాసిరెడ్డి మన్మధరావు శుక్రవారం హఠాన్మరణం చెందడంతో వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు ముసలయ్య, మండల మహిళా అధ్యక్షురాలు నిర్మల రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, ఇల్లందు పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుమల్, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ అధ్యక్షులు ఆనంద్, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాషా, రవి, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి గొప్పది

మహబూబాద్ ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి

నవతెలంగాణ-నెల్లికుదురు



అన్ని వృత్తుల కెల్లా ఉపాధ్యాయ వృత్తి గొప్పదని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ హై స్కూల్ పదోనోపాధ్యాయుడు ఖలీల్ అహ్మద్ పదవి విరమణ కార్యక్రమాన్ని శుక్రవారం ఫంక్షన్ హాల్‌లో ఎంఈఓ గుగులోతు రాముతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం వివిధ రంగాల వృత్తిలో ఉన్నప్పుడు ఉద్యోగస్తులుగా మన గుర్తింపు చేసిన సేవ పిల్లలకు చెప్పిన పాఠాలు నేర్పిన మంచి అలవాట్లు గుర్తింపులు ఇస్తాయని అన్నారు. అందులో భాగంగా ఈ పదవి విరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయుడు ఖలీల్ అహ్మద్ చాలా ఓర్పు నేర్పుతో ఎంతోమంది విద్యార్థి విద్యార్థులకు బోధించిన పాఠాలు నేర్పిన అలవాట్లు చేసిన సేవ ఎంతో గొప్పదని తెలిపారు. ఈ ప్రధానోపాధ్యాయుడు పదవి విరమణ పొందడం బాధ అయినప్పటికీ ఒక ప్రక్క ఉద్యోగరీత్యా విరమణ పొందడం సహజమని అన్నారు. అయినప్పటికీ ఈ వృత్తిలో కష్టతరమైన ఆయన మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని తెలిపారు. ఆయన ఎక్కడ విధులు నిర్వహించిన మంచి గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి అని తెలిపారు. ఆగురువు బోధించిన విద్యార్థులు ఎంతో మంది వచ్చి గౌరవంగా శాలువాతో ఘనంగా సత్కరించి నా మధ్యలో నుంచి పదవి విరమణ పొందడం బాధాకరమని కంటతడి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గూగులోతు రాము, స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, ఎంపీటీసీ వెన్నాకుల వాణి శ్రీనివాస్, ప్రభుత్వ హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు జీవన్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.

అనాథలు కాదు... అండగా ఉన్నాము : ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు



నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన వర్షిత్, వర్షిత అనే ఇద్దరు అనాథ చిన్నారులు కాదు... అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని మహబూబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల కుటుంబాన్ని వెళ్లి వారిని పరిశీలించి మృతి చెందిన తల్లిదండ్రుల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి చిన్నారులకు ఆర్థిక సహాయం శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోవడం బాధాకరమని అన్నారు. వారిని అన్ని విధాల ఆదుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇలాగే కొంతమంది ఉంటే వారిని కూడా ఆదుకుంటున్నామని దానిలో భాగంగానే వీరిని కూడా అన్ని రకాలుగా బాగోగులు చూసుకునే బాధ్యత తీసుకుంటానని అన్నారు. వీరు ఎంత చదువుకున్న చదివించే బాధ్యత నాదే అని తెలిపారు. చిన్నారులకు ఎకౌంటు తీసి వారి ఖర్చులు నిమిత్తం ఆ ఖాతాలో కొంత సొమ్మును జమ చేస్తామని వారు ఖర్చుల నిమిత్తం వాడుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అంతే కాకుండా ఆ చిన్నారుల బాగోగుల కోసం మీరు అనాథలు కాదు... మేము అండగా ఉన్నాం... అంటూ గ్రామస్తులు కొంత అమౌంట్ వసూలు చేయడం మంచి పని అని వారిని అభినందించారు. చిన్నారుల తల్లిదండ్రులు 4యేండ్ల క్రితం అమ్మ వంట వండుతూ చీర అంటుకొని, మొన్ననే నాన్న కూలీ పని చేస్తూ కిందపడి మరణం చెందారు. మృతి చెందిన వారి ఆత్మ శాంతి కలగాలని వారి పిల్లలను అన్ని రంగాలు అభివృద్ధిపరిచేందుకు మేము కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, స్థానిక ఎంపీటీసీ ఆదూరి సుభాషిని కలధర్ రాజ్, మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకరెడ్డి, మహబూబాద్ జిల్లా యూత్ అధ్యక్షులు యల్ల మురళీధర్ రెడ్డి, ఎంపీటీసీలో ఫోరం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ ప్రకాశం వెంకటేశ్వర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ యాదవ్, గ్రామ పటి అధ్యక్షులు డోనాకాని శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యసం రమేష్, మాధురి, ప్రశాంత్, పోరాడ్ల గణేష్, మండల మీడియా ఇంచార్జ్ ఎడ్ల మహేష్, దాసరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రెండవ విడత పాఠ్య పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-నెల్లికుదురు



సర్కార్‌బడుల్లో చదువుకుంటున్న విద్యార్థునీ, విద్యార్థులకు అందుబాటులో సకల సౌకర్యాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం 2వ దఫా పాఠ్యపుస్తకాలను మండలంలోని వివిధ పాఠశాలలకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వం మన ఊరు-మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నేలా తీర్చిదిద్దుతుందన్నారు.మునుపెన్నడూ లేని విధంగా ప్రభు త్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్‌లు అందివ్వడం బ్రేక్ ఫాస్ట్‌లో రాగిజావ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రమ, ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి, సురేష్ రెడ్డి, రమేష్, రంజాన్, మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ మస్కపురి సుధాకర్, సిఆర్పిలు జంపాల కవిత, ధరావత రవి, ఐఈఆర్‌పియాకయ్య, కంప్యూటర్ ఆపరేటర్ హెచ్.ఉపేందర్, మెసెంజర్ రత్నపురపు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డైరీకి పాడిరైతుల పాలు వద్దంటున్నారు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పాలసేకరణపై దృష్టించకపోగా, ప్రభుత్వ డైరీకి పాడిరైతుల పాలు పోస్తుంటే జిల్లా డిప్యూటీ డైరెక్టర్ వద్దంటున్నారని సాదం రమేష్, నీల సోమన్న, గాండ్ల రాజు ఆరోపించారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. మండల కేంద్రంలోని పాడి రైతులు మునిగాల సంపత్, నీల సోమన్న, ఇందిరానగర్ గాండ్ల రాజు, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, సత్తు రవి, రాజు, గోనెల రాజేందర్, నక్క రవి, ఇంకా అనేక మంది పాడిరైతులు డైరీ ఫామ్ ద్వారా రోజుకు సుమారు 25వందల లీటర్ల పాల సేకరణ అవుతుందని, పాలను విజయడైరికి పోయాలని కొంతమంది సోసైటీ అధ్యక్షులు, సూపర్ వైజర్, మేనేజర్ లను అడిగితే అడిగి పాలు తెస్తే వారు గతంలో ప్రైవేట్ డైరీకి పాలు పోసే వారని, తీసుకుంటే మీ ఉద్యోగాలు ఊడతాయని డీడీ బెదిరిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విజయడైరీతో పాటుగా, ప్రైవేట్ డైరీలైన నల్లగొండ మదర్ డైరీ, కరీంనగర్ ముల్కనూర్ డైరీల రైతులు పాలు పోస్తూ పాడిరైతులకు లీటరు చొప్పున 4 రూపాయల ప్రోత్సాహకం కూడా ఇస్తున్నారన్నారు. పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా చెలామణి అవుతున్న ఓ వ్యక్తి సొసైటీలకు సంబంధం లేకుండా, కలెక్టర్‌కు పరిచయం చేస్తూ, డీడీ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని, రాజకీయ నాయకుని మాదిరి భిన్నంగా వ్యవహరిస్తూ, తాను చెప్పిందే శాసనంగా చెపుతూ, విలాసాలకు తావు ఇస్తున్నారని, తక్షణమే కలెక్టర్ స్పందించి, పాడి రైతుల సమస్యలని పరిష్కరించాలనిడిమాండ్ చేస్తూ, విజయడైరీ యాజమాన్యం పాలు సేకరించాలని, లేని పక్షంలో రైతులంతా సంఘటితమై నిరసన కార్యక్రమంలో చేస్తామని హెచ్చరించారు.

బండా ప్రకాష్‌ను కలిసిన ముదిరాజ్ నాయకులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



శాసన మండలి డిప్యూటీ చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాష్‌ను చిల్పూర్ మండలం ముదిరాజ్ మహాసభ నాయకులు, మత్స్య సొసైటీల నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మత్స్య పరిశ్రమతో మత్స్య సంపద పెరిగిందని, ఆర్థికంగా బలోపేతం చెందాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు గుర్రపు వెంకన్న, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు జంగిటి కుమారస్వామి, సొసైటీ అధ్యక్షులు యాట రమేష్, గ్రామ అధ్యక్షులు పిట్టల కిష్టయ్య, పిట్టల రవి పాల్గొన్నారు.

మంత్రి దయాకరరావు కలిసిన జెడ్పీటీసీ గుడి

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఇటీవల విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకొని వచ్చిన పంచాయితీ రాజ్ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుని శుక్రవారం లింగాల ఘనపూర్ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మర్యాద పూర్వకంగా కలిసి హర్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

జీపీ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని ఛాగల్ గ్రామానికి చెందిన ఆసారపు గట్టయ్య మరణించగా, శుక్రవారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పొన్న రాజేష్, బూర్ల రవి, బాస్కుల సామ్యేల్, సమ్మయ్య, ఆకుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించడమే మా కర్తవ్యం

నవతెలంగాణ-కొత్తగూడ

గిరిజన దర్బార్‌తో గిరిజన ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ కర్తవ్యమని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. కొత్తగూడ గూడూరు గంగారం మండలాల ప్రజల సమస్యల పరిష్కరించేందుకు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో గిరిజన దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీలో నివసిస్తున్న గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని ఏర్పాటుచేసిన గిరిజన దర్బార్ అంటే నిర్లక్ష్యం ఎందుకు అని గిరిజన దర్బార్‌కు హాజరుకాని వివిధ శాఖల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా మండలాల నుండి అందరూ అధికారులు వచ్చారా అంటూ ప్రశ్నించారు. ఫారెస్ట్ రేంజర్లు, ఇండియన్ బ్యాంక్ మేనేజర్‌తోపాటు వివిధ శాఖల అధికారులు హాజరు కాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. హాజరుకాని వారికి షోకాస్ నోటీసులు పంపించాలని ఏపీ కు సూచించారు. అనంతరం కొత్తగూడ గూడూరు గంగారం ఖానాపురం మండలాల నుండి వచ్చిన సుమారు 110 వినతి పత్రాలను స్వీకరించారు. వితంతు పెన్షన్లు రావడంలేదని ఇద్దరు మహిళలు పీఓను ఆశ్రయించగా సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో భారత్‌కి సూచించారు. గురుకుల పాఠశాలలో సీట్ కోసం ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు రావడంతో వాటిని వీలైనంతవరకు పరిష్కరించాలని ఆర్‌సిఓ రాజ్యలక్ష్మికి సూచించారు. గ్రీవెన్స్‌కి వచ్చిన వినతి విలను త్వరితగతిన పరిష్కరించేందుకు వినతులను ఆయా శాఖలకు బదిలీ చేస్తామని పిఓ అంకిత్ అర్జిదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంత నాయక్, ఏటిడిఓ భాస్కర్, మూడు మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం



గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి తొమ్మిదవ రోజు చేరుకుంది. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దూసరి గణపతికి కార్మికుల సంఘం ఆధ్వర్యంలో వివిధ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు యాకుబ్ మాట్లాడుతూ జిపి కార్మికులను ప్రభుత్వ వెంటనే పర్మినెంట్ చేయాలని, ఉదోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యకమంలో కార్మికులు ఉన్నారు.

గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నర్సింహులపేట

మండలంలోని అన్ని గ్రామాలు తండాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులుసతీష్ అధికారులను ఆయన కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి మామూలు చినుకులతో వర్షాలు రావడంతో గ్రామాలలో జరాలు రావడం వలన గ్రామంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సమయపాలన పాటించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు స్పందించి గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఘనంగా సంపత్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సెవెల్లి సంపత్ జన్మదిన వేడుకలు ఆపార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, మార్కెట్ డైరెక్టర్ మధు, మండల యూత్ అధ్యక్షుడు శ్రీవారి, నాయకులు యాదగిరి, గణేష్, శ్రీశైలం, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ ఆర్టీసీ దివ్యాంగుల బస్ పాస్ మేళా

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మానుకోట డిపో ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట దివ్యాంగులకు బస్ పాస్ మేళా నిర్వహించారు. జిల్లా డిపో మేనేజర్ ఆదేశాల మేరకు ఆ డిపోకు సంబంధించిన బాధ్యులు ఎ.వెంకటేశ్వర్లు, ఏ.రాము బస్ పాస్ మేళా సందర్భంగా 24 మంది దివ్యాంగుల నుండి దరఖాస్తులను స్వీకరించి 3-4 రోజుల్లో దరఖాస్తుదారులకు సంబంధించిన బస్ పాస్‌లను పంపిణీ చేస్తామని చెప్పారు.